


# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## నేతన్నలకు 'త్రిఫ్ట్' గిఫ్ట్

- 2025-26
మొదటి విడత నిధుల విడుదల
- 133 సహకార సంఘాలకు
రూ.1.67 కోట్లు
- 2 నెలల వ్యవధిలో
రూ.9 కోట్లకు పైగా జమ
- చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత వెల్లడి
- సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు

10


## చంద్రబాబు అంటేనే అభివృద్ధి



- ఆయన విజన్ సాధనకు అహర్నిశలు కృషిచేస్తున్నాం
- 18 నెలల్లో రూ.23.50 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు
- దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25.3 శాతం ఏపీకే
- టీం 11 ముఖం చూసి ఎవరైనా రాష్ట్రంలో పెట్టుబడులు పెడతారా?
- బ్రాండ్ సీబీఎన్ వల్లే ఏపీకి కంపెనీల రాక
- ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల బండి
- యూరప్ తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి లోకేష్

3

# ఉద్యోగాలిచ్చేలా ఎన్నార్టీలు ఎదగాలి





- రూ.50 కోట్లతో ఏపీ ఎన్నార్టీ కార్పస్ ఫండ్
- విదేశీ విద్య కోసం ప్రభుత్వ గ్యారెంటీతో రుణాలు
- జన్మభూమిని మరిస్తే చరిత్ర హీనులే
- అదే సమయంలో కర్మభూమికి సేవలందించాలి
- జ్యూరిచ్ తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో సీఎం
- 20 దేశాల నుంచి కుటుంబాలతో హాజరైన తెలుగు ప్రజలు
- తెలుగు కుటుంబాలను ఆత్మీయంగా పలకరించిన సీఎం చంద్రబాబు

- వివరాలు 2లో..

## స్విస్ కంపెనీలను ఏపీకి రప్పించండి



- నైపుణ్యం ఉన్న మానవ వనరులను సిద్ధం చేస్తున్నాం
- స్విట్జర్లాండ్‌లో భారత రాయబారి మృదుల్ కుమార్‌తో భేటీలో సీఎం చంద్రబాబు
- గత ఏడాది సీఎం దావోస్ పర్యటన విజయవంతమైందని వెల్లడించిన భారత రాయబారి
- జ్యూరిచ్ విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

4

ఏఐ క్రియేటివ్ టెక్‌హబ్‌కు

## ఏపీలో అపార అవకాశాలు

- 'ఈరోస్ ఇన్నోవేషన్స్'ను రాష్ట్రానికి ఆహ్వానించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- 'దావోస్ మ్యాన్'గా సీఎంను కీర్తించిన ఈరోస్ సంస్థ ఫౌండర్ కిషోర్ లుల్లా

- వివరాలు 4లో..



## స్విస్‌తో బంధం మరింత పటిష్టం



- వాణిజ్య సంబంధాల బలోపేతానికి సహకరించండి
- ఏపీలో పెట్టుబడులకు స్విస్ కంపెనీలను ప్రోత్సహించండి
- భారత రాయబారి మృదుల్ కుమార్‌తో భేటీలో మంత్రి లోకేష్

6



జ్యూరిచ్‌లో సీఎం చంద్రబాబుకు ఘనస్వాగతం

5



6

## ఏపీలో అగ్రి ఎక్స్‌పోర్ట్ క్లస్టర్లకు మద్దతు ఇవ్వండి

- బ్యూలర్ ఇండియా ఛైర్మన్ దీపక్‌కు మంత్రి లోకేష్ వినతి

## "ది ఒరిజినల్ దావోస్ మేన్" చంద్రబాబు

- 30 ఏళ్లలో 15 సార్లు దావోస్ పర్యటన
- రాష్ట్రానికి పెట్టుబడులు, ఉద్యోగాల వెల్లువ
- ఐదేళ్ల విపత్తు పాలన తర్వాత అభివృద్ధికి బాటలు
- ఏపీ వైపు ప్రపంచ పెట్టుబడిదారుల చూపు
- బయోడైవర్సిటీ బోర్డ్ ఛైర్మన్ విజయ్‌కుమార్

10

దావోస్ పర్యటన రెండో రోజు

## నేడు సీఎం చంద్రబాబు కీలకచర్చలు

- ఐబీఎం, గూగుల్ క్లౌడ్ వంటి సంస్థల ప్రతినిధులతో భేటీలు
- ఏపీ బ్రాండ్ ఇమేజ్ మరింత పెంచేలా రౌండ్ టేబుల్ సమావేశాలు

7

## అమరావతిలో నవశకం!

- 'గ్లోబల్ క్వాంటం బయో ఫౌండ్రీ'తో సరికొత్త విప్లవం
- టెక్నాలజీ విశ్వరూపం..మొండి వ్యాధులపై యుద్ధం
- నూతన ఔషధాలు, వైద్య పరికరాల ఆవిష్కరణ, అధునాతన చికిత్సా విధానాలకు దోహదం
- భారీగా విదేశీ పెట్టుబడులు, ఉద్యోగాలు, స్టార్టప్‌లకు అవకాశం



6




## పోర్టుల్లో హైడ్రోజన్ కోపైలట్ వాహనాలను అభివృద్ధి చేయండి

- ఎవో సినర్జిటిక్ ఎండీ జోస్ మెల్లాడోతో భేటీలో మంత్రి లోకేష్

4

# ఉద్యోగాలిచ్చేలా ఎన్నార్టీలు ఎదగాలి



- రూ.50 కోట్లతో ఏపీ ఎన్నార్టీ కార్పస్ ఫండ్
- విదేశీ విద్య కోసం ప్రభుత్వ గ్యారెంటీతో రుణాలు
- జన్మభూమిని మరిస్తే చరిత్ర హీనులే
- అదే సమయంలో కర్మభూమికి సేవలందించాలి
- జ్యూరిచ్ తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- 20 దేశాల నుంచి కుటుంబాలతో హాజరైన తెలుగు ప్రజలు
- తెలుగు కుటుంబాలను ఆత్మీయంగా పలకరించిన సీఎం చంద్రబాబు



జ్యూరిచ్/స్విట్జర్లాండ్ (చైతన్యరథం): తెలుగు జాతి అన్నిరంగాల్లో అభివృద్ధి చెందినప్పుడే తనకుసంతృప్తిగా ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. వివిధ దేశాల్లో స్థిరపడ్డ తెలుగు ప్రజలు(ఎన్నార్టీలు) ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి చేరాలని సీఎం ఆకాంక్షించారు. వినూత్న రీతిలో ఆలోచనలు చేస్తే...ఉద్యోగాలు చేసే ఎన్నార్టీలు పారిశ్రామిక వేత్తలుగా మారడం పెద్ద కష్టం కాదని అభిప్రాయపడ్డారు. దావోస్ తొలిరోజు పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జ్యూరిచ్‌లో ఏర్పాటుచేసిన తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... దావోస్‌కు నేను తొలిసారి వచ్చినప్పుడు భారతీయులు తక్కువగా ఉన్నారు... తెలుగువాళ్లు అసలు లేరన్నారు. ప్రస్తుతం జ్యూరిచ్‌లో పరిస్థితి చూస్తుంటే ఉన్నది విజయవాడలోనా.. తిరుపతిలోనా అన్నట్లుగా ఉంది. 20 దేశాల నుంచి తెలుగువారు ఈ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉంది. 195 దేశాల్లో తెలుగు వారు ఉన్నారు... 148 దేశాల్లో ఎన్నార్టీ వ్యవస్థను ఏర్పాటుచేశాం. విదేశాల్లో ఉన్నా తెలుగుసంప్రదాయాలను పాటిస్తూ సంక్రాంతి పండుగ జరుపుకున్నారు. విజన్ 2020,ఐటీ గురించి నేను మాట్లాడిన రోజుల్లో అందరూ విమర్శించారు.కానీ నేను ఆనాడు తీసుకున్న నిర్ణయం వల్ల 195 దేశాలకు తెలుగువారు వెళ్లడానికి అవకాశం వచ్చింది. తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలను ప్రారంభించడం గర్వకారణం. 2047కు భారత దేశం ప్రపంచంలో నెంబర్ వన్ ఎకానమీ దేశంగా అవతరిస్తుంది. భారత దేశానికి అత్యంత బలమైననాయకత్వం ప్రధాని నరేంద్ర మోదీ రూపంలో ఉంది.ఉన్నత విద్యనుఅభ్యసించిన వారిని... యువకులను పార్టీలో, ప్రభుత్వంలో ప్రోత్సహిస్తున్నాం. అందుకే లోకేష్, రామ్మోహన్ నాయుడు, టీజీ భరత్ వంటి వారికి పదవులు దక్కాయి. రామ్మోహన్ నాయుడు కేంద్రంలో యువ కెబినెట్ మంత్రి అని ముఖ్యమంత్రి తెలిపారు.

## ఎన్నికల్లో ఎన్నార్టీల సహకారం మరవలేం

సవాళ్లను ఎదుర్కోవాలి...ఇబ్బందులను అధిగమించాలి... దీన్ని యువత అందిపుచ్చుకోవాలి. పదవులు వస్తే గ్లామరే కాదు... రాళ్లు కూడా పడతాయి. వీటిని ఎదుర్కొనడం యువత అలవరచుకోవాలి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్నార్టీలు అద్భుతంగా పనిచేశారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని పవన్‌కళ్యాణ్ సహకరించారు, బీజేపీ కలిసి వచ్చింది. రాష్ట్రానికి పూర్వ వైభవం తేవాలి...సహకరించమని ఎన్నార్టీలను కోరితే క్షణం కూడా ఆలోచించకుండా తరలివచ్చారు. కూటమి కోసం పని చేశారు. రాష్ట్రంలోని నేతలు, కార్యకర్తలతో సమానంగా కొందరు ఎన్నార్టీలు కూడా కేసులు పెట్టించుకున్నారు. ప్రజల ఆశీస్సులు, మీ సహకారంతో 93 స్ట్రైక్ రేట్‌తో అద్భుత విజయం సాధించాం. విధ్వంసమైన రాష్ట్రాన్ని తిరిగి పునర్ నిర్మించడం సాధ్యమా... అని అందరూ ఆందోళ చెందారు. కానీ 18 నెలల కాలంలో ఏపీ బ్రాండ్ పునరుద్ధరించాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో పని చేస్తున్నాం. అభివృద్ధి విషయంలో మంత్రులు, నేను పోటీ పడుతూ పెద్ద ఎత్తున పెట్టుబడులు సాధించాం. దేశంలో వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయి. అలాగే దేశానికి వచ్చిన అతి పెద్ద పెట్టుబడి గూగుల్ రూపంలో ఏపీకే వచ్చింది. ఆర్సెల్లార్ మిట్టల్ సంస్థ రూ.1 లక్ష కోట్ల పెట్టుబడితో ఉక్కు పరిశ్రమ స్థాపిస్తోంది. కాకినాడలో గ్రీన్ అమోనియా ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశాను. ఏఎం గ్రీన్ సంస్థ 10 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతోంది. తక్కువ ఖర్చుతో కరెంట్ ఉత్పత్తి చేసేలా పరిశ్రమలు స్థాపిస్తున్నాం. అలాగే తక్కువ ఖర్చుతో విద్యుత్ కొనుగోళ్లు చేపడుతున్నాం. విద్యుత్ విషయంలో సంస్కరణలు చేపట్టడం వల్ల డేటా సెంటర్లు రాష్ట్రానికి వస్తున్నాయి. మొత్తంగా రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులపై కసరత్తు చేస్తున్నాం. ఇది సాకారమైతే 20 లక్షల ఉద్యోగాలు కల్పించగలం. రాష్ట్రంలోని మారుమూల గ్రామాల నుంచి వచ్చి విదేశాల్లో స్థిరపడ్డారు... మీ ఊళ్లల్లో ఉన్న వారిని అభివృద్ధి చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. రాష్ట్రాన్ని మూడు రీజియన్లుగా చేసి అభివృద్ధి చేస్తున్నాం. యూరప్‌లో లిచైన్ స్టైన్ చాలా చిన్న దేశం. టెక్నాలజీని అందిపుచ్చుకోవడం వల్లే లిచైన్ స్టైన్ సంపన్న దేశంగా ఎదిగింది. అందుకే ఏపీలోనూ క్వాంటం, ఏఐ, స్పేస్, డ్రోన్ టెక్నాలజీ అందిపుచ్చుకుంటున్నాం. డ్రోన్ల ద్వారా ప్రజలకు, వ్యవసాయ, వైద్య రంగాలకు సేవలు అందించేలా చూస్తాం. డ్రోన్ ఆపరేషన్లకు పర్మిషన్లు ఇచ్చే బాధ్యతను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తీసుకోవాలని కోరుతున్నాను. ఎలక్ట్రానిక్స్, హెల్త్ డివైసెస్, ఫార్మా రంగాల అభివృద్ధిపై రాష్ట్రం దృష్టి సారించింది. సంజీవని ప్రాజెక్టు ద్వారా ప్రజారోగ్యం మెరుగయ్యేలా చర్యలు చేపడుతున్నాం. ప్రకృతి సేద్యం ద్వారా నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. నీటి భద్రతకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రస్తుతం ఏపీ రిజర్వాయర్లలో 958 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. ఏఐకు చిరునామాగా భారతీయులు, తెలుగు వాళ్లే ఉన్నారు. దీన్ని అందిపుచ్చుకుని మరింత అభివృద్ధి సాధించాలని ముఖ్యమంత్రి అన్నారు.

## ఒకరు ఉద్యోగం... మరొకరు వ్యాపారం

జన్మభూమిని మరిచిపోతే చరిత్ర హీనులవుతారు. అలాగే కర్మభూమికి సేవలు అందించాలి. విదేశాల్లో ఉద్యోగాల కోసం వచ్చే వాళ్లు అక్కడి స్థానిక పరిస్థితులతో కలిసిపోవాలి. ఏ ప్రాంతంలో ఉంటే.. ఆ ప్రాంతంలోని స్థానికులతో మమేకం కావడమనేది తెలుగు వారి ప్రత్యేకత. ఉద్యోగాలు చేసే వాళ్లుగా కాదు, ఉద్యోగాలు ఇచ్చే వాళ్లుగా తెలుగు జాతి ఎదగాలి. ఏపీలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పెట్టాం. స్టార్టప్ కంపెనీలను ప్రోత్సహిస్తాం. ఒన్ ఫ్యామిలీ–ఒన్ ఎంటర్‌ప్రెన్యూయర్ అనేది ప్రభుత్వ విధానం. విదేశాల్లో స్థిరపడ్డ తెలుగు వాళ్లల్లో భార్య–భర్త ఇద్దరూ ఉద్యోగాలు చేస్తుంటే... ఒకరు ఉద్యోగం చేయండి... మరొకరు వ్యాపారం చేయండి. ఏపీలో వ్యాపారాలకు, పరిశ్రమలకు ఎన్నో అవకాశాలు ఉన్నాయి. వ్యాపార, వాణిజ్య రంగంలోకి రావాలనుకున్న ఎన్నార్టీలకు సహకరిస్తాం. విదేశాల్లోనూ వ్యాపారాలు చేసుకుంటామంటే చేయండి.. ఏపీలో పెట్టుబడులు పెడతామన్నా స్వాగతిస్తాం. ఎన్నార్టీలను పారిశ్రామిక వేత్తలుగా చేయడానికి ప్రభుత్వం వైపు నుంచి సహకారం అందిస్తూ రూ. 50 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నాం. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ నుంచి ప్రభుత్వం తరపున సహకరిస్తాం.. గైడ్ చేస్తాం. కొంచెం కొత్త తరహాలో ఆలోచన చేస్తే పారిశ్రామిక వేత్తలుగా రాణించగలరు. వివిధ దేశాల్లో ఉన్న తెలుగు వారిని కో–ఆర్డినేట్ చేసి.. వారిని అభివృద్ధి చేసేలా... పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేలా లోకేష్, రామ్మోహన్ నాయుడు, టీజీ భరత్ వంటి వారు బాధ్యత తీసుకోవాలి. ఆర్థిక అసమానతలు లేని సమాజాన్ని స్థాపించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## విదేశీ విద్య... మా బాధ్యత

చదువు కోవాలని అనుకునే ప్రతిఒక్కరినీ చదివిస్తాం. ప్రపంచ వ్యాప్తంగా మంచి యూనివర్శిటీలు ఎక్కడున్నా విద్యార్థులకు అవకాశాలు అందేలాచేస్తాం. 4 శాతం వడ్డీతో రుణాలు ఇప్పించి విదేశీ విద్య అందించేలా మేం చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ గ్యారెంటీతో రుణాలు ఇస్తాం. ఏపీ ఫస్ట్ అనే అతి పెద్ద రీసెర్చ్ వ్యవస్థను తెస్తున్నాం. ఐఐటీ–ఐఐఎస్ఈఆర్ కాంబినేషన్‌తో ఈ రీసెర్చ్ సెంటర్ తిరుపతిలో స్థాపిస్తున్నాం. కొత్త ఆవిష్కరణలతో యువతకు ఉపాధి చూపించేలా కృషి చేస్తున్నాం. 2047నాటికి దేశం అగ్రభాగాన నిలుస్తుంది. దేశంలో ఆంధ్రప్రదేశ్ నెంబర్–1 కావాలి.. తెలుగుజాతి వెలగాలి. 30ఏళ్లకు ముందు భారత దేశం గురించి ప్రత్యేకంగా చర్చించుకునే వారు కాదు... కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తోంది. ఇందులో మనం భాగస్వాములం కావాలని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు.







చైతన్యరథం

# చంద్రబాబు అంటేనే అభివృద్ధి

- ఆయన విజన్ సాధనకు అహర్నిశలు కృషిచేస్తున్నాం
- 18 నెలల్లో రూ.23.50 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు
- దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25.3 శాతం ఏపీకే
- టీం 11 ముఖం చూసి ఎవరైనా రాష్ట్రంలో పెట్టుబడులు పెడతారా?
- బ్రాండ్ సీబీఎన్ వల్లే ఏపీకి కంపెనీల రాక
- ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి,సంక్షేమం జోడెద్దుల బండి
- యూరప్ తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి లోకేష్



జ్యూరిచ్/స్విట్జర్లాండ్ (చైతన్యరథం): అభివృద్ధి అంటే గుర్తుకువచ్చేది సీఎం చంద్రబాబునాయుడు.. ఆయన విజన్ సాధనకు తామంతా అహర్నిశలు కృషిచేస్తున్నామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. దావోస్ వేదికగా వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో పాల్గొనేందుకు స్విట్జర్లాండ్ వెళ్లిన మంత్రి లోకేష్.. జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో ఏపీఎన్ఆర్టీ ఆధ్వర్యంలో జరిగిన యూరప్ తెలుగు డయాస్పోరా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడుతో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశానికి యూరప్‌లో ఉన్న 20 దేశాల నుంచి తెలుగువారు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. సముద్రాలు దాటినా మనవారు సంప్రదాయాలు మర్చిపోలేదన్నారు. తెలుగుని, తెలుగు సంప్రదాయాలను, సంస్కృతిని కాపాడుకుంటున్నారు. ఇందుకు మీ అందరికీ హృదయపూర్వక నమస్కారాలు. జ్యూరిచ్‌లో తెలుగు వారి జోష్ అదిరిపోయింది. యూరోప్‌లో ఉన్న సుమారు 20 దేశాల నుంచి తెలుగువారు ఈ సమావేశానికి వచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, నేను ఏ దేశం వెళ్లినా ముందు తెలుగు వారిని కలుస్తున్నాం. తెలుగు వారిని కలిసిన తరువాతే అధికారిక కార్యక్రమాలకు హాజరవుతున్నామని చెప్పారు.

## 18 నెలల్లో రూ.23.50 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు

ఈ సమావేశం ప్రజా ప్రభుత్వానికి అదృష్టం లాంటిది. ఏడాది క్రితం ఇలాంటి సమావేశం ఏర్పాటు చేసుకున్నాం. గతేడాది ఆంధ్రప్రదేశ్ గ్రోత్ స్టోరీ ఇక్కడే ప్రారంభం అయ్యింది. మీతో సమావేశం అయిన తరువాతే మేము దావోస్ మీటింగ్ కి హాజరయ్యాం. అక్కడి నుంచి తిరుగులేదు. ఇన్వెస్ట్‌మెంట్ అంటే ఏపీ. 18 నెలల్లో రూ.23.50 లక్షల కోట్ల పెట్టుబడులు.. తద్వారా 16 లక్షలకు పైగా ఉద్యోగాలు రాబోతున్నాయి. భారదేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25.3 శాతం ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే వచ్చాయి. పెట్టుబడుల్లో ఇప్పుడు ఏపీ నంబర్ 1. ఇందుకు కారణం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని మంత్రి లోకేష్ ఉద్ఘాటించారు.

## తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఎన్టీఆర్

తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడింది ఒక వ్యక్తి. మీసం తిప్పి తెలుగు వాడి సత్తా ఏంటో ఢిల్లీకి తెలిసేలా చేసింది ఒక వ్యక్తి. తెలుగువాడి పౌరుషాన్ని ఢిల్లీకి చూపించిన వ్యక్తి. ఆయన పేరు చెబితే ఢిల్లీ దద్దరిల్లింది. ఆ పేరే మూడక్షరాలు.. ఎన్టీఆర్. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు. ఆయన తెలుగుదేశం పార్టీని స్థాపించారు కనుకనే తెలుగుజాతికి గుర్తింపు వచ్చింది. గతంలో మనల్ని మదరాసీలు అనేవారు. ఆ చరిత్రను తిరగరాసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్ అని మంత్రి లోకేష్ గుర్తుచేశారు.

## చంద్రబాబుది అభివృద్ధి అజెండా

ఎన్టీఆర్ ఏ ఆశయాలతో అయితే తెలుగుదేశం పార్టీని స్థాపించారో దానికి మరో చక్రం జోడించి డెవలప్‌మెంట్ అజెండాగా పెట్టుకున్నారు ఈ వ్యక్తి. అప్పట్లో ఐటీ అని, ఇప్పుడు క్వాంటం అని మనల్ని ముందుకు నడిపిస్తున్నారు. ఆ బ్రాండ్ కూడా మూడు అక్షరాలే. ఆయనే మన సీబీఎన్. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఏపీ ఎంతో నష్టపోయింది. అయినా ఇంత భరోసా మీకు ఎక్కడి నుంచి వస్తోందని చాలా మంది అడిగారు. వేరే రాష్ట్రాలకు లేనిది మనకు ఉన్నది మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి ఏపీలో పెడుతోంది. ఆర్సెల్లార్ మిట్టల్ లక్షా యాభై వేల కోట్ల రూపాయలతో ఆంధ్రప్రదేశ్‌లో అతిపెద్ద స్టీల్ ప్లాంట్ పెట్టబోతోంది. టిసిఎస్, కాగ్నిజెంట్, సత్వా, ఏఎన్ఎస్ఆర్, రెన్యూ ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. ఈ రోజు పారిశ్రామికవేత్తలు ఏపీ వైపు చూస్తున్నారంటే దానికి కారణం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆయన చాలా రేర్ పీస్, యూనిక్ పీస్ అని మంత్రి లోకేష్ అభివర్ణించారు.

## చంద్రబాబుని చూసి బ్లైండ్‌గా ఫాలో కావాలి

కొంతమందిని మనం బ్లైండ్ గా ఫాలో కావాలి. ఎందుకో కూడా చెబుతాను. చంద్రబాబుకు విజన్ ఉంది. ఆయన ఇంజినీరింగ్ కాలేజీలు ప్రారంభించినా, హైటెక్ సిటీ కట్టినా, శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కట్టినా, భోగాపురం ఎయిర్‌పోర్ట్ కట్టినా, అమరావతి కట్టినా, ఇప్పుడు క్వాంటమ్ టెక్నాలజీ అంటున్నా అనేకమంది విమర్శలు చేస్తారు, చేస్తూనే ఉంటారు. ఎర్రబస్సు రాని ఊరికి ఎయిర్ పోర్ట్ అవసరమా అని ఎగతాళి చేశారు. అక్కడే భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మించి చూపించారు చంద్రబాబు. ఏ దేశానికి వెళ్లినా తెలుగువారు ఉన్నారంటే కారణం చంద్రబాబు నాయుడు అని మంత్రి లోకేష్ చెప్పారు.

## టీం 11 ముఖం చూసి ఎవరైనా పెట్టుబడులు పెడతారా?

ఏపీలో టీం 11 ఉంది. అంటే అర్థమైందా రాజా? అదో ఏడుపుగొట్టు టీం. పెట్టుబడులు తీసుకువస్తామంటే ఏడుస్తారు. పెట్టుబడుల కోసం సింగపూర్‌కు వెళ్తే.. ఏపీకి రావద్దంటూ ఆ ఏడుపుగొట్టు టీం ఈ-మెయిల్స్ పెడతారు. మేం కొన్ని కంపెనీలను కలిస్తే ఏపీకి రావొద్దంటూ వారికి కూడా ఈ-మెయిల్స్ పెడుతున్నారు. సీఎం చంద్రబాబునాయుడుని చూసి సదరు కంపెనీలు వస్తే మాత్రం క్రెడిట్ తీసుకోవాలనుకుంటారు. క్రెడిట్ చోరీ అంటారు.

టీం 11 ముఖం చూసి ఎవరైనా రాష్ట్రంలో పెట్టబడులు పెట్టడానికి వస్తారా? కోడికత్తికి వారికి క్రెడిట్ ఇవ్వాలి. బాబాయిని లేపేసిన క్రెడిట్ ఇవ్వాలి. చెల్లినీ, తల్లినీ గెంటేసిన క్రెడిట్ ఇవ్వాలి. రూ.700 కోట్ల ప్రజాధనంతో విశాఖలో ప్యాలస్ కట్టుకున్న క్రెడిట్ ఏడుపుగొట్టు టీంకి ఇవ్వాలని మంత్రి లోకేష్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## చంద్రబాబు విజన్ సాధనకు నిరంతర కృషి

గతంలో కోడిగుడ్డు మంత్రిని దావోస్ ఎందుకు వెళ్లలేదంటే.. బాగా చలిగా ఉంటుందని, అందుకే వెళ్లలేదని చెప్పిన పరిస్థితి మనం చూశాం. ఎంత చలిగా ఉన్నా, వేడిగా ఉన్నా మీ కోసం అహర్నిశలు కష్టపడే వ్యక్తి సీఎం చంద్రబాబునాయుడు. ఆయన నాయకత్వంలో యంగ్ టీం పనిచేస్తోంది. మా అందరికీ అదో అదృష్టం. ఐదు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నారు. అన్నీ చూసిన వ్యక్తి. ఆయన రూపంలో ఒక అద్భుతమైన మెంటారింగ్ మాకు వస్తోంది. మేం అందరం మిస్సైళ్ల లాంటి వారం. మిసైల్స్‌కు జీపీఎస్ లేకపోతే చాలా ప్రమాదకరం. చంద్రబాబే మా అందరికీ జీపీఎస్. అందుకే ఆయన నాయకత్వంలో ఎలాంటి ఈగోలు లేకుండా పనిచేస్తున్నాం. చంద్రబాబు విజన్ సాధనకు అహర్నిశలు కృషిచేస్తున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

## బ్రాండ్ సీబీఎన్ వల్లే కంపెనీల రాక

దేశంలో అనేక రాష్ట్రాలు ఉన్నాయి. కానీ కంపెనీలు ఏపీకే ఎందుకు వస్తున్నాయి? దానికి మూడు ముఖ్యమైన కారణాలు ఉన్నాయి. అందులో మొదటిది బ్రాండ్ సీబీఎన్. ఐదు దశాబ్దాల అనుభవం ఉన్న నాయకుడు సీఎం చంద్రబాబు. ఎన్నో పాలసీలు తీసుకువచ్చారు. రెండోవది స్పీడ్ అఫ్ డూయింగ్ బిజినెస్. ఒక జూమ్ కాల్, వాట్సాప్ మెసేజ్.. అహర్నిశలు పారిశ్రామికవేత్తలకు అందుబాటులో ఉంటున్నాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వల్ల ఏపీకి పెద్దఎత్తన పెట్టుబడులు వస్తున్నాయి. మూడోది డబుల్ ఇంజన్ సర్కార్. దేశంలో ఎన్నో డబుల్ ఇంజన్ సర్కార్‌లు ఉన్నాయి. కేవలం ఏపీలోనే డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. ఢిల్లీలో ప్రధాని మోదీ, ఏపీలో సీఎం చంద్రబాబునాయుడు, అన్న సమానులైన పవనన్న.. ముగ్గురు కలిసికట్టుగా ఏపీని ముందుకు తీసుకెళ్తున్నారు. ఇప్పటికే చాలా నష్టపోయాం. విభజన సమస్యలు ఉన్నాయి. వీటన్నింటినీ అధిగమించేందుకు ముగ్గురు కలిసికట్టుగా వచ్చి ఈ రోజు ఏపీని ముందుకు తీసుకెళ్తున్నారు. విశాఖ ఉక్కును కాపాడుకున్నాం. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు చేసుకున్నాం. త్వరలోనే కర్నూలులో హైకోర్టు బెంచ్ కూడా ఏర్పాటు చేయబోతున్నాం. పోలవరం పనులు వేగంగా జరుగుతున్నాయి. ఆగిపోయిన అమరావతి పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. రాష్ట్రానికి అవసరమైన ఆక్సిజన్‌ను ప్రధాని మోదీ అందిస్తున్నారని మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ కొనసాగింపు చాలా ముఖ్యం

అభివృద్ధి కొనసాగాలి అంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా ముఖ్యం. ఒకే ప్రభుత్వం కొనసాగింది కాబట్టే గుజరాత్, ఒడిశా లాంటి రాష్ట్రాలు అభివృద్ధి చెందాయి. మనం కూడా ఒక్క సారి ఆలోచించాలి. రాష్ట్రం అభివృద్ధి చెందాలి అంటే ప్రభుత్వం కొనసాగింపు చాలా అవసరం. ఇందుకు అందరం భాగస్వామ్యం కావాలి. ఇది మన ప్రభుత్వం. పది నిర్ణయాల్లో మూడు తప్పులు ఉంటాయి. వాటిని తెలియజేయాల్సిన బాధ్యత ఇక్కడున్న వారిపై ఉంది. సరిదిద్దుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది. వింటాం, చర్చిస్తాం, మీరన్నా మమ్మల్ని కన్విన్స్ చేయాలి. లేదా మేం మిమ్మల్ని కన్విన్స్ చేయాలి. అంతే తప్ప ఆంధ్ర రాష్ట్రంలో ఇక మార్పు అంటూ ఉండదు. ఈ ప్రభుత్వం పవనన్న చెప్పినట్లు కనీసం 15 ఏళ్లు ఉండాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.

## అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల బండి

ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల బండి. దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి, సంక్షేమం చేస్తున్నాం. సంక్రాంతికి మీ గ్రామాలకు వెళ్లి ఉంటే అక్కడ రోడ్లు చూసి ఉంటారు. మౌలిక సదుపాయాలు మెరుగుపరిచాం. కరెంట్ ఛార్జీలు తగ్గించాం. ఇచ్చిన హామీ మేరకు డీఎస్సీ యుద్ధప్రాతిపదికన పూర్తిచేశాం. 220 కేసులు వేసినా 150 రోజుల్లో పూర్తిచేశాం. 6వేల మందికి కానిస్టేబుల్ ఉద్యోగాలు కల్పించామని మంత్రి లోకేష్ తెలిపారు.

## ఒకే రాజధాని అమరావతి, అభివృద్ధి వికేంద్రీకరణ

ఒకే రాజధాని అమరావతి, అభివృద్ధి వికేంద్రీకరణ మా అజెండా. అన్ని ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలని మేం అహర్నిశలు పనిచేస్తున్నాం. కేబినెట్ లోనే పోటీ ఉందేమో అనిపిస్తోంది. నేను విశాఖ ఎకనామిక్ కారిడార్ అంటే.. టీజీ భరత్.. తిరుపతి ఎకనామిక్ కారిడార్ అంటున్నారు. పెట్టుబడులకు మాలో మేమే పోటీపడుతున్నాం. చిత్తూరు- కడపను ఎలక్ట్రానిక్స్ హబ్‌గా మారుస్తున్నాం. కర్నూలు- రెన్యువబుల్ ఎనర్జీ, ప్రకాశం- సీబీజీ ప్లాంట్స్, అమరావతి- క్వాంటమ్ టెక్నాలజీ, గోదావరి జిల్లాలు - ఆక్వా, ఉత్తరాంధ్ర - ఫార్మా, ఐటీ, మెడికల్ డివైసెస్. హారిజాంటల్, వర్టికల్ మోడల్ క్లస్టరైజేషన్ మోడల్‌లో అభివృద్ధి చేస్తున్నామని మంత్రి లోకేష్ వివరించారు.

## తెలుగువారంతా ఏపీకి బ్రాండ్ అంబాసిడర్లు

మనం ఎక్కడ ఉన్నా కలిసిమెలిసి ముందుకు వెళ్దాం. ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లినా తెలుగుజాతి గర్వపడే విధంగా మనం పనిచేద్దాం. మీరంతా మా బ్రాండ్ అంబాసిడర్లు. మీలో ఎంతో మంది పారిశ్రామికవేత్తలు ఉన్నారు. వివిధ కంపెనీల్లో పనిచేసే వారు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టండి. ఒక వేళ మీరు పనిచేసే కంపెనీలకు విస్తరించే ఆలోచన ఉంటే వారికి ఆంధ్రప్రదేశ్ గురించి చెప్పాలని మంత్రి లోకేష్ కోరారు.

## ఏపీ ప్రభుత్వం, ఏపీఎన్ఆర్టీ ఉండగా ఉంటాయి

మన సంస్కృతిని, సంప్రదాయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఏపీఎన్ఆర్టీపై ఉంది. విదేశాల్లో ఉన్న తెలుగువారికి ఏ కష్టం వచ్చినా సహాయం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఏపీఎన్ఆర్టీ సిద్ధంగా ఉంది.ఓం క్యాప్‌ద్వారా విదేశాల్లో పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.జర్మనీ, జపాన్,యూరోప్.. ఇలా అనేక దేశాల్లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. మీరు మీనెట్ వర్క్‌ను ఏర్పాటుచేసి ఆంధ్ర రాష్ట్రం గురించి వివరించండి. తెలుగుజాతి గర్వపడే విధంగా ఏపీ అభివృద్ధికి కలిసి కట్టుగా కృషిచేద్దాం. ఏ ఆశయాలతో అయితే 94 శాతం స్థానాల్లో మమ్మల్ని గెలిపించారో.. దానిని నిల బెట్టుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది. ఆ బాధ్యతను నెరవేరుస్తామని మంత్రి లోకేష్ అన్నారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు,స్విట్జర్లాండ్‌లో భారత రాయబారి మృదుల్ కుమార్, ఏపీ పరిశ్రమలశాఖ మంత్రి టీజీ భరత్,ఏపీ ప్రభుత్వ సలహాదారు,ఏపీఎన్ ఆర్టీ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ వేమూరు రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# స్విస్ కంపెనీలను ఏపీకి రప్పించండి

- నైపుణ్యం ఉన్న మానవ వనరులను సిద్ధం చేస్తున్నాం
- స్విట్జర్లాండ్‌లో భారత రాయబారి మృదుల్ కుమార్‌తో భేటీలో సీఎం చంద్రబాబు
- గత ఏడాది సీఎం దావోస్ పర్యటన విజయవంతమైందని వెల్లడించిన భారత రాయబారి
- జ్యూరిచ్ విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి ఘనస్వాగతం




జ్యూరిచ్/స్విట్జర్లాండ్ (చైతన్యరథం): స్విట్జర్లాండ్‌లోని ప్రముఖ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేలా సహకరించాలని ఆ దేశంలోని భారత రాయబారి మృదుల్ కుమార్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. పెట్టుబడుల సాధన కోసం ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు నాలుగు రోజుల దావోస్ పర్యటన చేపట్టారు. పర్యటనలో భాగంగా జ్యూరిచ్ చేరుకున్న సీఎం చంద్రబాబుతో భారత రాయబారి మృదుల్ కుమార్ సమావేశమయ్యారు. వీరి భేటీలో మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్ పాల్గొన్నారు. స్విట్జర్లాండ్‌లోని వివిధ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలపై ఇరువురూ చర్చించారు. ఫార్మా, వైద్య పరికరాలు, యంత్ర పరికరాలు, భారీ మెషినరీ తయారీ, హార్డ్‌వేర్--ఎలక్ట్రానిక్స్, రైల్ కాంపొనెంట్స్, టెక్నికల్ టెక్స్‌టైల్స్, పరిశోధనా కేంద్రాల వంటి అంశాల్లో స్విట్జర్లాండ్ ముందంజలో ఉందని సీఎం బృందానికి భారత రాయబారి వివరించారు. ఈ మేరకు ఫార్మా రంగంతో పాటు.. మెడికల్ ఎక్విప్‌మెంట్ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఏపీలో మెరుగైన అవకాశాలు ఉన్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలంగా పారిశ్రామికాభివృద్ధి కోసం మొత్తంగా 25 పాలసీలు తెచ్చామని ముఖ్యమంత్రి వివరించారు. విశాఖ పెట్టుబడుల సదస్సు వివరాలను కూడా మృదుల్ కుమార్ దృష్టికి సీఎం చంద్రబాబు తీసుకెళ్లారు. గత ఏడాది సీఎం చంద్రబాబు దావోస్ పర్యటన విజయవంతమైందని 2025 లో చేసిన చర్చలు సంప్రదింపుల కారణంగా ఏపీకి సుమారు రూ. 2 లక్షల కోట్ల పెట్టుబడులు సాకారమయ్యాని మృదుల్ కుమార్ వెల్లడించారు. ఇక స్విట్జర్లాండ్ దేశంలో భారతీయులు, తెలుగువారు చెప్పుకోదగ్గ స్థాయిలో ఉన్నారని...వారి అభివృద్ధికి సహకరించాలని భారత రాయబారిని ముఖ్యమంత్రి కోరారు. ఏపీ నుంచి కూడా ఎన్నార్టీల భాగస్వామ్యంతో రాష్ట్రాభివృద్ధి కోసం ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. ఏఐ, క్యాంటం వంటి ఆధునిక టెక్నాలజీ రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని సీఎం వివరించారు. యూరోప్ లోని ఈ అతి చిన్న దేశం లిచైన్ స్టైన్ ఏఐను వినియోగించుకుని అభివృద్ధి చెందుతోందని మృదుల్ కుమార్ చెప్పారు. వచ్చే నెలలో భారత దేశంలో జరిగే ఏఐ సదస్సుకు లిచైన్ స్టైన్ దేశ ప్రతినిధులు హాజరు కానున్నట్టు మృదుల్ తెలిపారు. దీనిపై సీఎం స్పందిస్తూ... ఫిబ్రవరిలో జరగనున్న ఏఐ సదస్సులో ఆంధ్రప్రదేశ్ కూడా భాగస్వామి అవుతుందని చెప్పారు. ఆ సదస్సులో తాను లిచైన్ స్టైన్ దేశ ప్రతినిధులతో భేటీ అవుతానని సీఎం వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...నేడు ఏ దేశంలోకి వెళ్లినా భారతీయుల విజయాలు గర్వకారణంగా ఉంటున్నాయి. నేడు ప్రపంచంలో అనేక దేశాలు మానవ వనరుల కొరతతో ఉన్నాయి. భారత్ యువ శక్తితో సిద్దంగా ఉంది. ప్రపంచంలోని మానవ వనరుల కొరతకు సమాధానం భారతదేశంలోనే లభిస్తుంది. లిచైన్ స్టైన్ వంటి దేశంలో ఏఐ పురోగతి ఆసక్తిగా ఉంది. ప్రకృతి సేద్యంలో భారత దేశంలోనే ఏపీ అగ్ర స్థానంలో ఉందని చెప్పారు.

## యువతలో నైపుణ్యాలు పెంచుతున్నాం: మంత్రి లోకేష్

ఈ భేటీలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్ వివిధ అంశాలను ఈసమావేశంలో ప్రస్తావించారు. నైపుణ్యాభివృద్ధి విషయంలో ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను భారత రాయబారికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... స్విట్జర్లాండ్ దేశంలోని ఫార్మా కంపెనీలు, యూనివర్సిటీలు ఏపీకి రావడానికి భారత రాయబారి సహకారం అవసరం అన్నారు. వివిధ కంపెనీలతో ఏపీని కనెక్ట్ చేసేందుకు భారత రాయబారి సహకరించాలి. వివిధ రంగాలకు చెందిన కంపెనీలకు అవసరమైన మ్యాన్ పవర్ సిద్దం చేసేందుకు ఏపీ సన్నద్ధంగా ఉంది. యువతకు నైపుణ్యంలో శిక్షణను కల్పిస్తున్నాం. 100 కేజీల బరువు మోసే డ్రోన్లు తయారు చేసే కంపెనీలు ఉన్నాయి. ఈ రంగంలో బిజినెస్ టు బిజినెస్ పెట్టుబడులను సాకారం చేసేలా సహకరించాలని కోరారు. అంతకు ముందు జ్యూరిచ్ చేరుకున్న ముఖ్యమంత్రికి తెలుగువారి నుంచి ఘనస్వాగతం లభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబుకు జ్యూరిచ్ విమానాశ్రయంలో స్విట్జర్లాండ్‌లో భారత రాయబారి మృదుల్‌కుమార్ పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. యూరప్‌లోని దాదాపు 20దేశాల నుంచి తరలి వచ్చిన తెలుగు ప్రజలు ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. ఎన్ఆర్ఐలు, టీడీపీ కార్యకర్తలు వరుసలో నిల్చుని, అభివాదాలు చేస్తూ స్వాగతం తెలియచేశారు. తన కోసం వచ్చిన తెలుగు ప్రజలను ఆప్యాయంగా పలకరించిన ముఖ్యమంత్రివారితో ఫోటోలుదిగారు. అంతకుముందు జ్యూరిచ్ విమానాశ్రయంలో సింగపూర్ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగ రత్నం, అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ, వరల్డ్ బ్యాంక్ గ్రూప్ ప్రెసిడెంట్ అజయ్ బంగా ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఏఐ క్రియేటివ్ టెక్‌హబ్‌కు ఏపీలో అపార అవకాశాలు




- 'ఈరోస్ ఇన్నోవేషన్స్'ను రాష్ట్రానికి ఆహ్వానించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- 'దావోస్ మ్యాన్'గా సీఎంను కీర్తించిన ఈరోస్ సంస్థ ఫౌండర్ కిషోర్ లుల్లా

జ్యూరిచ్/స్విట్జర్లాండ్ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌ను ఏఐ ఆధారిత సృజనాత్మక సంస్థలకు కేంద్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. దావోస్ పర్యటనలో భాగంగా జ్యూరిచ్ లో ఈరోస్ ఇన్నోవేషన్స్ సంస్థ ఫౌండర్ చైర్మన్ కిషోర్ లుల్లా తో సమావేశమైన ముఖ్యమంత్రి... ఏఐ క్రియేటివ్ టెక్ హబ్, జనరేటివ్ ఏఐ, డీప్ టెక్, డిజిటల్ కంటెంట్ ఎకానమీ రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా డిజిటల్ మీడియా, వర్చువల్ ప్రొడక్షన్, గేమింగ్, యానిమేషన్, ఫిల్మ్ టెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నట్టు సీఎం తెలిపారు.

ముఖ్యమంత్రితో జరిగిన భేటీలో ఈరోస్ ఇన్నోవేషన్స్ కో-ఫౌండర్, కో-ప్రెసిడెంట్ రిధిమా లుల్లా, కో-ప్రెసిడెంట్ స్వనీత్ సింగ్ లు పాల్గొన్నారు. ఈరోస్ జెన్ ఏఐ, ఎరోస్ యూనివర్స్ సూపర్ యాప్, ఏఐ ఆధారిత ఫిల్మ్ సిటీ, వర్చువల్ ప్రొడక్షన్ స్టూడియోలు, తదితర అంశాలను ఈరోస్ ప్రతినిధులు వివరించారు. 'డిస్కవర్ ఆంధ్రప్రదేశ్ 360' పేరుతో వర్చువల్ రియాలిటీ పర్యాటక ప్రచార కార్యక్రమాలను కూడా రూపొందిస్తున్నట్టు ఈరోస్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రిని తన సహచరులకు పరిచయం చేసిన ఈరోస్ ఇన్నోవేషన్ ఫౌండర్ చైర్మన్ కిషోర్ లుల్లా 'దావోస్ మ్యాన్ చంద్రబాబు' అంటూ ప్రశంసలు కురిపించారు.



# పోర్టుల్లో హైడ్రోజన్ కోపైలట్ వాహనాలను అభివృద్ధి చేయండి

- ఎవో సినర్జిటిక్ ఎండీ జోస్ మెల్లాడోతో భేటీలో మంత్రి లోకేష్




జ్యూరిచ్/స్విట్జర్లాండ్ (చైతన్యరథం): స్పెయిన్‌కు చెందిన ఎవల్యూషన్ సినర్జెటిక్ ఆటోమోటివ్ ఎస్ఎల్ (Evolution Synergetique AutomotiveSL-EVO) సంస్థ ఎండీ జోస్ మెల్లాడోతో రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ దావోస్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రీన్ హైడ్రోజన్, జీరో-ఎమిషన్ వెహికల్స్ (ZEV) రంగాల్లో అంతర్జాతీయ స్థాయి భాగస్వామ్యాలను బలోపేతం చేసేందుకు ఆసక్తిగా ఉందన్నారు. రాష్ట్రంలోని లైవ్‌పోర్ట్ వాతావరణం, ఇండస్ట్రియల్ పార్కులు, ఇంజనీరింగ్ శాండ్ బాక్స్‌లను అందిస్తూ ఏపీ గ్రీన్ ఎనర్జీ లక్ష్యాలను సాకారం చేయబోతోంది. కాంప్లెక్ట్ వెహికల్స్, మొబిలిటీ సిస్టమ్స్ అభివృద్ధిలో ప్రత్యేకత కలిగిన ఎవో సంస్థ ఆధ్వర్యాన వైజాగ్/ కాకినాడ పోర్టుల్లో హైడ్రోజన్ టెర్మినల్ ట్రాక్టర్స్ పైలట్‌వాహనాలను అభివృద్ధి చేయండి. ఏపీ పారిశ్రామిక పార్కుల్లో ఎలక్ట్రిక్/ హైడ్రోజన్ ఆఫ్-రోడ్ వాహనాల కోసం కో-పైలట్‌ను అభివృద్ధిచేసి, రీ డిజైన్, ఆప్టిమైజేషన్‌కు నేతృత్వం వహించండి. ఇందుకు అవసరమైన టెస్ట్ బెడ్‌లు, అనుమతులను ఏపీ ప్రభుత్వం అందిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రారంభదశ ఆవిష్కరణలను ప్రోత్సహించాలని భావిస్తోంది. ఎవో పైలట్లకు మద్దతుగా ప్రొటోటైప్ అభివృద్ధికి, ఇంజనీర్ల శిక్షణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకరిస్తుంది. ఇండస్ట్రియల్ లేదా అకడమిక్ క్యాంపస్‌లో చిన్న ఇంజనీరింగ్ శాండ్ బాక్స్‌ను అందిస్తుందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

చైతన్యరథం

# జ్యూరిచ్‌లో సీఎం చంద్రబాబుకు ఘనస్వాగతం

- సాదరంగా ఆహ్వానించిన స్విట్జర్లాండ్‌లోని భారత రాయబారి మృదుల్ కుమార్
- మర్యాదపూర్వకంగా కలిసిన సింగపూర్ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం, అసోం సీఎం హేమంత్ విశ్వశర్మ, ప్రపంచ బ్యాంకు గ్రూప్ ప్రెసిడెంట్ అజయ్ బంగా
- యూరప్‌లోని 20 దేశాలనుంచి తరలివచ్చిన తెలుగుప్రజలు, ఎన్ఆర్ఐ టీడీపీ కార్యకర్తలు



జ్యూరిచ్/స్విట్జర్లాండ్(చైతన్యరథం): దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు జ్యూరిచ్ చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విమానాశ్రయం స్విట్జర్లాండ్‌లోని భారత రాయబారి మృదుల్ కుమార్ స్వాగతం పలికారు. విమానాశ్రయంలో సీఎం చంద్రబాబును సింగపూర్ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం, అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ విశ్వశర్మ, ప్రపంచ బ్యాంకు గ్రూప్ ప్రెసిడెంట్ అజయ్ బంగా మర్యాద పూర్వకంగా కలిశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుకి జ్యూరిచ్ విమానాశ్రయంలో తెలుగు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ముఖ్యమంత్రికి స్వాగతం పలికేందుకు యూరప్‌లోని 20కి పైగా దేశాల నుంచి తెలుగు ప్రజలు, ఎన్ఆర్ఐలు, టీడీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. తన కోసం వచ్చిన తెలుగు ప్రజలను సీఎం చంద్రబాబు ఆప్యాయంగా పలకరించారు. వారితో ఫోటోలు దిగి కాసేపు సంభాషించారు. సీఎం వెంట కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉన్నారు.

జ్యూరిజ్ విమానాశ్రయంలో తనకు లభించిన ఘనస్వాగతంపై ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. జ్యూరిచ్‌లో తనకు ఆత్మీయ స్వాగతం పలికిన తెలుగు వారికి, ఎన్నారై టీడీపీ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా యూరోప్ లోని పలు ప్రాంతాల నుంచి ప్రత్యేకంగా జ్యూరిచ్ వచ్చి నా పట్ల చూపిన అభిమానానికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. మన తెలుగు భాషకు, సంస్కృతికి, వారసత్వానికి అచ్చమైన ప్రతీకలైన మీ అందరినీ కలుసుకోవడం తనకు ఎంతో























చైతన్యరథం

# అమరావతిలో నవశకం!

- 'గ్లోబల్ క్వాంటం బయో ఫౌండ్రీ'తో సరికొత్త విప్లవం
- టెక్నాలజీ విశ్వరూపం.. మొండి వ్యాధులపై యుద్ధం
- నూతన ఔషధాలు, వైద్య పరికరాల ఆవిష్కరణ, అధునాతన చికిత్సా విధానాలకు దోహదం
- భారీగా విదేశీ పెట్టుబడులు, ఉద్యోగాలు, స్టార్టప్‌లకు అవకాశం

అమరావతి (చైతన్యరథం): క్వాంటం టెక్నాలజీ – బయాలజీ కలయికలో సరికొత్త విప్లవానికి రాజధాని అమరావతి కేంద్రం కానుంది. ఆధునిక విజ్ఞాన శాస్త్రంలోనే అత్యంత సంక్లిష్టమైన క్వాంటం టెక్నాలజీ, జీవన ఉనికికి ఆధారమైన బయాలజీ.. ఈ రెండింటి కలయికతో అమరావతి వేదికగా ఒక నవశకం ఆరంభం కాబోతోంది. ఆంధ్రప్రదేశ్‌ను క్వాంటం టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యం మేరకు పరిశోధనల విస్తృతి పెంచేలా ప్రభుత్వం నిర్ణయించింది. భవిష్యత్తులో జీవ విజ్ఞాన శాస్త్రానికి ఉపకరించేలా గ్లోబల్ క్వాంటం బయో ఫౌండ్రీని రాష్ట్ర ప్రభుత్వం అమరావతి క్వాంటం వ్యాలీ పరిధిలోకి తీసుకొచ్చింది. సాంప్రదాయ కంప్యూటర్ల ద్వారా సాధ్యం కాని, ఆవిష్కరించలేని అంశాలను కనుగొనేందుకు గానూ ఈ క్వాంటం బయో ఫౌండ్రీని ఏర్పాటు చేయనున్నారు. మొండి వ్యాధులను నయం చేసేలా సరికొత్త ఔషధాలు, ఎంజైమ్ ఇంజినీరింగ్, అత్యాధునిక చికిత్సా విధానాలు, ఆధునిక వైద్య పరికరాల తయారీకి క్వాంటం బయోఫౌండ్రీ ఆవిష్కరణలు చేయనుంది. అమరావతిలో ఏర్పాటు కానున్న క్వాంటం బయో ఫౌండ్రీలో టీసీఎస్, ఐబీఎం, సీఎస్ఐఆర్, ఐఐటీ ఢిల్లీ, సీవీజే సెంటర్, సెంటెల్లా ఏఐ వంటి అగ్రస్థాయి టెక్, పరిశోధనా సంస్థలు భాగస్వాములుగా ఉన్నాయి. గ్లోబల్ క్వాంటం బయో ఫౌండ్రీ ద్వారా భారీగా విదేశీ పెట్టుబడులతో పాటు, హై–వాల్యూ ఉద్యోగాలు, పరిశోధన ఆధారిత సంస్థలు రానున్నాయి.

## లక్ష మంది యువతకు క్వాంటం శిక్షణ

మే 2025లో ప్రారంభమైన ముఖ్యమంత్రి చంద్రబాబు 'అమరావతి క్వాంటం వ్యాలీ' ఆలోచన కేవలం తొమ్మిది నెలల్లోనే కార్యరూపం దాల్చింది. భారత్‌లోనే అత్యాధునికమైన ఐబీఎం 133 (IBM 133-Qubit Quantum System Two) ఈ ఏడాది సెప్టెంబర్‌లో అమరావతిలో ఏర్పాటు కానుంది. దేశంలోనే మొదటగా క్వాంటం పాలసీ అమలు చేసిన రాష్ట్రంగా ఏపీ నిలిచింది. 60కి పైగా జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు ఇందులో భాగస్వాములయ్యాయి. అలాగే, భారతదేశపు తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీ కార్యకలాపాలు ఏప్రిల్ 26 నుంచి ప్రారంభమవుతాయి. ప్రపంచ స్థాయి సంస్థలతో వ్యూహాత్మక ఒప్పందాలు జరిగాయి. లక్ష మందికి పైగా యువత క్వాంటంలో శిక్షణ పొందుతున్నారు. క్వాంటం హ్యాకథాన్లకు 137 కాలేజీల నుంచి 20 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. క్వాంటంలో ప్రత్యేక శిక్షణ పొందిన 1,056 ఫ్యాకల్టీ కూడా సిద్ధంగా ఉన్నారు. క్వాంటం కంప్యూటింగ్ మౌలిక సదుపాయాల కల్పనతో స్టార్టప్‌లకు విస్తృత అవకాశాలు లభిస్తాయి. హెల్త్‌కేర్, బయోటెక్, డీప్‌టెక్ స్టార్టప్‌లకు అమరావతి ప్రధాన కేంద్రంగా మారనుంది.



## వేమన నీతి సూత్రాలు అనుసరణీయం

**- సీఎం చంద్రబాబు నివాళి**

అమరావతి (చైతన్యరథం): ప్రజాకవి, సామాజిక సంస్కర్త యోగి వేమన జయంతి సందర్భంగా ఆయనకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఘన నివాళి అర్పించారు. కులమత భేదాలు, మూఢ నమ్మకాలను పార దోలేందుకు యోగి వేమన తన పద్యాల ద్వారా చేసినకృషి ఈనాటిసమాజానికి ఎంతో ఉపయుక్తం అన్నారు. విశ్వదాభిరామ వినురవేమా అంటూ ఆయన చెప్పిన నీతి సూత్రాలు అనుసరణీయం. అలాంటి మహనీయుడి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అంటే మనల్ని మనం సన్మార్గంలో నడిపించుకోవడమేనని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# స్విస్‌తో బంధం మరింత పటిష్టం

- వాణిజ్య సంబంధాల బలోపేతానికి సహకరించండి
- ఏపీలో పెట్టుబడులకు స్విస్ కంపెనీలను ప్రోత్సహించండి
- భారత రాయబారి మృదుల్ కుమార్‌తో భేటీలో మంత్రి లోకేష్



జ్యూరిచ్/స్విట్జర్లాండ్ (చైతన్యరథం): స్విట్జర్లాండ్‌లో భారత రాయబారి మృదుల్ కుమార్‌తో జ్యూరిచ్‌లో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... స్విట్జర్లాండ్‌తో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ఆసక్తిగా ఉందని చెప్పారు. ఇందుకోసం స్విస్ కంపెనీలకు ఆహ్వానం పలుకుతున్నామని తెలిపారు. టెక్నాలజీ, టెక్స్‌టైల్, యంత్రాల తయారీ, హార్డ్ వేర్, ఎలక్ట్రానిక్స్, రైలు విడిభాగాల తయారీ, ఫార్మాస్యూటికల్స్, ఆర్ అండ్ డి సెంటర్స్, విశ్వవిద్యాలయాలతో సహకారం వంటి రంగాల్లో మేం స్విస్ సహకారాన్ని కోరుకుంటున్నాం. నెస్లే, రోచె, నోవార్టిస్, ఏబీబీ, లైబర్ ఇంజనీరింగ్, క్లారియంట్, హిల్టి, బుహ్లర్, బుచర్, ఫెర్రింగ్ ఫార్మాస్యూటికల్స్, ఎస్‌టీ టెలిమీడియా, ఓసీ ఓర్లికాన్ వంటి కంపెనీలు తమ యూనిట్లను ఏపీలో నెలకొల్పేలా ప్రోత్సహించండి. స్విస్‌లోని జ్యూరిచ్ విశ్వవిద్యాలయం, బాసెల్ యూనివర్సిటీ, బెర్న్ యూనివర్సిటీ, జెనీవా విశ్వవిద్యాలయం వంటి ప్రఖ్యాత వర్సిటీలను ఏఐ, ఫార్మా, మెడికల్ డివైస్, స్టార్టప్, ఎక్స్ఛేంజి ప్రోగ్రామ్‌లపై ఏపీ వర్సిటీలను అనుసంధానించడంలో మద్దతు ఇవ్వండి.

ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్న తెలుగు డయాస్పోరా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి దోహదపడుతోంది. స్విట్జర్లాండ్‌లో భారతదేశ సాంకేతిక ప్రతిభకు భారీ డిమాండ్ ఉంది. ఆంధ్రప్రదేశ్ నుంచి మరింత మంది సాంకేతిక నిపుణులను స్విట్జర్లాండ్‌కు పంపడానికి సహకారం అందించండి. తెలుగు డయాస్పోరాకు చెందిన ఔత్సాహికులను ఎంటర్ ప్రెన్యూర్స్‌గా తయారు చేయడంపై ఆంధ్రప్రదేశ్ ఆసక్తిగా ఉంది. దీనివల్ల దేశాభివృద్ధికి అవకాశమేర్పడుతుంది. ఇందుకు మీవంతు సహకారం అందించండి. గతంలో చాలామంది విద్యావంతులు యూఎస్ వెళ్లి అక్కడ వివిధరంగాల్లో స్థిరపడ్డారు. ప్రస్తుతం యూరప్‌కు కూడా విద్యార్థులు పెద్దఎత్తున వస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి స్విట్జర్లాండ్‌కు వచ్చే విద్యార్థులకు అవసరమైన సహాయ, సహకారాలు అందించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

## సహకరిస్తాం

దీనిపై స్విస్‌లోని భారత రాయబారి మృదుల్ కుమార్ స్పందిస్తూ...గత ఏడాది అక్టోబర్ 1న భారత్, యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ (స్విట్జర్లాండ్, నార్వే, ఐస్ ల్యాండ్, లీచెన్ స్టైయిన్)ల మధ్య జరిగిన చరిత్రాత్మక ట్రేడ్ అండ్ ఎకనమిక్ పార్టనర్ షిప్ అగ్రిమెంట్ (టీఈపీఏ)తో ఇరు ప్రాంతాల నడుమ వాణిజ్య సంబంధాలు నవశకంలోకి ప్రవేశించాయి. ఈ ఒప్పందం ప్రకారం రాబోయే 15ఏళ్లలో భారత్ లో బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టడానికి యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ దేశాలు తమ కమిట్‌మెంట్‌ను వ్యక్తంచేశాయి. భారత్‌లో 10లక్షల మంది యువతకు ప్రత్యక్ష ఉద్యోగాలు కల్పించడమే ఈ ఒప్పందం లక్ష్యమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చొరవకు తమవంతు సహకారం అందిస్తానని మృదుల్ కుమార్ స్పష్టం చేశారు.

# ఏపీలో అగ్రి ఎక్స్‌పోర్ట్ క్లస్టర్లకు మద్దతు ఇవ్వండి

**- బ్యూలర్ ఇండియా ఛైర్మన్ దీపక్‌కు మంత్రి లోకేష్ వినతి**




జ్యూరిచ్/స్విట్జర్లాండ్ (చైతన్యరథం): ఫుడ్ సెక్యూరిటీ టెక్నాలజీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో అంతర్జాతీయంగా 140 దేశాల్లో సప్లయ్ చైన్ ఇంటిగ్రేషన్ కలిగి ఉన్న బ్యూలర్ గ్రూప్ (Buhler group)ఎగ్జిక్యూటివ్ బోర్డ్ సలహాదారు, బ్యూలర్ ఇండియా ఛైర్మన్ దీపక్ మానేతో రాష్ట్ర విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ జ్యూరిచ్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో బ్యూలర్ ఫుడ్స్, గ్రెయిన్ టెక్నాలజీ అప్లికేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. పైలట్ ట్రయల్స్, ప్రొడక్ట్ లోకలైజేషన్ ద్వారా ఏపీలోని అగ్రి ఎక్స్‌పోర్ట్ క్లస్టర్లకు మద్దతునివ్వండి. బ్యూలర్ మిల్లెట్ ప్రాసెసింగ్ టెక్నాలజీని ఆంధ్రప్రదేశ్‌లో వాణిజ్యస్థాయి ప్రదర్శన, స్కేలప్ సౌకర్యంగా మార్చడానికి సహకారం అందించండి. మిల్లెట్ ఆధారిత ఆహార పరిశ్రమ అభివృద్ధితోపాటు మెరుగైన దిగుబడులు, ఎక్స్‌పోర్ట్ రెడీ న్యూట్రిషన్‌కు మీ సహకారం ఉపకరిస్తుంది. బ్యూలర్ మేక్–ఇన్–ఇండియా ఆప్టికల్/కలర్ సార్టర్ తయారీని అసెంబ్లీ, టెస్టింగ్ లేదా కాంపోనెంట్ లోకలైజేషన్ ద్వారా విస్తరించండి. ఇది మా రాష్ట్రంలో ఉద్యోగాల కల్పనతో పాటు స్వదేశీ తయారీని ప్రోత్సహిస్తుంది. బ్యూలర్ గ్లోబల్ అప్లికేషన్, ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ) మోడల్‌తో ఆంధ్రప్రదేశ్‌లో బ్యూలర్ ఫుడ్ ప్రాసెసింగ్ స్కిల్ డెవలప్ సెంటర్‌ను ఏర్పాటు చేయండి. ఇది ప్లాంట్ ఆపరేటర్లు, సూపర్‌వైజర్లు, ఇంజనీర్లకు శిక్షణ ఇచ్చి, ఆంధ్రప్రదేశ్ ఫుడ్ పార్కులు, అగ్రి–ఇండస్ట్రియల్ కారిడార్లకు మద్దతు అందిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశంలో అగ్రగామి అగ్రి–ఫుడ్ హబ్‌గా మార్చడానికి మీ వంతు సహాయ, సహకారాలు అందించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

బ్యూలర్ ఇండియా ఛైర్మన్ దీపక్ మానే మాట్లాడుతూ... భారత్‌లో బెంగళూరు ప్రధాన కేంద్రంగా పని చేస్తున్న తమ సంస్థ దక్షిణాసియాకు మ్యానుఫ్యాక్చరింగ్, ఇంజనీరింగ్, కస్టమర్ డెలివరీకి ప్రధాన హబ్‌గా పని చేస్తుందని చెప్పారు. బెంగుళూరు క్యాంపస్ ద్వారా ఫుడ్ గ్రెయిన్స్, రైస్ ప్రాసెసింగ్, బిస్కట్స్, డ్రైయర్స్, కాఫీ రోస్టింగ్ తయారీ, ఆప్టికల్ సార్టింగ్ సేవలను ఇంటిగ్రేట్ చేస్తున్నట్లు చెప్పారు. తమ సంస్థకు భారత్‌లో వడోదర, హైదరాబాద్, రాయపూర్, కాకినాడల్లో ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నాయని తెలిపారు. కాకినాడ బ్రాంచ్ రీజనల్ సేల్స్, లైఫ్ సైకిల్ సర్వీస్ నోడ్‌గా పని చేస్తున్నదని చెప్పారు. ఇది ఆంధ్రప్రదేశ్ అంతటా కస్టమర్ ఇంటర్ ఫేస్, సర్వీస్ కోఆర్డినేషన్, స్పేర్స్ ఫెసిలిటేషన్ అందిస్తుందని అన్నారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని దీపక్ మానే పేర్కొన్నారు.

## సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన

# లీచైన్‌స్టైయిన్‌లోని భారత రాయబారి

జ్యూరిచ్/స్విట్జర్లాండ్ (చైతన్యరథం): దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యుఈఎఫ్) 2026 వార్షిక సదస్సులో పాల్గొనేందుకు స్విట్జర్లాండ్ చేరుకున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి జ్యూరిచ్ విమానాశ్రయంలో లీచెన్ స్టైయిన్‌లోని భారత రాయబారి అంబర్ కుమార్ సాదర స్వాగతం పలికారు. కాగా ఆంధ్రప్రదేశ్‌ను పరిశ్రమలు, సాంకేతికత, ఆవిష్కరణలకు గమ్యస్థానంగా మార్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఈ పర్యటన సాగిస్తున్నారు.

అంతర్జాతీయ వేదికలపై రాష్ట్రాన్ని ప్రమోట్ చేయడంలో సిద్ధహస్తుడైన చంద్రబాబు, ఈ సదస్సు ద్వారా విదేశీ పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా, సరిహద్దు భాగస్వామ్యాలను బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పరిశ్రమలు, సాంకేతిక రంగాలలో అద్భుతమైన వృద్ధిని కనబరుస్తోంది.. ప్రపంచ స్థాయి పెట్టుబడులకు, భాగస్వామ్యాలకు ఏపీ అత్యంత అనుకూలమైన వేదిక అని భారత రాయబార కార్యాలయం సోషల్ మీడియా వేదికగా పేర్కొంది.

# దావోస్ పర్యటన రెండో రోజు.. నేడు సీఎం చంద్రబాబు కీలకచర్చలు

- ఐబీఎం, గూగుల్ క్లౌడ్ వంటి సంస్థల ప్రతినిధులతో భేటీలు
- ఏపీ బ్రాండ్ ఇమేజ్ మరింత పెంచేలా రౌండ్ టేబుల్ సమావేశాలు

దావోస్/స్విట్జర్లాండ్ (చైతన్యరథం): దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం పర్యటన రెండోరోజు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పెట్టుబడులు ఆకర్షించడం, ఆధునిక సాంకేతికత, ఏఐ, గ్రీన్ ఎనర్జీ వంటి అంశాలపై దృష్టిసారిస్తారు. మంగళవారం ఉదయం నిర్వహించే సీఐఐ బ్రేక్‌ఫాస్ట్ సెషన్‌లో 'ది ఆంధ్ర ప్రదేశ్ అడ్వాంటేజ్' అంశంపై ముఖ్యమంత్రి ప్రసంగించనున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు అనుకూల రాష్ట్రంగా ఎదిగిన విధానం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, పోర్ట్ ఆధారిత అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, మానవ వనరుల నైపుణ్యంపై వివరించనున్నారు. ఆ తర్వాత జరిగే ఇండియా లౌంజ్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని, ప్రపంచ పెట్టుబడిదారులతో పరస్పర చర్చలు జరపనున్నారు. అనంతరం దిగ్గజ ఐటీ సంస్థ ఐబీఎం చైర్మన్ సీఈఓ అరవింద్ కృష్ణతో ముఖ్యమంత్రి భేటీ అవుతారు. గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్‌తోనూ సీఎం సమావేశం కానున్నారు. దావోస్ కాంగ్రెస్ సెంటర్‌లో వరల్డ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ జనరల్ డారెన్ టాంక్, అనిల్ మూర్తిలతో సీఎం కొద్దిసేపు సమావేశం అవుతారు. సాయంత్రం జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ చైర్మన్ ఎండీ సజ్జన్ జిందాల్, జెఎస్‌డబ్ల్యూ సిమెంట్స్, పెయింట్స్ సంస్థల ఎండీ పార్థ్ జిందాల్‌తోనూ సీఎం భేటీ అవుతారు. అంతర్జాతీయ కంటైనర్ లాజిస్టిక్స్ సంస్థ మోలర్ మేర్స్క్ సీఈఓ విన్సెంట్ క్లెర్క్‌తో సీఎం ముఖాముఖి సమావేశం అవుతారు. పలువురితో జరిగే వన్ టు వన్ సమావేశాలకు మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్ కూడా హాజరు కానున్నారు. విజన్ టు వెలాసిటీ – డెప్లాయింగ్ ఇన్నోవేషన్ ఎట్ స్కేల్ పేరిట నిర్వహించే కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరవుతారు. అలాగే "వన్ ఫ్యామిలీ – వన్ ఎంటర్‌ప్రెన్యూర్" కార్యక్రమంపై ప్రత్యేక రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమాల ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు గ్లోబల్ కేంద్రంగా నిలపాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ఉన్నారు.




## జ్యూరిచ్‌లో మంత్రి లోకేష్‌కు సాదర స్వాగతం

జ్యూరిచ్/స్విట్జర్లాండ్(చైతన్యరథం): స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు జ్యూరిచ్ చేరుకున్న విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. మంత్రి లోకేష్‌కు స్వాగతం పలికేందుకు యూరప్‌లోని పలు దేశాల నుంచి ప్రవాసాంధ్రులు, ఎన్ఆర్ఐ టీడీపీ కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు.

























# ఉత్సాహంగా, ఉల్లాసంగా తెలుగు డయాస్పోరా









జ్యూరిచ్/స్విట్జర్లాండ్ (చైతన్యరథం): జ్యూరిచ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్న తెలుగు డయాస్పోరా కార్యక్రమం ఆసాంతం ఆసక్తిగా సాగింది. ముందుగా వేదికపై ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తెలుగు ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రులు లోకేష్, భరత్ ప్రసంగించారు. ఐరోపాలోని 20 దేశాల నుంచి తెలుగు ప్రజలు తరలి వచ్చి డయాస్పోరా కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తెలుగు వారు వచ్చి స్థిరపడ్డారని చెబుతూ చంద్రబాబు రాష్ట్రంలోని వివిధ నియోజకవర్గాల పేర్లు ప్రస్తావించినప్పుడు సభికుల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించింది. వివిధ దేశాలకు చెందిన ఎన్నార్టీ ప్రతినిధులు ప్లకార్డులు ప్రదర్శించారు. ప్రస్తుతం ప్లకార్డులు ప్రదర్శిస్తున్నా వచ్చే ఏడాది తన పర్యటనలో ఎన్నార్టీల అభివృద్ధి గురించి ప్లకార్డులు ప్రదర్శించాలని సీఎం సూచించారు. స్విట్జర్లాండ్ తెలుగు అసోసియేషన్ నిర్వహించిన సంక్రాంతి పోటీల్లో విజేతలకు సీఎం చంద్రబాబు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమం అనంతరం తెలుగు కుటుంబాలను సీఎం చంద్రబాబు ఆత్మీయంగా పలకరించారు. గోదావరి పుష్కరాలకు రావాల్సిందిగా తెలుగువారిని సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్నార్టీ సొసైటీ అధ్యక్షుడు వేమూరి రవి, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.





## సాగునీటి సంఘాల అధ్యక్షులతో

# నెలాఖరున సీఎం చంద్రబాబు భేటీ

- నీటి యాజమాన్య పద్ధతులపై దిశా నిర్దేశం
- జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు వెల్లడి

అమరావతి (చైతన్యరథం): నీటి భద్రత, నీటి క్యాలెండర్, భూగర్భ జలాల పెంపు వంటి నీటి యాజమాన్య విధానాలపై ఈ నెల ఆఖరున సాగునీటి సంఘాల అధ్యక్షులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశం కానున్నారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ఈ సమావేశం సమర్థ నిర్వహణకు ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి నిమ్మల రామానాయుడు సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వాటర్ పాలసీలపై సాగునీటి సంఘ అధ్యక్షులకు చంద్రబాబు దిశానిర్దేశం చేస్తారన్నారు. ఈ నెల ఆఖరి వారంలో అమరావతిలో ఈ సమావేశం జరుగుతుందన్నారు. 5ఏళ్ళ వైసీపీ పాలనలో అన్ని రంగాల కంటే సాగు నీటి రంగమే తీవ్ర విధ్వంసానికి గురైందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీటి నిర్వహణలో రైతు ప్రాతినిధ్యం



లేకుండా సాగు నీటి సంఘాలను జగన్ పూర్తిగా నిర్వీర్యం చేశాడని విమర్శించారు. గత ప్రభుత్వ తప్పిదాలను సరిచేసుకుంటూ, ఇరిగేషన్ రంగాన్ని సీఎం చంద్రబాబు గాడిలో పెడుతున్నారన్నారు. సాగునీటి సంఘాలకు పూర్వ వైభవం కల్పించి రైతులను భాగస్వాములను చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. వైసిపి పాలనలో సాగునీటి సంఘాలు లేక, రైతుల ఇబ్బందులను పట్టించుకునే నాధుడే కరువయ్యారని నిమ్మల పేర్కొన్నారు. సాగు నీటి సంఘాలు లేకపోవడంతో నిర్వహణ కరువై నీటివనరులు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. ఆరేళ్ళ అనంతరం నిర్వహించిన సాగు నీటి సంఘాల ఎన్నికలు నిర్వహించామన్నారు. కూటమిలోని అన్ని పార్టీల ఐక్యతకు అన్నదాతలు ఏకపక్షంగా మద్దతు పలికి, కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచారన్నారు. సాగు నీటి సంఘాల ద్వారా రైతులు వారికి వారే సేవ చేసుకునేలా దాదాపు 60 వేల మందికి సాగు నీటిరంగంలో ప్రాతినిధ్యం కల్పించాం. ఇది నిజమైన అన్నదాతల ప్రభుత్వంగా అభివర్ణించారు.

వీడియో కాన్ఫరెన్సో ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్, అడ్వైజర్ వెంకటేశ్వరరావు, కడా కమిషనర్ ప్రశాంతి, ఈఎన్సీ నరసింహమూర్తి, ఆయా ప్రాజెక్టుల సీఈలు, ఎస్ఈలు, ఈఈలు పాల్గొన్నారు.

## బీజేపీ నూతన సారథిగా

# నితిన్ నబీన్ సిన్హా

న్యూఢిల్లీ (చైతన్యరథం): భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ సిన్హా సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం అధ్యక్షుడిగా ఉన్న జేపీ నడ్డా పదవీకాలం ముగియడంతో ఈ ఎన్నిక జరిగింది. మంగళవారం ఉదయం 11 గంటలకు ఆయన పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. బీహార్‌కు చెందిన 46 ఏళ్ల నితిన్ నబీన్‌ను బీజేపీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా



నియమిస్తూ గతేడాది డిసెంబరులో పార్టీ అనూహ్య ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ఆయనను పార్టీ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు అప్పుడే వార్తలు వచ్చాయి. కాయస్థ సామాజికవర్గానికి చెందిన నబీన్ సిన్హాకు ఆరెస్సెస్ నేపథ్యం ఉంది. గతేడాది జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బాంకీపూర్ నుంచి నాలుగోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. బీహార్ నుంచి పార్టీలో అధ్యక్షుడి స్థాయికి చేరిన తొలి నేతగా నబీన్ గుర్తింపు పొందారు.

# పశు ఆరోగ్య శిబిరాలతో పాడికి పునరుజ్జీవం

- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలమైన ఆధారం
- వీర్యనాళికలతో పెయ్య దూడల ఉత్పత్తి పెంపు
- గుడ్లు, పాలు, మాంస ఉత్పత్తుల్లో అగ్రస్థానం
- 19 నుంచి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా శిబిరాలు
- నిడమానూరులో ప్రారంభించిన మంత్రి అచ్చెన్నాయుడు



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో పశుగణ రంగ అభివృద్ధి కి కూటమి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోం దని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. పశువుల ఆరోగ్య పరిరక్షణ, ఉత్పాదకత పెంపు, వ్యాధుల నియంత్రణ మరియు పశుపోషణ ఖర్చుల తగ్గింపే లక్ష్యంగా జన్మభూమి తరహాలో రాష్ట్రవ్యాప్తంగా ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహి స్తున్నామని చెప్పారు. ఈ నెల 19 నుంచి 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే ఈ శిబిరాల కార్యక్రమాన్ని విజయవాడ రూరల్ మండలంలోని నిడమానూరు గ్రామంలో సోమవారం ఉదయం ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తో కలిసి అచ్చెన్నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పశుపోషణ రైతులకు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న నేపథ్యంలో పశువుల ఆరోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని పశు పాలకులకు నాణ్యమైన వైద్యసేవలు అందించడం, పశువులకు వ్యాధులు రాకుండా ముందస్తు చికిత్సలు చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టిందన్నారు. పశుగణ రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలమైన ఆధారంగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

**దేశవ్యాప్తంగా ఏపీ పశు సంపదకు గుర్తింపు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒంగోలు, పుంగనూరు ఆవులు, గోదావరి గేదెలు, నెల్లూరు, మాచెర్ల గొర్రెలు, అశీల్ కోళ్లకు దేశవ్యాప్తంగా విశేష గుర్తింపు ఉందని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం 108.19 లక్షల ఆవులు, గేదెలు, 231.49 లక్షల గొర్రెలు, మేకలు (దేశంలో రెండవ స్థానం), 1078.63 లక్షల కోళ్లు ఉండగా, సుమారు 25 లక్షల రైతు కుటుంబాలు పశుపోషణపై ఆధారపడి జీవిస్తున్నాయని పేర్కొన్నారు. పశుగణ రంగం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రూ. 1,67,000 కోట్ల ఆదాయం లభిస్తోందని, ఇది 2024--25 ఆర్థిక సంవత్సరంలో జీవీఏలో 10.26 శాతంగా ఉన్నట్లు మంత్రి వివరించారు. పశుగణ ఉత్పత్తుల్లో రాష్ట్రం 2739 కోట్ల గుడ్ల ఉత్పత్తితో దేశంలో మొదటి స్థానం, 11.30 లక్షల మెట్రిక్ టన్నుల మాంస ఉత్పత్తితో నాలుగవ స్థానం, 139.40 లక్షల మెట్రిక్ టన్నుల పాల ఉత్పత్తితో ఏడవ స్థానంలో నిలిచిందని తెలిపారు.

**గోకులాల షెడ్లు, పశు బీమా, లింగ నిర్ధారిత వీర్యనాళికలు**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో అనుసంధానంగా 70--90 శాతం రాయితీతో ఇప్పటి వరకు 58,440 గోకులాల షెడ్లు నిర్మించామని, 2026-27లో మరో 50,000 షెడ్లు నిర్మించాలనే లక్ష్యంతో ఉన్నామని తెలిపారు. పశు పోషకులకు ఆర్థిక భద్రత కల్పించేందుకు 85 శాతం రాయితీతో పశు బీమా పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. పెయ్య దూడల ఉత్పత్తి పెంపుకోసం 50 శాతం రాయితీతో లింగ నిర్ధారిత వీర్యనాళికలను రూ.150కే అందిస్తూ ఈ ఆర్థిక సంవత్సరానికి 10 లక్షల విని యోగ లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో మరణించిన పశువులకు కూటమి ప్రభుత్వం 150 కోట్ల నష్ట పరిహారం చెల్లించిందని, ప్రస్తుతం మూడేళ్లకు రూ.1920 భీమా లో రైతు కేవలం రూ.288 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు. 1962 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేస్తే పశువులకు వైద్యం అందించేందుకు అంబులెన్స్‌లు గ్రామాలకు చేరు కుంటాయని వెల్లడించారు. స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంగా పాలు, మాంసం, గుడ్ల ఉత్పత్తుల్లో దేశంలో తొలి మూడు స్థానాల్లో నిల వాలనే దిశగా స్పష్టమైన కార్యాచరణ అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, మచిలీపట్నం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు వీరంకి గురుమూర్తి, గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, గన్నవరం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త చలమ లశెట్టి రమేష్, బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి, టీడీపీ నాయకులు గొడ్డళ్ల చిన్న రామారావు, బండి వెంకట్రావు (నాని), దయాల రాజేశ్వరరావు, గూడపాటి తులసి మోహన్, కోనేరు నాగేంద్రకుమార్, బీజేపీ నాయకులు కురుమద్దా లి ఫణికుమార్, కానూరి శేషు మాధవి, నాదెండ్ల మోహన్, ఉయ్యూరు వెంకటేశ్వరరెడ్డి, జనసేన నాయకులు పొదిలి దుర్గారా వు, మేకల స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యాంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వ లక్ష్యం

- ఆపత్కాలంలో నిరుపేదలకు ఆపన్న హస్తం
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్
- 35 మందికి రూ.22.07 లక్షల చెక్కులు



నిడదవోలు (చైతన్యరథం): పేదల సంక్షేమమే ధ్యేయంగా, ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సోమవారం నిడదవోలు క్యాంపు కార్యాలయంలో మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా నిడదవోలు నియోజకవర్గంలో అనారోగ్యం బారిన పడిన 35 మంది బాధితులకు రూ.22,07,999 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీ పత్రాలు పంపిణీ పంపిణీ చేశారు. అందులో 33 మందికి రూ.14,07,471 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఒక్కొక్కరికి రూ.4 లక్షల చొప్పున ఇద్దరికి రూ.8 లక్షల విలువైన ఎల్వోసీ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం అని, ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇప్పటివరకు నిడదవోలు నియోజక వర్గం లో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 591 మందికి రూ.4,31,25,824 కోట్ల విలువైన లబ్ధి చేకూర్చామని వెల్లడిం చారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ స్టేట్‌గా ఆంధ్రప్రదేశ్ ఉండాలని సీఎం చంద్రబాబునాయుడు ఆలోచన అని, ఈ క్రమంలోనే ప్రజా రోగ్యానికి పెద్దపీట వేస్తూ ఆరోగ్యాంధ్రప్రదేశ్‌కు బాటలు వేస్తు న్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ పాలన నడుస్తోందని, అద్భుత ప్రగతి దిశగా ఏపీ అడుగులు వేస్తుందని స్పష్టం చేశారు.

## సామాజిక విప్లవాది యోగి వేమన

- అచ్చమైన తెలుగు వాడుక భాషలో పద్యాలు
- సామాజిక రుగ్మతల నిర్మూలనకే ఆయన కలం
- కళలకు, కళాకారులకు ప్రభుత్వం ప్రాధాన్యం
- బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి సవిత



కదిరి(చైతన్యరథం): కుల, మత భేదాలకతీతంగా తన బోధనల ద్వారా 13వ శతాబ్దంలోనే యోగి వేమన సామాజిక విప్లవానికి నాంది పలికారని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు. అచ్చ మైన తెలుగు వాడుక భాషలో పద్యాలు బోధిస్తూ, సామాజిక రుగ్మతల పారదోలడానికి వేమన ఎంతో కృషి చేశారన్నారు. వేమన బోధనల అమలులో భాగంగా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని స్పష్టం చేశారు. కదిరి నియోజకవర్గం గాండ్లపెంట మండలం కటారుపల్లి గ్రామంలో సోమవారం యోగి వేమన రాష్ట్రస్థాయి జయంత్యుత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యేలు కంది కుంట వెంకటప్రసాద్, అమిలినేని సురేంద్రబాబు, కాలవ శ్రీనివాసులతో కలిసి మంత్రి సవిత పాల్గొన్నారు. ముందుగా వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వేమన ప్రజాకవి, సంఘసంస్కర్త అని కొనియాడారు. విశ్వదాభిరామ వినురవేమ అంటూ వేమన రాసిన పద్యాలు తెలుగునాట ఎంతో ప్రాచుర్యం పొందాయన్నారు. వేమన కనుమూసిన కటారుపల్లి గ్రామంలోనే ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించుకోవడం ఆనం దకర విషయమన్నారు.

**పర్యాటక హబ్‌గా రాయలసీమ**

చదువు లేనివాడు చచ్చినవాడు.. చదువుకున్న వాడు సంజీవు డు..విశ్వదాభిరామ వినురవేమ అని యోగి వేమన విద్య ప్రాముఖ్యతను ఆనాడే చెప్పారని మంత్రి సవిత గుర్తు చేశారు. వేమన బోధనలను ప్రాధాన్యమిస్తూ కూటమి ప్రభుత్వం రాష్ట్రం లో విద్య వ్యవస్థ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కళలు, కళాకారులకు ఎంతో ప్రాధాన్యమి స్తోందన్నారు.

యోగి వేమన, శ్రీ సత్యసాయి బాబా, శ్రీకృష్ణదేవ రాయుల రెండో రాజధాని పెనుకొండ.. ఇలా చారిత్రక ఆనవాళ్లతో రాయలసీమ ఎంతో ప్రఖ్యాతిగాంచిందన్నారు. రాయలసీమ పర్యాటకంగా ఎంతో గుర్తింపు పొందిందన్నారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి కోసం రూ.19 వేల కోట్ల మేర పెట్టుబడులకు ఒప్పందాలు కూడా చేసుకుందన్నారు. రాయల సీమను పర్యాటక హబ్‌గా మార్చడానికి సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమి స్తుందని తెలిపారు. వేమన సమాధి వద్ద ప్రత్యేక నివాళులు అంతకు ముందు కటారుపల్లిలోని యోగి వేమన సమాధిని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కళాకారులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ నియోజకవర్గంగా రాయచోటి

- ప్రతి గ్రామానికి సిమెంటు రోడ్లు, డ్రైనేజీలు
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి
- గాండ్లపెంట ఘనంగా జయంత్యుత్సవాలు



రాయచోటి(చైతన్యరథం): పెమ్మాడపల్లె గ్రామంలో రూ. 21 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. రాయచోటి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి రాయచోటిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. సోమవారం రాయచోటి రూరల్ పరిధిలోని పెమ్మాడపల్లి గ్రామంలో రూ.13 లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్లు, రూ.8 లక్షలతో నిర్మించిన మంచి నీటి పైపులైన్ నిర్మాణ పనులను మంత్రి ప్రారంభించారు. గత పాలనలో అభివృద్ధికి నోచుకోని రాయచోటి నియోజకవర్గం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి పథంలో పరు గులు పెడుతుంద న్నారు. నియోజకవర్గంలో ఎక్కడ మంచినీటి సమస్య తలెత్తకుండా ఉండడానికి అవసరమైన గ్రామాలలో బోరు వేసి పైపులైన్ నిర్మాణ పనులు చేపట్టి శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. రాయచోటి హెడ్ క్వార్టర్ నుంచి ప్రతి మారుమూల గ్రామానికి సిమెంటు రోడ్లు వేయించి గ్రామాలు అభివృద్ధి చేయడం జరుగుతుందని వివరించారు. ఇందులో భాగంగా నేడు పెమ్మాడపల్లి గ్రామంలో రూ.21 లక్షలతో పూర్తి చేసిన సిమెంట్ రోడ్లు, మంచినీటి పైపులైన్ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పించి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో కాంట్రాక్టర్ నారాయణరెడ్డి గ్రామ సర్పంచ్ వాసు పాల్గొన్నారు.

చైతన్యరథం

# నేతన్నలకు 'త్రిఫ్ట్' గిఫ్ట్



- 2025-26 మొదటి విడత నిధుల విడుదల
- 133 సహకార సంఘాలకు రూ.1.67 కోట్లు
- 5,726 మంది లబ్ధిదారులకు ప్రయోజనం
- 2 నెలల వ్యవధిలో రూ.9 కోట్లకు పైగా జమ
- చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత వెల్లడి
- సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు

అమరావతి(చైతన్యరథం): నేతన్నలకు చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత మరో గుడ్ న్యూస్ చెప్పారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి విడత త్రిఫ్ట్ ఫండ్ నిధులను జారీచేసినట్లు వెల్లడించారు. చేనేత సహకార సంఘాల బ్యాంకు ఖాతాల్లో రూ.1.67 కోట్లు జమ చేసినట్లు చెప్పారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఏటా రూ.5 కోట్ల మేర త్రిఫ్ట్ ఫండ్ నిధులు చేనేత సహకార సంఘాలకు అందజే స్తామని సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీకి కట్టుబడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి త్రిఫ్ట్ ఫండ్ నిధులను విడు దల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 133 చేనేత సహకార సంఘాల బ్యాంకు ఖాతాల్లో రూ.1.67 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు. ఈ నిధుల విడుదలతో 5,726 మంది నేతన్నలకు లబ్ధి కలుగ నుందని తెలిపారు. ఈ నెలలోనే సంక్రాంతి ముందు ఆప్కో ద్వారా రూ.5 కోట్లు బకాయిలను చేనేత సహకార సంఘాల బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. గడిచిన డిసెంబరులో కూడా రూ.2.42 కోట్ల మేర ఆప్కో బకాయిలు చెల్లించిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. ఇలా కేవల రెండు నెలల వ్యవధిలో రూ.9 కోట్లకు పైగా నిధులను చేనేత సహకార సంఘాలకు జమ చేసినట్లు వెల్లడించారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేనేత రంగ అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. నేతన్నలకు గౌరవ ప్రదమైన జీవనంతో కూడిన ఉపాధి కల్పించడమే సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ లక్ష్యమని మంత్రి సవిత ఆ ప్రకటనలో వెల్లడించారు. మొదటి విడత త్రిఫ్ట్ నిధుల విడుదల చేయడంపై చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, నేతన్నలు సీఎం చంద్రబాబుకు, మంత్రి సవితకు ధన్యవాదాలు తెలియజేశారు.

# "ది ఒరిజినల్ దావోస్ మేన్" చంద్రబాబు

- 30 ఏళ్లలో 15 సార్లు దావోస్ పర్యటన
- రాష్ట్రానికి పెట్టుబడులు, ఉద్యోగాల వెల్లువ
- ఐదేళ్ల విపత్తు పాలన తర్వాత అభివృద్ధికి బాటలు
- ఏపీ వైపు ప్రపంచ పెట్టుబడిదారుల చూపు
- చంద్రబాబు కృషితో రాష్ట్రంపై నమ్మకం
- బయోడైవర్సిటీ బోర్డ్ చైర్మన్ విజయ్‌కుమార్



మంగళగిరి(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు "ది ఒరిజినల్ దావోస్ మేన్" అని ఏపీ బయోడైవర్సిటీ బోర్డ్ చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్ ప్రశంసించారు. మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పూర్తయిన వెంటనే రాష్ట్ర అభివృద్ధిపై పూర్తి దృష్టి పెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రతి సంవత్సరం సంక్రాంతి తర్వాత దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరంకు హాజరై రాష్ట్రానికి పెట్టుబడులు, ఉద్యోగాలు తీసుకురావడానికి అలుపెరుగని కృషి చేస్తున్నారని తెలిపారు. గత 30 ఏళ్లలో చంద్రబాబు 15 సార్లు దావోస్‌కు వెళ్లడం ఆయన అంకితభావానికి నిదర్శనమన్నారు. 1997లో తొలిసారిగా ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలోనే చంద్రబాబు దావోస్‌కు వెళ్లి రాష్ట్ర స్థాయిలో పెట్టుబడులు కోరిన తొలి ముఖ్యమంత్రి అని గుర్తు చేశా రు. అప్పటివరకు దావోస్‌లో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులే పాల్గొనే వారని, చంద్రబాబు దూరదృష్టి వల్లే ప్రపంచ పెట్టుబడి దారుల దృష్టి ఆంధ్రప్రదేశ్‌పై పడిందని అన్నారు. చంద్రబాబు నిరంతర ప్రయత్నాల ఫలితంగానే ఐటీ, టెక్నాలజీ రంగంలో రాష్ట్రం గుర్తింపు పొందిందని చెప్పారు. హైదరాబాద్‌లో మైక్రో సాఫ్ట్, డెలాయిట్ వంటి అంతర్జాతీయ సంస్థలు స్థిరపడినట్లే, రాష్ట్ర విభజన తర్వాత కూడా ఆంధ్రప్రదేశ్‌కు భారీ పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్న మేకపాటి గౌతమ్‌రెడ్డి అసెంబ్లీలో చేసిన ప్రకటనను గుర్తు చేస్తూ విభజిత ఆంధ్రప్రదేశ్‌లో రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులతో 39,450 పరిశ్ర మలు ఏర్పడి దాదాపు 5 లక్షల మందికి ఉద్యోగా లు వచ్చాయని తెలిపారు. హెచ్‌సీఎల్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, ఏఎన్?ఎస్?ఆర్, జోహో, గ్రూప్-ఓ, స్టేట్ స్ట్రీట్ వంటి ప్రముఖ సంస్థలు చంద్రబా బు ప్రయత్నాల వల్లే రాష్ట్రానికి వచ్చాయని అన్నారు. ఐదేళ్ల చీకటి పాలన తర్వాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మూతపడిన పరిశ్రమలు తిరిగి ప్రారంభమవుతున్నాయని, ప్రపంచ పెట్టుబడిదారులు క్యూ కడుతున్నారని స్పష్టం చేశారు. వలస వెళ్లిన యువత తిరిగి రాష్ట్రానికి వస్తుండటం చంద్రబాబు గారి విజన్?కు నిదర్శనమని చెప్పారు. 2025 జనవరి తర్వాత దావోస్ పర్యటనలో 20 కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని, గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ అమ్మోనియా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బయోటెక్నాలజీ, క్వాంటం కంప్యూటింగ్ వంటి భవిష్యత్ పరిశ్రమలపై చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. దావోస్ అంటే కేవలం ఒప్పందాల సంతకాలు మాత్రమే కాదని, పెట్టుబడిదారులతో నమ్మకం పెంచడం, రాష్ట్రంలో ఉన్న వేగవంతమైన వ్యాపార వాతా వరణాన్ని వివరించడమే అసలైన లక్ష్యమని చెప్పారు.

## అర్హులందరికీ లబ్ధి చేకూరాలి

**- సంక్షేమ పథకాల అమలుపై మంత్రి సంధ్యారాణి సమీక్ష**



శ్రీకాకుళం (చైతన్యరథం): స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పరిధిలో ఉన్న మొత్తం 16 ప్రాజెక్టులను సమర్థవంతంగా అమలు చేస్తూ, ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని అధికారులను గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆదేశించారు. శ్రీకాకుళం జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాల ప్రగతిపై మంత్రి సోమవారం సమగ్రంగా సమీక్షించారు. గిరిజన ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో చేపడుతున్న కార్యక్రమాల అమలుపై అధికారులకు సూచనలు చేశారు. మహిళలు, పిల్లల సంక్షేమానికి సంబంధించిన అంగన్‌వాడీ కేంద్రాలు, పోషణ కార్యక్రమాల పనితీరును పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కార చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని మంత్రి స్పష్టం చేశారు.



## ప్రజల్లోకి ప్రభుత్వ పథకాలు తీసుకెళ్లాలి



- క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యం
- ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు పిలుపు
- క్యాడర్‌కు తొమ్మిదో బ్యాచ్ శిక్షణ తరగతులు

మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం 9వ బ్యాచ్ క్యాడర్ శిక్షణ తరగతులు ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. శాసనమండలి ప్రభుత్వ విప్, పార్టీ మానవ వనరుల విభాగం చైర్మన్ డాక్టర్ వేపాడ చిరంజీవిరావు ఇతర నాయకులతో కలిసి పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా డాక్టర్ వేపాడ చిరంజీవిరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'సూపర్ సిక్స్' పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేయడంలో కార్యకర్తలు వారధులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు సంక్షేమ పథకాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడంతో పాటు ప్రాంతాల వారీగా ప్రభుత్వం సాధించిన అభివృద్ధి గణాంకాలను వివరించాలని సూచించారు.

ప్రభుత్వం చేస్తున్న మేలును ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం ద్వారానే పార్టీ మరింత బలోపేతం అవుతుందని, ఈ క్రమంలో కార్యకర్తలు అంకితభా వంతో పనిచేయాలని ఆకాంక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన మండల స్థాయి అధ్యక్షులు, జనరల్ సెక్రటరీలకు ఈ శిక్షణ తరగతుల్లో నిపుణులచే ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. పార్టీ చరిత్ర, సిద్ధాంతాలతో పాటు టీడీపీ ఎదుర్కొని, అధిగమించిన సవాళ్లు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాధించిన విజయాలు, సంక్షేమ పథకాల అమలు తీరుపై ఇక్కడ సమగ్రంగా చర్చిస్తున్నారు. ముఖ్యంగా మారుతు న్న కాలానికి అనుగుణంగా పార్టీ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ల డంలో సాంకేతికతను, సోషల్ మీడియాను ఎలా సమర్థవంతం గా వినియోగించుకోవాలో కార్యకర్తలకు వివరిస్తున్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళుతూ పార్టీ క్రమశిక్షణను పాటిస్తూ ప్రజాసేవలో ముందుండాలని దిశానిర్దేశం చేస్తున్నారు.

చైతన్యరథం

# సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్టీఆర్

- భావితరాల కోసమే సీఎం చంద్రబాబు పోరాటం
- 18 నెలల్లో అద్దంకికి రూ.90 కోట్లతో రోడ్లు
- రాబోయే 30 ఏళ్లు ఇబ్బంది లేకుండా పనులు
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి(చైతన్యరథం): ప్రస్తుతం అమలవుతున్న అనేక సంక్షేమ పథకాలకు ఎన్టీఆర్ ఆద్యుడని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. సోమవారం అద్దంకి నియోజకవర్గంలో మంత్రి గొట్టిపాటి పర్యటించారు. కొప్పరం, పత్తేపురం గ్రామాల్లో నందమూరి తారక రామారావు విగ్రహాలను ఆవిష్కరించారు. విగ్రహావిష్కరణ అనంతరం కొప్పరం గ్రామంలో గ్రీవెన్స్ నిర్వహించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మాట్లాడుతూ పరి అన్నం తినే పరిస్థితులు లేని రోజు ల్లో పేదవాడు కూడా సంతృప్తిగా భోజనం చేయాలనే ఆలోచనతో కిలో బియ్యం రూ.2కే ప్రారంభించారని గుర్తుచేశారు. మహిళల కు ఆస్తిలో సమాన హక్కు, పేదలకు పక్కా ఇళ్లు, విద్యార్థులకు గురుకుల పాఠశాలలు వంటి పథకాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయాయని గుర్తు చేశారు. ఇటువంటి ఎన్నో సంక్షేమ పథకాలను అనంతర కాలంలో దేశంలోని అనేక రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుని అమలు చేస్తున్నాయని స్పష్టం చేశారు. తెలుగోడి ఆత్మ గౌరవం



కోసమే ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపిస్తే, సీఎం చంద్రబాబు నాయుడు తెలుగు వారి కీర్తిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లారని కొనియాడారు. భావితరాల భవిష్యత్తు కోసమే చంద్రబాబు అలుపెరగని పోరాటం చేస్తున్నార న్నారు. ఉద్యోగాల కోసం ఆంధ్రప్రదేశ్ యువత బెంగళూరు, హైదరాబాద్‌కు వెళ్లాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. రాష్ట్ర యువతకు ఇక్కడే ఉద్యోగాలు రావాలనే తపనతోనే రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు, పెట్టుబడుల కోసం సీఎం చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని గుడిపాడు, కుందర్తి గ్రామాల పరిధిలో రైతుల సహకారంతో వెయ్యి ఎకరాలు తీసుకుని విండ్ ఎనర్జీ మాను ఫ్యాక్చరింగ్ హబ్‌తో పాటు సోలార్ ప్యానల్ తయారీ పరిశ్రమలను ఏర్పాటుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి పెద్ద పరిశ్రమలు ఏర్పాటు అయితే అద్దంకి పరిసర ప్రాంతాల యువతకు కొంతమేర ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అద్దంకిని ప్రకాశం జిల్లాలో కలపడంతో పాటు అద్దంకి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కూడా సీఎం చంద్రబాబు వల్లే జరి గిందని స్పష్టం చేశారు.

**రోడ్లు నిర్మాణంతో మౌలిక వసతులు**

అద్దంకి నియోజకవర్గ పరిధిలో 18 నెలల కాలంలోనే సుమారు రూ.90 కోట్లతో వివిధ రహదారుల నిర్మాణం చేపట్టా మని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో ఒక్క రోడ్డు కూడా వేయలేదని విమర్శించారు. అద్దంకి నియోజవర్గానికి మరో 30 ఏళ్ల వరకు ఎటువంటి ఇబ్బందులూ లేని విధంగా మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని 100కిపైగా గ్రామాల్లో అవసరమైన కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశామని, 7 సబ్ స్టేషన్ల నిర్మాణం కూడా చేపడుతున్నామన్నారు. వైద్య పరమైన ఇబ్బందు?ను తొలగించడానికి నియోజకవర్గం మొత్తం 30 సబ్ హెల్త్ సెంటర్ల నిర్మాణానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ రూ.10 కోట్లు నిధులు కూడా మంజూరు చేశారని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కడప ఇస్తేమా కోసం రూ.1.25 కోట్లు



- న్యాయ, మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్
- సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు
- వాహనాల పన్ను మినహాయింపునకు వినతి

అమరావతి(చైతన్యరథం): కడపలో మూడురోజుల పాటు జర గనున్న ఇస్తేమా నిర్వహణ ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1.25 కోట్లు విడుదల చేసింది. కొప్పర్తి పారిశ్రామిక వాడ సమీపంలో ఈనెల 23,24,25వ తేదీలలో జాతీయస్థాయి తబ్లిగి జమాతే ఇస్తేమా నిర్వహిస్తున్నారు. జాతీయస్థాయిలో జరిగే ఇస్తే మాకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున ముస్లింలు హాజరుకానున్న నేపథ్యంలో అందుకు తగ్గట్లుగా ఎలాంటి ఇబ్బం దులు లేకుండా నిర్వహణ ఏర్పాట్లపై మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు చేపట్టడం జరిగింది. రవాణా సౌకర్యం, వసతి, పారిశుధ్య ఏర్పాట్ల కోసం చర్యలు తీసుకోవడంలో భాగంగా ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను కేటాయించినట్లు ఫరూక్ తెలిపారు. రాష్ట్ర హజ్ కమిటీ ద్వారా ప్రభుత్వం విడుదల చేసిన రూ.1.25 కోట్లు మొత్తాన్ని కడప కలెక్టర్ బ్యాంక్ అకౌంట్‌కు జమ చేయడం జరిగిందని మంత్రి ఫరూక్ అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. జాతీయ స్థాయి ఇస్తేమాకు నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇస్తేమా జయప్రదం చేయాలని రాష్ట్ర, దేశ సౌభాగ్యం కోసం, విశ్వశాంతి కోసం ఇస్తేమాలో ప్రార్థించాలని కోరారు.

**వాహనాలకు రాష్ట్ర ప్రవేశ పన్ను మినహాయింపుకు వినతి**


జాతీయస్థాయి తబ్లిగి జమాతే ఇస్తేమాకు వివిధ రాష్ట్రాల నుంచి ఇస్లామీ భక్తులు తరలివస్తున్న వాహనాలకు రాష్ట్ర ప్రవేశ పన్ను మినహాయించాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి ఫరూక్ సోమవారం లేఖ ద్వారా కోరారు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తో పాటు వివిధ రాష్ట్రాల నుండి దాదాపు 5 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. భక్తులు తమ రవాణా ఏర్పాట్ల కోసం ఏర్పాటు చేసుకున్న బస్సులు, ట్రక్కులు, కార్లు తదితర వాహనా లన్నింటికీ రాష్ట్ర ప్రవేశ పన్ను మినహాయించాలని కోరారు. ఈ నెల 20 నుంచి 27 వరకు కడపకు రాకపోకల ప్రయాణంలో ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని చెక్‌పోస్ట్‌లలో రాష్ట్ర ప్రవేశ పన్ను నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. అలాగే భక్తులకు రవాణా మార్గంలో ఈ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సాఫీగా ప్రయాణం జరిగేలా చూడాలని మండిపల్లి దృష్టికి తీసుకువెళ్లారు.

# హాస్టళ్లలో మెనూ తప్పనిసరిగా పాటించాలి

**పరిస్థితులు ఇంకా మెరుగుకావాలి**

**సంతృప్తి శాతం తగ్గకుండా పర్యవేక్షించాలి**

**అధికారులకు సీఎస్ కె.విజయానంద్ ఆదేశం**



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలోని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారమే ఆహారం వడ్డించాలని ఇందులో రాజీపడే ప్రసక్తే లేదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. సోమవారం ఆయ?న సచివాయలయంలోని ఆర్టీజీఎస్‌లో పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్‌పై ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లలో గతం కంటే పరిస్థితులు మెరుగయ్యాయని అయితే మరింత మెరుగుపడాల్సిన అవసరముందన్నారు. ప్రతి హాస్టల్లోనూ ఎట్టి పరిస్థితుల్లోనూ మెనూ ప్రకారమే భోజనం వడ్డించాలని ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పారిశుధ్యం, మంచినీటి వసతులు మరింత మెరుగవ్వాల్సిన అవసరముందన్నారు. ప్రజల సంతృప్తి స్థాయిలు ఏ మాత్రం తగ్గకుండా ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలను అమలు పర్యవేక్షించాలని సూచించాలన్నారు. అన్నా క్యాంటీన్లపై సంతృప్తి స్థాయి చాలా బాగుందని, దానిపై సంతృప్తి స్థాయి 90 శాతం పైగా వచ్చేలా పర్యవేక్షించాలని చెప్పారు. మహిళలకు భద్రతపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. జిల్లాల్లో దీని కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ అధికారులను ఆదేశించారు. ఆర్టీజీఎస్ కార్యకలాపాల ప్రగతిపైన కూడా ఆయన సమీక్ష నిర్వహించారు. సర్వైలెన్స్ కెమెరాలను సమర్థవంతంగా వినియోగించుకునేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ కార్యదర్శి వినయ్‌చంద్?, బీసీ వెల్ఫేర్ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, సమాచార శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్, ఆర్టీజీఎస్ సీఈఓ ప్రఖర్ జైన్, జాయింట్ సెక్రటరీ మాలిక గార్గ్ తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ శాస్త్రవేత్తలు సలహాలు అందించాలి

*- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు*

**ఎన్జీ రంగా వర్సిటీ వీసీ, శాస్త్రవేత్తలతో సమీక్ష - విశ్వవిద్యాలయం క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ**



విజయవాడ(చైతన్యరథం): రైతులు ఎదుర్కొంటున్న వాతావరణ మార్పులు, పంటల తెగుళ్ల నేపథ్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు మరింత బాధ్యతగా పనిచేయాల్సిన అవసరం ఉందని గౌరవ వ్యవ సాయ, సహకారం, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. విజయవాడ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆర్.శారద జయ లక్ష్మిదేవి, శాస్త్రవేత్తలతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సం దర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ పురుగులు, తెగు ళ్లు లేదా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు వెంటనే ఆయా ప్రాంతాలను సందర్శించి రైతులకు మరియు వ్యవసాయ అధికారులకు సరైన సమయంలో సరైన సలహాలు అందించాలని సూచించారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాలను ఉద్యానవన పంటల హబ్‌లుగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, అందుకు అనుగుణంగా విశ్వ విద్యాలయంలోని కృషి విజ్ఞాన కేంద్రాలు స్పష్టమైన ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని కోరారు. అలాగే విశ్వవిద్యాల యంలో జరుగుతున్న విద్య, పరిశోధన, విస్తరణ కార్యక్రమాల సమాచారాన్ని ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేసేందుకు ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులకు పంట సాగు ప్రతి దశలో సరైన సమయంలో శాస్త్రీయ సలహాలు అందిస్తేనే ఉత్పాదకత పెరిగి, నష్టాలు తగ్గుతాయని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చా రు. విశ్వవిద్యాలయం క్యాలెండర్, డైరీని మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు జి. శివనారాయణ, రిజిస్ట్రార్ ఎం.వి.రమణ, డీన్ ఆఫ్ అగ్రికల్చర్ చెరుకూరి శ్రీనివాసరావు, డీన్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ టెక్నాలజీ ఎ.మణి, డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ ఎ.వి. రమణ, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ రామచంద్రరావు, డీన్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ సాంబశివరావు, కంట్రోలర్ బి.వి.ఎస్.ప్రసాద్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ సంపత్, ఎస్టేట్ ఆఫీసర్ ఎల్.పి.రవి, యూనివర్సిటీ లైబ్రేరియన్ జి.కరుణ సాగర్ పాల్గొన్నారు.

చైతన్యరథం

# ఇతరుల క్రెడిట్ దొంగిలించడమే జగన్ క్రెడిట్

- ఐదేళ్ల కాలంలో ఏం చేశారో చర్చకు రావాలి
- రెవెన్యూలో వస్తున్న సమస్యలు ఆయన పాపమే
- దిగజారుడు రాజకీయాలకు కేరాఫ్ వైసీపీ
- మైనార్టీ మంత్రి ఫరూక్, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర



మంగళగిరి (చైతన్యరథం): దిగజారుడు రాజకీయాలకు, ఫేక్ ప్రచారాలకు చిరునామాగా వైసీపీ పార్టీ నిలిచిందని మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్ ధ్వజమెత్తారు. టీడీపీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. జగన్ ఐదేళ్ల కాలంలో ప్రజలకు ఏం చేశారని క్రెడిట్ చోరీ చేయడానికి అని ప్రశ్నించారు. ఇతరుల క్రెడిట్ దొంగిలించడమే జగన్‌కు ఉన్న ఏకైక క్రెడిట్ అని విమర్శించారు. ముందుగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ జగన్ చేపట్టిన దుశ్చర్య, అక్రమాలతో అనేక రెవెన్యూ సమస్యలు తలెత్తా యన్నారు. ప్రతి రెవెన్యూ సమస్య గత ప్రభుత్వంలో చోటు చేసుకు న్నదేన్నారు. "ఎకరా ఉంటే 80 సెంట్లు ఉంచడం.. 20 సెంట్లు కబ్జా చేయడం, 22 ఏ అనే సాకుతో కాజేయడం జరిగింది. దాదాపు 90 శాతం పిటిషన్లు ఇలాంటివే. పాస్ పుస్తకాలపై జగన్ తన ఫొటోలు వేసుకున్నారు. ఆ భూమి ఆయన జాగీరా? ఇలాంటి దుర్మార్గాలు అనేకం జరిగాయి. ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేయలేదు. పైగా క్రెడిట్ చోరీ అంటున్నారు. భోగాపురం ఆయన తెచ్చాడా? హంద్రీనీవాకు నీరు ఆయన తెచ్చాడా? జగన్ సొంత జిల్లా అయిన కడపలోనే జిల్లా అభివృద్ధికి ఏమీ చేయలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు కడప జిల్లాలో మైనార్టీల అభివృద్ధికి రూ.25 కోట్లు మంజూరు చేయించి కడపలో హజ్ హౌస్ ఏర్పాటు చేయడం జరిగింది. హజ్ హౌస్ కు ఇంకా రూ.12 కోట్లు ఇస్తే సరిపోతుంది. జగన్ ముఖ్యమంత్రిగా ఉండి సొంత జిల్లా, సొంత ప్రాంతంలో ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకుండా దాన్ని శిథిలావస్థకు చేర్చారు. రాయచోటిలో షాదీ ఖానాకు చంద్రబాబుతో మాట్లాడి నిధులు మంజూరు చేయించాను. జగన్ నోబుల్ ప్రైజ్ కావాలం టున్నాడు. ఏం చేశాడని నోబుల్ ప్రైజ్ ఇస్తారు. రాయలసీమకు నీరు తేలేదు. జగన్‌వి అన్నీ దుర్మార్గపు చర్యలే. అధికారంలోకి రాగానే రాత్రికి రాత్రి ప్రజా వేదికను కూల్చేశాడు. దీన్ని బట్టి అతని క్యారెక్టర్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. పరిశ్రమలు పారిపో యేలా చేశారు. రాయలసీమకు నీరు తేవాలనే కనీస బాధ్యతను విస్మరించారు. రాయలసీమలో కుప్పం వరకు నీరు తీసుకెళ్లిన ఘనత చంద్రబాబు నాయుడు గారిది. చంద్రబాబు హంద్రీనీవాకు నిధులు కేటాయించి పనులు చేయిస్తే జగన్ వచ్చి ఐదేళ్ల పాటు ఒక్క పని కూడా చేయలేదు. మళ్లీ చంద్రబాబు వచ్చి కుప్పంకు నీరిచ్చారు. పని చంద్రబాబు చేస్తే క్రెడిట్ జగన్ కావాలంటే ఎలా అవుతుంది? ఐదేళ్ల పాటు నాణ్యత లేని మద్యం సరఫరా చేసి అనే కమంది ప్రాణాలు తీశాడు. నంద్యాలలో నకిలీ మద్యం తయారు చేయించి సరఫరా చేశారు. జగన్ లాంటి వారికి క్రెడిట్ ఇస్తే దేశం, రాష్ట్రం పరిస్థితి ఏమిటి? ఐదేళ్ల కాలంలో గనులను దోపిడీ చేశారు. ఆయన తండ్రి ఓబులాపురం గనులను దోపిడీ చేశారు. 2018-19లో మంజూరైన పనులు మధ్యలో నిలబడిపోయాయి. ఇప్పుడు వాటిని కంప్లీట్ చేయాల్సి వస్తోంది. సొంతంగా నాకు క్రెడిట్ ఇవ్వండని ఇంతవరకు ఎవరూ అడగలేదు. చెరువులను నింపి వ్యవసాయానికి అందిస్తున్నాం. జగన్ రబీకి ఎప్పుడైనా నీరిచ్చారా? గుండ్రేవుల రిజర్వాయర్‌ని అటకెక్కించారు. మెగా డీఎస్సీతో 16 వేల టీచర్స్ ఉద్యోగాలు ఇచ్చాం. ఇసుక దోపిడీతో వేల కోట్లు దోచుకున్నారు. రైతులకు సంవత్సరానికి రూ.20 వేలు ఇస్తున్నాం. హైటెక్ సిటీ ఇవాళ ఆ స్థాయిలో ఉండడానికి కారణం చంద్రబాబు నాయుడు. మన దేశంలో సంక్షేమ పథకాలను పరి చయం చేసింది టీడీపీ ప్రభుత్వం. గుంటూరులో క్రిస్టియన్ భవనానికి రూ.20 కోట్లు ఖర్చు చేస్తున్నాం. జగన్ అసంపూర్తి గా ఉన్న భవనాన్ని పూర్తి చేయలేకపోయారు. కనీసం నిధులు కేటా యించలేదు. తెలుగు గంగ ప్రాజెక్టు కోసం ఎన్టీఆర్ పూర్తి చేశారని గుర్తుచేశారు.

**దిగజారుడు రాజకీయాలకు, ఫేక్ ప్రచారాలకు కేరాఫ్ వైసీపీ**

ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ దిగజారుడు రాజకీయాలకు, ఫేక్ ప్రచారాలకు చిరునామాగా వైసీపీ పార్టీ నిలిచిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏం చేసినా వైసీపీ పార్టీ తామే చేశామని.. క్రెడిట్ చోరీ చేస్తున్నారని విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఐదేళ్ల అరాచక పాలన, విధ్వంస పాలన చేసిన జగన్మోహన్‌రెడ్డికి ఏం క్రెడిట్ ఇవ్వాలని ప్రశ్నించా రు. రాజధాని లేని రాష్ట్రంగా ఏపీని మార్చినందుకు జగన్‌కు క్రెడిట్ ఇవ్వాలా? లేదా మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడినందుకు క్రెడిట్ ఇవ్వాలా? జే బ్రాండ్‌లతో లక్షల మంది ఆరోగ్యాలను పాడు చేసినందుకు క్రెడిట్ ఇవ్వాలా? పాస్ పుస్తకాలపై జగన్ ఫొటోలు ముద్రించుకున్నందుకు క్రెడిట్ ఇవ్వాలా? రాయలసీమకు జగన్ చేసిన నష్టానికి క్రెడిట్ ఇవ్వాలా? అని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో ఉన్న కంపెనీలు వెళ్లిపో యాయని.. సొంత జిల్లాలో స్టీల్ ప్లాంట్ నిర్మించుకోలేని అసమ ర్థుడు జగన్మోహం రెడ్డి అని విమర్శించారు. ఐదేళ్ల కాలంలో ఒక్క సాగునీటి ప్రాజెక్టును పూర్తి చేశారా అని ప్రశ్నించారు. "102 సాగునీటి ప్రాజెక్టులను రద్దు చేసినందుకు జగన్మోహన్‌రెడ్డికి క్రెడిట్ ఇవ్వాలా? టీడీపీ హయాంలో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పరికరాలు అందిస్తే వాటిని రద్దు చేశారు. తిరుమల లడ్డూలను కల్తీ చేశారు. పరకా మణిలో చోరీ చేశారు. సింహాచలం భూముల పేరుతో అశోక్ గజపతిరాజును వేధించారు. రాములోరి విగ్రహాలు ధ్వం సం చేశారు. దళితులపై దాడులు చేశారు. మైనార్టీ సంక్షేమానికి జగన్ ఏం చేశారో చెప్పే దమ్ము ఉందా? క్రిస్టియన్ భవనాలను పూర్తి చేయలేకపోయారు. విధ్వంసం అరాచకాలతో ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ చెడగొట్టినందుకు క్రెడిట్ ఇవ్వాలా? సాఫ్ట్‌వేర్ కంపెనీలు మొదలు డ్రాయర్ల కంపెనీలు వరకు తరిమికొట్టారు. టీడీపీ హయాంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం రిజర్వేషన్లు తీసు కొస్తే... జగన్ వాటిని తగ్గించారు. రాయలసీమ అభివృద్ధికి జగన్ ఏం చేశారో చెప్పాలి. దీనిపై చర్చకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. సొంత బాబాయ్ చంపిన హంతకులను రక్షిస్తునందుకు జగన్మోహన్‌రెడ్డికి క్రిడెట్ ఇవ్వాలా? ఆస్తి కోసం సొంత చెల్లి, అమ్మ ను ఇంటి నుంచి తరిమి వేసినందుకు క్రిడెట్ ఇవ్వాలా? నేడు కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు కృషితో పెట్టుబడులు వస్తుం టే క్రెడిట్ చోరీ అంటూ విష ప్రచారం చేస్తున్న జగన్‌రెడ్డిని నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరని హితవుపలికారు. సప్త సముద్రాల అవతల ఉన్న పనిష్‌మెంట్ ఇస్తానని బెదిరిస్తున్న జగన్మోహన్‌రెడ్డి, ఆ పార్టీని 2024లోనే ప్రజలు సప్త సముద్రాల అవతల పడేశారని అన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో నారా చంద్రబాబు, లోకేష్ కృషితో రాష్ట్రం అభివృద్ధి పథంవైపు పరుగులు పెడుతుందని పేర్కొన్నారు.

# ఇకపై ధాన్యం కొనుగోలు రోజే నగదు చెల్లింపు

**24 గంటల్లోపు 94 శాతం రైతులకు జమ - పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్**



విజయవాడ(చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రభుత్వం అత్యంత విజయవంతంగా నిర్వహిస్తోందని, ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ చివరి దశకు చేరుకున్నామని పౌర సరఫ రాల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడ కానూరు సివిల్ సప్లై భవన్‌లో ధాన్యం కొనుగోలు అంశంపై సివిల్ సప్లై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2025-2026 ఖరీఫ్ మాసంలో ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపుల్లో 94 శాతం నగదు 24 గంటల్లోపే రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరిగిందని తెలిపారు. ఇకపై ఉదయం ధాన్యం కొను గోలు జరిగితే అదే రోజు సాయంత్రం రైతు ఖాతాలో నగదు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిం చారు. తిరుపతి, నెల్లూరు, బాపట్ల, గుంటూరు తదితర జిల్లాల్లో ఇంకా ధాన్యం కొనుగోలు కొనసాగుతుందని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు ఎదురైన లోపాలను సమీక్షించి, రాబోయే రబీ సీజన్‌కు పూర్తిస్థాయిలో సిద్ధం కావాలని అధికారులకు సూచించా రు. త్వరలో తిరుపతిలో రబీ సీజన్‌కు సంబంధించి శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు.

క్షేత్రస్థాయిలో ఆరచవతీతీచస్కేలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించే విధంగా శిక్షణ ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. రైతులకు కనీస మద్దతు ధర అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కట్టుదిట్టంగా పనిచేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. తేమ శాతం, జీపీఎస్, ట్రాన్స్‌పోర్ట్‌కు సంబంధించిన సమస్యలను సమర్థవంతం గా అధిగమించామని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 6,83, 623 మంది రైతుల నుంచి 41.69 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిన మొత్తం విలువ చేసి, రూ.9,890 కోట్ల ఇందులో 24 గంటల్లో రూపాయలు 9800 కోట్ల రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరిగిందని మంత్రి వెల్లడించారు. క్షేత్రస్థా యిలో పర్యటనల సమయంలో రైతులకు అవసరమైన గన్ని బ్యాగులు, ట్రాన్స్‌పోర్ట్, స్టోరేజ్ సదుపాయాలు ఎలాంటి ఇబ్బందు లు లేకుండా ముందస్తు అంచనాలతో సిద్ధంగా ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై వీసీ, ఎండీ ఢిల్లీరావు, పౌరసరఫరాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# దళితులు, క్రైస్తవులు, మైనార్టీల సంక్షేమమే లక్ష్యం

**- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు**

**- క్రిస్టియన్ స్మశాన వాటిక పనులకు శంకుస్థాపన**



పాలకొల్లు (చైతన్యరథం): దళితులు, క్రైస్తవులు, మైనార్టీ వర్గాలకు సేవ చేయాలనే కోరిక నిరంతరం ఉంటుందని జల వనరుల శాఖ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులో 27వ వార్డులో కోటి 80 లక్షలతో క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ అభివృద్ధి పనులకు కూటమి నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ముందుగా 27వ వార్డు బద్దే వారి పేట లో పూలపల్లి ఛానల్‌పై రూ.30 లక్షలతో కల్వర్టు నిర్మాణ పను లకు, మరో కోటి 50 లక్షలతో క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ సుందరీకరణ, అభివృద్ధి పనులకు కూటమి నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామా నాయుడు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితంలో పుట్టుక, చని పోవడం వంటివి ఎంతో పవిత్రమైనవి అన్నారు. పుట్టినరోజును ఏ విధంగా వేడుక చేసుకుంటున్నామో, ఆఖరి మజిలీ స్మశా నానికి వెళ్లేటప్పుడు కూడా అదే విధంగా ఉండాలనే ఉద్దేశం తోనే క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్‌ను సుందరవనం గాను, అభి వృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చినట్లు చెప్పారు. 2014 లో ఎమ్మెల్యేగా పాలకొల్లులో హిందూ స్మశాన వాటికను ఎంతో సుందరీకరణగా తీర్చిదిద్దానని, ఆ తరువాత క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ చేద్దామనుకున్నా ప్రభుత్వం మారడంతో నిధులు తీసు కురాలేకపోయినట్లు చెప్పారు. నేడు కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి చేసేందుకు అవకాశం వచ్చిందని తెలిపారు. అవస రమైతే మరిన్ని నిధులు ఇస్తానని హామీ ఇచ్చారు. దళితులు, క్రైస్తవులు, మైనార్టీల సంక్షేమమే ప్రధాన అజెండాగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ.180 కోట్లతో పాలకొల్లు నియోజకవర్గంలో ఎస్సీ ప్రాంతాల అభివృద్ధికి వెచ్చించగా గత వైసీపీ ప్రభుత్వంలో నిధులను పక్కదారికి మళ్ళించారన్నారు. పాలకొల్లులో ముస్లిం షాది ఖానా, రూ.3 కోట్లతో గౌడ శెట్టిబలిజ కళ్యాణ మండపం, రూ.75 లక్షలతో అంబేద్కర్ కమ్యూనిటీ హాళ్లలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని, నాయకు డిని ఆశీర్వదించాలని కోరారు. పాస్టర్ సనమండ ఎబినేజర్ మాట్లాడుతూ క్రిస్టియన్

చైతన్యరథం

# రాష్ట్రంలో ఖనిజాన్వేషణకు 'డెస్క్ టాప్ స్టడీ'

- మెరిట్ వనరుల నుంచి నిధులు కేటాయింపు
- పూర్తిస్థాయి సీఈవో నియామకానికి చర్యలు
- సాంకేతిక నైపుణ్యం, జియాలజిస్టుల బలోపేతం
- అన్వేషణ సంస్థల ఎంప్యానల్‌మెంట్ ఎంపిక
- ఎంఎస్‌టీసీ ప్లాట్‌ఫారమ్‌లో ఖనిజ బ్లాకుల వేలం
- ఖనిజాన్వేషణ, రీసెర్చ్ ఇన్నోవేషన్ ట్రస్ట్‌లో నిర్ణయం
- వివరాలు వెల్లడించిన మంత్రి కొల్లు రవీంద్ర



అమరావతి(చైతన్యరథం): సచివాలయంలో మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో ఖనిజాన్వేషణ, రీసెర్చ్ ఇన్నోవేషన్ ట్రస్ట్ పాలక మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖనిజాలు లభ్యమయ్యే ప్రాంతాలను శాస్త్రీయంగా గుర్తించడానికి 'డెస్క్ టాప్ స్టడీ' చేప ట్టాలని, దీనికి మెరిట్ వనరుల నుంచి నిధులు కేటాయించాలని నిర్ణయించారు. దీని ద్వారా చట్టబద్ధమైన అనుమతులు కలిగిన వేలానికి సిద్ధంగా ఉన్న ఖనిజ బ్లాకులను సిద్ధం చేస్తారు. సంస్థాగత సంస్కరణల్లో భాగంగా మెరిట్ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించడానికి, అన్వేషణ కార్యక్రమాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయడానికి ఒక పూర్తిస్థాయి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)ను నియమించాలని నిర్ణయించారు. సాంకేతిక నైపుణ్యం, జియాలజిస్టుల బలోపేతానికి చర్యలు చేపట్టేందుకు నిర్ణయించిం ది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఖనిజ అన్వేషణను నిర్వహించడానికి జియాలజిస్టులు, సాంకేతిక నిపుణులను నియమిం చుకోవడానికి, అలాగే 'రిమోట్ సెన్సింగ్' నైపుణ్యాన్ని అందుబా టులోకి తెచ్చుకోవడానికి పాలక మండలి ఆమోదం తెలిపింది. అన్వేషణ సంస్థల ఎంప్యానల్‌మెంట్ ఎంపికకు నిర్ణయించింది. అన్వేషణ పనులను వేగంగా చేపట్టేందుకు కనీసం ఐదు అర్హత కలిగిన జాతీయ ప్రైవేట్ అన్వేషణ సంస్థలను (ఎన్‌పీఈఏఎస్) ఐదేళ్ల కాలానికి ఎంపిక చేయాలని నిర్ణయించారు. పారదర్శకతను పెంచడం, ఎక్కువ మంది పాల్గొనేలా చూడటం కోసం ప్రధాన ఖనిజ బ్లాకుల వేలాన్ని ఎంఎస్‌టీసీ ప్లాట్‌ఫారమ్ ద్వారా నిర్వహించాలని నిర్ణయించారు. గ్రీన్-ఛానల్ ఖర్చుల ద్వారా స్వయం ప్రతిపత్తికి నిర్ణయించారు. సమయానుకూలంగా చేపట్టాల్సిన అన్వే షణ పనులకు నిధుల వినియోగంలో జాప్యం లేకుండా 'గ్రీన్-ఛానల్' పద్ధతిలో ఖర్చు చేసేందుకు ఆమోదం తెలిపారు. ఈ నిర్ణయాలు రాష్ట్రంలో ఖనిజాల గుర్తింపును గణనీయంగా వేగ వంతం చేస్తాయని, వేలం ప్రక్రియను మెరుగుపరుస్తాయని కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. రాష్ట్ర ఆదాయం పెరగడమే కాకుండా శాస్త్రీయ, పారదర్శక ఖనిజాన్వేషణలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గనులు, భూగర్భ వనరుల ముఖ్యకార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా, ఇతర మైనింగ్ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో క్రీడలకు మరింత ప్రోత్సాహం

- సీఎం చంద్రబాబు, నారా లోకేష్ ప్రాధాన్యం
- బాలికల జాతీయ కబడ్డీ పోటీలు హర్షణీయం
- కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్



గుడివాడ(చైతన్యరథం): కృష్ణా జిల్లా గుడివాడలో 69వ నేషనల్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-14 గర్ల్స్ కబడ్డీ ఛాంపి యన్‌షిప్ విజయవంతంగా జరుగుతుండటం జిల్లా ప్రజలకు గర్వకారణమని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. అలాగే గత ప్రభుత్వంలో గత ముఖ్యమంత్రి పబ్జి ఆడుకోవడమే సరిపోయిందని, ఇక్కడ మాజీ ఎమ్మెల్యే క్రీడలకు బదులు క్యాసి నో ను తీసుకొచ్చారని ఎద్దేవా చేశారు. జాతీయ స్థాయి క్రీడా పోటీల కు గుడివాడ వేదిక కావడం ద్వారా కృష్ణా జిల్లా ప్రతిష్ఠ దేశ వ్యాప్తంగా మరింత పెరిగిందన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి వచ్చిన బాలికా క్రీడాకారిణులకు స్వాగతం తెలిపారు. నేషనల్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఛాంపియన్‌షిప్ దేశ క్రీడా భవిష్యత్తుకు బలమైన పునాదిగా మారుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన బాలికలకు ఇలాంటి అవకాశాలు వారి జీవిత దిశను మార్చే శక్తిని ఇస్తాయని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి నాయకత్వంతోనే ఇలాంటి జాతీయ స్థాయి క్రీడా పోటీలు రాష్ట్రంలో సాధ్యమవుతున్నాయని చెప్పారు. ఈ పోటీలను విజయవం తంగా నిర్వహిస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు, కోచ్‌లు, నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, శాప్ చైర్మన్ రవినాయుడు, సెక్రటరీ భాను ప్రకాష్, గిడ్డంగుల చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్ చార్జి చురగడ్డ శ్రీకాంత్, ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాస్, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ రవి, గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి, వివిధ రాష్ట్రాల క్రీడాకారులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జవాన్ భూమిని కబ్జా చేసిన వైసీపీ నేత

- రీ సర్వేలో మత్స్యకారుల భూములు మార్చేశారు
- గత ప్రభుత్వంలో 22ఏలో అక్రమాలు
- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితుల ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన మంత్రి ఫరూక్, బీద రవిచంద్ర





మంగళగిరి(చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల భూమి హక్కులను కాపాడేందుకు నిరం తరం కృషి చేస్తోంది. గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన భూకబ్జాలు, అక్రమ కేటాయింపులు, 22ఏ జాబితాలో తప్పుడు చేర్పులు ప్రజల ను తీవ్రంగా ఇబ్బంది పెట్టాయి. ఈ అన్యాయాలకు గతంలో జవాన్లు, మత్స్యకారులు, సామాన్య రైతులు బాధితులయ్యారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం బాధితులు ప్రజా వినతుల కార్యక్రమంలో తమకు జరిగిన అన్యాయంపై గోడు వెళ్లబోసుకున్నారు.

**జవాన్ ఫిర్యాదు**

అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలం, రెడ్డిపల్లి గ్రామంకి చెందిన సీఆర్‌పీఎఫ్ జవాన్ బాలా రవి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ తండ్రికి 1983లో ప్రభుత్వం కేటా యించిన సర్వే నెం.216/2 భూమిని గౌని బొమ్మన్న అక్రమంగా కబ్జా చేశాడని ఫిర్యాదు చేశారు. గ్రామంలో ఇలాంటి అనేక అక్రమ కబ్జాలు జరుగుతున్నాయని, కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు.

**భూమి తీసుకున్నారు..డబ్బు చెల్లించలేదు**

గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలం కొర్నెపాడు గ్రామానికి చెందిన కల్లూరి కోటేశ్వరమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ గత వైసీపీ ప్రభుత్వం జగనన్న కాలనీ పేరుతో 1.09 సెంట్ల భూమిని రూ.50,14,000కు కొనుగోలు చేసిందని, డబ్బులు చెల్లించకుండా ఇబ్బంది పెడుతున్నారని ఫిర్యాదు చేశారు. ప్రస్తుత వాల్యుయేషన్ ప్రకారం నగదు చెల్లించాలని లేదా భూమిని తిరిగి ఇవ్వాలని కోరారు.

**మరొకరి పేరుతో భూమి ఆన్‌లైన్**

కడప జిల్లా ప్రొద్దుటూరు మండలం చౌదూరు గ్రామానికి చెందిన బి.వెంకట సుబ్బయ్య గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. పూర్వీకుల నుంచి వచ్చిన సర్వే నెం.138లోని 7.17 సెంట్ల భూమిని సర్వే నెం.312గా మార్చి 7 మంది పేర్లపై అక్రమంగా రికార్డు చేశారని ఫిర్యాదు చేశారు. భూమిని తమ కుటుంబానికి తిరిగి కేటాయించాలని కోరారు. ప్రకాశం జిల్లా కందుకూరు మండలం పలుకూరు గ్రామానికి చెందిన సి.హెచ్. శివనారాయణ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ తన తండ్రి పేరుపై ఉన్న భూమిని కోటేశ్వరరావు అక్రమంగా కబ్జా చేశాడని ఫిర్యాదు చేశారు.

**మత్స్యకారుల ఫిర్యాదు**

నెల్లూరు జిల్లా దగదర్తి మండలం, నారాయణపురం గ్రామంకి చెందిన ఆవుల సుబ్రమణ్యం గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. గత టీడీపీ ప్రభుత్వం మత్స్యకారులకు కేటాయించిన 150 ఎకరాలను వైసీపీ హయాంలో రీ సర్వే పేరుతో 85 ఎకరాలను అటవీ భూమిగా, 65 ఎకరాలను రైతుల భూమిగా మార్చారని ఫిర్యాదు చేశారు. మత్స్యకారులకు తిరిగి కేటాయించాలని కోరా రు. మరో ఫిర్యాదులో కృష్ణా జిల్లా మోపిదేవి మండలం మేళ్ళ మర్రు గ్రామానికి చెందిన ఎల్.శ్రీనివాసరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ తన తండ్రి లక్ష్మీపురం కోటయ్యకు కేటాయించిన డి పట్టా భూమిని గత ప్రభుత్వం రీసర్వే పేరుతో 22ఏలో చేర్చిం దని, 22ఏ నుంచి తొలగించాలని కోరారు.

# బీసీలంటే వైసీపీ నాయకులకు గిట్టదు... మండిపడ్డ టీడీపీ నేతలు

కొత్తవలస (చైతన్యరథం): వైసీపీ నేతలకు బీసీలు అంటే గిట్టదని రాష్ట్ర దాసరి కార్పొరేషన్ చైర్మన్ పీవీ రత్నాజీ పేర్కొన్నారు. కొత్తవలసలోని టీడీపీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అంచలంచెలుగా ఎదిగి గుర్తింపు తెచ్చుకుంటున్న బీసీ నేతలను అణచివేయడమే లక్ష్యంగా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. సంక్రాంతి పండుగను రాష్ట్ర ప్రజలంతా ఆనందోత్సాహాలల మధ్య నిర్వహించుకుంటుంటే.. వైసీపీ మాత్రం ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేందుకు హత్యా రాజకీయాలకు పాల్పడుతుందని మండిపడ్డారు. తుని నియోజకవర్గం కోటనందూరు మండలం అల్లిపూడి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు, బీసీ నేత లాలం బంగారయ్యను వైసీపీ నాయకులు అతికిరాతకంగా హతమార్చడమే ఇందుకు నిదర్శనమన్నారు. హత్యా రాజకీయాలకు పాల్పడుతున్న వైసీపీ నేతలపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని, తప్పు చేసిన ఎవరినీ విడిచిపెట్టదని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు కోళ్ల వెంకటరమణ, విశాఖపట్నం పార్లమెంటు ఉపాధ్యక్షుడు లెంక శ్రీను, రాష్ట్ర అయ్యరక సాధికార సమితి కన్వీనర్ బి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుజాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి : స్పీకర్ అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం (చైతన్యరథం): తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని దేశవ్యాప్తంగా నిలబెట్టిన దివంగత నేత, మాజీ సీఎం ఎన్టీఆర్కు కేంద్ర ప్రభుత్వం 'భారత రత్న' పురస్కారాన్ని ప్రకటించి గౌరవించాల్సిన అవసరం ఉందని ఏపీ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అభిప్రాయపడ్డారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతిని పురస్కరించుకుని సౌదీ అరేబియా, బహ్రెయిన్, కువైట్ దేశాల్లో నివసిస్తున్న ప్రవాస తెలుగు వారి ఆహ్వానం మేరకు ఏర్పాటు చేసిన జూమ్ కాన్ఫరెన్స్ ఆయన మాట్లాడారు. ఎన్టీఆర్ నటుడిగానే కాకుండా, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసిన దూరదృష్టి గల నేతగా చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. పేద ప్రజల కోసం ఎన్టీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, తీసుకున్న సంచలన నిర్ణయాలతో తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఆయన సేవలు అమోఘమని, భవిష్యత్ తరాలకు ఆదర్శనీయమన్నారు. మే 8వ తేదీన బహ్రెయిన్ లో వైభవంగా నిర్వహించనున్న శ్రీనివాస కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాల్సిందిగా నిర్వాహకులు అయ్యన్నను కోరారు. ఈ అంతర్జాల సమావేశంలో బహ్రెయిన్ నుంచి రఘునాథ్, హరిబాబు, కువైట్ నుంచి వెంకట్ కోడూరి, సౌదీ అరేబియా నుంచి వరప్రసాద్, ఉమా మహేశ్వరరావు తదితర ప్రవాస భారతీయులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్



పాతపట్నం (చైతన్యరథం): నియోజకవర్గం హిరమండలానికి చెందిన పలువురు కుటుంబ సభ్యులు అనారోగ్యంతో బాధపడుతూ స్థానిక నాయకుల ద్వారా స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు దృష్టికి తీసుకురాగా వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు సిఫారసు చేసి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆ కుటుంబాలకు రూ.4,66,699ల ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకునే ఆర్థికస్థోమత లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్న ప్రభుత్వం ఈ ఎన్డీఏ ప్రభుత్వం అని తెలియజేశారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎంఆర్ఎఫ్ నిధులు అందిస్తున్నారు. అలాగే ఈ నియోజకవర్గంలో గత పాలకులు ఏరోజైనా సీఎం సహాయనిది కోసం ఒక్క దరఖాస్తు అయిన చేయలేదని నియోజకవర్గ ప్రజలకు గుర్తు చేశారు.

# అగ్ని ప్రమాద బాధితులకు అండగా నిలిచిన టీడీపీ నేత



రంపచోడవరం (చైతన్యరథం): కూనవరం మండలంలోని చిన్నార్కూర్ పంచాయితీ పరిధిలో రేపాక గ్రామంలో మడకం బొజ్జి, నాగమణి దంపతులకు చెందిన ఇల్లు ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఇంట్లో నిల్వ ఉంచిన 10.కింటాల్ బియ్యంతో పాటుగా బంగారు ఆభరణాలు, బట్టలు, నిత్యావసర వస్తువులు కాలి బూడిదయ్యాయి. కట్టుబట్టలతో నిలువనీడ లేకుండా ఆ కుటుంబం రోడ్డున పడింది. ఈ విషయాన్ని తెలుసుకున్న జే.కె.సి ట్రస్ట్ చైర్మన్ తెలుగుదేశం నాయకులు మొహమ్మద్ జమాలఖాన్కు సోమవారం బాధిత కుటుంబాన్ని సందర్శించి ఇంటి నిర్మాణానికి కావాల్సిన రేకులు, ఇనుప పైపులు, 30కేజీల బియ్యం, రగ్గులు, బట్టలు అందజేశారు. అగ్ని ప్రమాద బాధితులకు తాము అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కూనవరం మండల అధ్యక్షులు యడవల్లి భాస్కర్, మాజీ ఎంపీటీసీ. పొడియం అప్పారావు.పారె సోమయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలుగుజాతి గర్వించదగ్గ మహాకవి వేమన

విజయనగరం (చైతన్యరథం): వేమన బోధనలు సమాజానికి మార్గదర్శకాలని కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం యోగి వేమన జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్లో జరిగిన కార్యక్రమంలో యోగి వేమన చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో మూఢనమ్మకాలను ఖండిస్తూ, సమానత్వం, నైతికత, మానవ విలువలను తన పద్యాల ద్వారా ప్రజలకు అందించిన మహనీయుడు యోగి వేమన అని పేర్కొన్నారు. సత్యం, ధర్మం, ఆచరణాత్మక జీవన విధానమే వేమన బోధనల సారమని, యువత ఆయన సందేశాలను జీవితంలో అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. తెలుగు జాతి గర్వించదగ్గ మహాకవి అని కొనియాడారు. సంయుక్త కలెక్టర్ సేదు మాధవన్, డీఆర్వో ఈ. మురళీ, సెట్విజ్ సీఈవో వి. విశ్వేశ్వర రావు, అధికారులు పాల్గొని నివాళు లర్పించారు.

# ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు గోడపత్రికలను ప్రారంభించిన ప్రభుత్వ విప్



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో పార్టీ క్యాంప్ కార్యాలయం వద్ద సోమవారం నాడు ఉచిత పశువైద్య ఆరోగ్య శిబిరాలు గోడపత్రికలను ప్రభుత్వం విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈనెల 19 తేదీ నుండి 31వ తేదీ వరకు జరిగే ఉచిత పశు వైద్య శిబిరాలను పాడి రైతుల కోసం ఈ కూటమి ప్రభుత్వం మీ గ్రామాల్లో చేపట్టడం జరుగుతుంది అందులో భాగంగా పశువులకు ఉచితంగా పశు వైద్య చికిత్సలు, గర్భ కోశ వ్యాధులకు చికిత్స, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందులు పంపిణీ, పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, శాస్త్రీయ యాజమాన్యాల అవగాహనపై సదస్సులు, లింగ నిర్ధారణ వీర్య నాళికల పంపిణీ మరియు పశు బీమా పథకము ఇలాంటి ఉచిత వైద్య సేవలను పాడి రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో గుమ్మలక్ష్మీ పురం మరియు కురుపాం పశు వైద్యులు పి. లక్ష్మణరావు, కె.శైలజ మరియు పశుసంరక్షక సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యాటక అభివృద్ధికి రుణాలు ఇప్పించండి

● కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ల సమీక్ష సమావేశంలో డిసిసిబి చైర్మన్ కోరిన టీడీపీ పాడేరు ఇన్‌ఛార్జ్ గిడ్డి ఈశ్వరి



పాడేరు (చైతన్యరథం): డివిజన్ పూర్తిగా పర్యాటక సంబంధిత ప్రాంతమని ఇక్కడ పర్యాటక అభివృద్ధి కోసం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు రుణాలు అందిస్తే ఆదివాసి రైతులకు మరింత మేలు చేసిన వాళ్ళు అవుతారని తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి పేర్కొన్నారు. పాడేరులోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కార్యాలయంలో సోమవారం పాడేరు డివిజన్ 11 మండలాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లు, కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉమ్మడి విశాఖ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కోన తాతారావు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఈశ్వరి మాట్లాడుతూ... ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కేవలం రైతులకు మాత్రమే రుణాలు ఇస్తాయని, రైతులు మాత్రమే ఇక్కడ ఖాతాదారులుగా ఉంటారని భ్రమలు ప్రజల్లో ఉన్నాయని వాటిని తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. రైతులతో పాటు సాధారణ ప్రజలకు కూడా ఇందులో ఖాతాలు తెరుచుకునే అవకాశం ఉందని విషయంపై అవగాహన కల్పించాలని అన్నారు. చాలామందికి దీనిపై అవగాహన లేకే డిసిసిబిలో ఖాతాదారుల సంఖ్య తక్కువగా ఉంటుందన్నారు. గిరిజన ప్రాంతంలో డీకేటి పట్టా, ఆర్ఒఎఫ్ఆర్ పట్టా భూములకు కూడా రుణాలు ఇస్తుందన్న విషయంపై రైతులకు తెలియజేయాలన్నారు. చాలాచోట్ల రీ సర్వే అయ్యి రాజముద్ర ఉన్న పాస్ పుస్తకాలు ఉంటేనే కొత్త లోన్లు మంజూరు చేస్తారనే విషయం విస్తృతంగా ప్రచారం జరుగుతుందని ఇది నిజం కాదనే దానిపై పిఏసిఎస్ చైర్మన్లు, కార్యదర్శులు, ఇతర సిబ్బంది విస్తృత స్థాయిలో ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. లోన్ తీసుకున్న ప్రతి గిరిజనులు కచ్చితంగా తిరిగి చెల్లిస్తారని అయితే పర్యాటకంపై ఎక్కువ రుణాలు ఇస్తే రైతులకు ఆదాయం పెరుగుతుందని రుణాలు చెల్లించేందుకు కూడా వెసులుబాటు ఉంటుందన్నారు. ప్రజలతో ప్రజాప్రతినిధులకే ఎక్కువ సత్సంబంధాలు ఉంటాయని అందువల్లనే డిసిసిబికి రాజకీయ ప్రతినిధులను చైర్మన్లుగా ప్రభుత్వం నియమిస్తుందన్నారు. మిగతా బ్యాంకుల మాదిరి కేవలం వ్యాపారం మాత్రమే కాకుండా రైతు ప్రయోజనాల కోసం పనిచేసే ఏకైక బ్యాంకు ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకులన్నారు.

# తీర్థాల వల్ల ప్రజల్లో ఐక్యత పెరుగుతుంది : ఎమ్మెల్యే కోళ్ల

కొత్తవలస (చైతన్యరథం): గ్రామదేవతల తీర్థాలు సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందిస్తాయని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. ప్రజల్లో భక్తి భావం, ఐక్యత పెంపొందుతాయని పేర్కొన్నారు. కొత్తవలస మండలం దత్తి గ్రామంలో మరిడిమాంబ తీర్థం సందర్భంగా సోమవారం గ్రామదేవతను ఎమ్మెల్యే దర్శించుకుని పూజించారు. ఈ సందర్భంగా దత్తిలో క్రికెట్, దన్నిన పేటలో వాలీబాల్ పోటీలను ఆమె ప్రారంభించారు. యువత చెడుతోవ పట్టకుండా ఇటువంటి క్రీడా పోటీలు నిర్వహించడాన్ని అభినందించారు. క్రీడా స్ఫూర్తితో మెలగాలని సూచించారు. ఈ ప్రాంత అభివృద్ధికి తన ప్రయత్నాలు నిరంతరం కొనసాగుతాయని తెలియజేశారు. అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించామని దోచుకోవడమే లక్ష్యంగా సాగిన వైసీపీ నాయకులు అభివృద్ధిని ఏమాత్రం చేపట్టలేదన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.

# దళితులు, క్రైస్తవులకు నిరంతరం సేవ చేయాలన్నదే నా తపన

● పాలకొల్లులో కోటి 80 లక్షలతో క్రిస్టియన్ స్మశాన వాటిక అభివృద్ధి పనులకు మంత్రి నిమ్మల రామానాయుడు శంకుస్థాపన



పాలకొల్లు (చైతన్యరథం): దళితులు, క్రైస్తవులు, మైనార్టీ వర్గాలకు సేవ చేయాలనే కోరిక నిరంతరం ఉంటుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులో 27వ వార్డులో కోటి 80 లక్షలతో క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ అభివృద్ధి పనులకు కూటమి నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ముందుగా 27వ వార్డు బద్దే వారి పేటలో పూలపల్లి ఛానల్‌పై రూ.30 లక్షలతో కల్వర్టు నిర్మాణ పనులకు, మరో కోటి 50 లక్షలతో క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ సుందరీకరణ, అభివృద్ధి పనులకు కూటమి నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ... ప్రతి వ్యక్తి జీవితంలో పుట్టుక, చనిపోవడం వంటివి ఎంతో పవిత్రమైనవి అన్నారు. పుట్టినరోజును ఏ విధంగా వేడుక చేసుకుంటున్నామో, ఆఖరి మజిలీ స్మశానానికి వెళ్లేటప్పుడు కూడా అదే విధంగా ఉండాలనే ఉద్దేశంతోనే క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్‌ను సుందర వనం గాను, అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చానన్నారు. 2014లో ఎమ్మెల్యేగా పాలకొల్లులో హిందూ స్మశాన వాటికను ఎంతో సుందరీ కరణగా తీర్చిదిద్దానని, ఆ తరువాత క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ చేద్దామనుకున్నా ప్రభుత్వం మారడంతో నిధులు తీసుకురాలేకపోయాను అన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి చేసేందుకు అవకాశం వచ్చింది అన్నారు. అవసరమైతే మరిన్ని నిధులు ఇస్తానని మంత్రి రామానాయుడు హామీ ఇచ్చారు. దళితులు, క్రైస్తవులు, మైనార్టీల సంక్షేమమే ప్రధాన అజెండాగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పాలకొల్లు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే ముందంజలోకి తీసుకెళ్లాలని అహర్నిశలు కృషి చేస్తున్నట్లు చెప్పారు. టీడీపీ ప్రభుత్వంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 180 కోట్లతో పాలకొల్లు నియోజకవర్గంలో ఎస్సీ ప్రాంతాల అభివృద్ధికి వెచ్చించగా గత వైసిపి ప్రభుత్వంలో నిధులను పక్కదారికి మళ్లించారన్నారు. పాలకొల్లులో ముస్లిం షాది ఖానా, మూడు కోట్లతో గౌడ శెట్టిబలిజ కళ్యాణమండపం, 75 లక్షలతో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌లలో అబద్ధ పనులు జరుగుతున్నాయి అన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని, నాయకుడిని ఆశీర్వదించాలని మంత్రి రామానాయుడు కోరారు.

# ప్రజారోగ్యానికి భరోసాగా సీఎం రిలీఫ్‌ఫండ్

● పేద, మధ్యతరగతి వర్గాలకు ఆర్థిక చేయూత : ఎమ్మెల్యే బండారు



కొత్తపేట (చైతన్యరథం): ప్రజారోగ్యానికి భరోసాగా సీఎం రిలీఫ్ ఫండ్ నిలుస్తుందని, సీఎం రిలీఫ్ ఫండ్ తో పేద,మధ్యతరగతి వర్గాలకు చెందిన రోగులకు ఆర్థికంగా చేయూత లభిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. వాడపాలెం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద జరిగిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైసీపీ హయాంలో సీఎం రిలీఫ్ ఫండ్ అనేది పేదలకు అందని ద్రాక్షగా ఉండేదన్నారు. తమకు కావలసినవారికి మాత్రమే రిలీఫ్ ఫండ్ అందజేసేవారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలందరికీ మేలు జరుగుతుందన్నారు. అటు ఎన్టీఆర్ ఆరోగ్య సేవ, ఇటు ఇన్సూరెన్స్ కవర్ కాని రోగులకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆత్రేయపురం మండలానికి చెందిన ముగ్గురికి(రెండు చెక్కులు, ఒక ఎల్వోసీ) రూ.97,339లు, రావులపాలెం మండలానికి చెందిన ఇద్దరికి రూ.2,21,845లు, కొత్తపేట మండలానికి చెందిన 4గురికి రూ.2,73,168లు, ఆలమూరు మండలానికి చెందిన 8మందికి(6 చెక్కులు, 2 ఎల్వోసీలు) రూ.12,25,559లు, మొత్తం 17 మందికి రూ.18,17,911లు విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు.

# ఉపాధిహామీ కూలీల ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ

అమరావతి (చైతన్యరథం): ఉపాధి హామీ కూలీలకు మరో సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే ఉపాధి హామీ కూలీల ఫిర్యాదుల నమోదు, పరిష్కారం కోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులోకి తెచ్చారు. 18002001001 నంబరుతో టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులోకి తెచ్చింది. ఈ టోల్ ఫ్రీ నంబర్ ఉపయోగించుకుని ఉపాధి కూలీలు ఏవైనా ఫిర్యాదులు ఉంటే చేయవచ్చని.. అధికారులు వాటిని నమోదుచేసుకుని ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేస్తారని ద్వామా అధికారులు చెప్తున్నారు.

# ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది

● నిడదవోలులో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి కందుల దుర్గేష్



నిడదవోలు (చైతన్యరథం): పేదల సంక్షేమమే ధ్యేయంగా, ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సోమవారం నిడదవోలు క్యాంపు కార్యాలయంలో నిడదవోలు నియోజకవర్గంలో 35 మంది బాధితులకు రూ.22,07,999 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాలు పంపిణీ చేశారు. సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం అని, ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇప్పటివరకు నిడదవోలు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 591 మందికి రూ.4,31,25,824 మేర లబ్ధి చేకూర్చామని వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... హెల్దీ, వెల్దీ, హ్యాపీ స్టేట్‌గా ఏపీ ఉండాలనేదే సీఎం చంద్రబాబు ఆలోచన అని. ఈ క్రమంలోనే ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ ఆరోగ్యాంధ్రప్రదేశ్‌కు బాటలు వేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ పాలన నడుస్తోందన్నారు. అద్భుత ప్రగతి దిశగా ఏపీ అడుగులు వేస్తోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చి.. తద్వారా కోట్లాది మంది ప్రజలకు లబ్ధి చేకూర్చామన్నారు. పర్యాటకం, ఐటీ తదితర రంగాల్లో విశేష పెట్టుబడులు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. పేద ప్రజలకు ఆరోగ్యవంతమైన జీవితం కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఇప్పటికే రూపొందించుకున్న చక్కటి ప్రణాళికతో నిడదవోలు నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. ఏడాదిన్నర కాలంలో అన్ని వర్గాలకు ఉపయోగపడేలా కార్యక్రమాలు చేపట్టామన్నారు. మంత్రి కందుల దుర్గేష్ సోమవారం నిడదవోలు నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేపట్టారు. నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను, ముఖ్యంగా రహదారి నిర్మాణాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా తాళ్లపాలెం గ్రామంలో పర్యటించి సింగవరం నుంచి నందమూరు వరకు నాబార్డు నిధులతో చేపట్టిన 2.5 కి.మీ. రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వం రహదారుల నిర్వహణను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల కష్టాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో రహదారుల నిర్మాణాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా మరో రూ.28 కోట్ల నిధులతో కొత్త రోడ్లకు అనుమతులు మంజూరయ్యాయని వీటి పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. నిడదవోలు నియోజకవర్గాన్ని 'గుంతలు లేని రహదారులు' ప్రాంతంగా మార్చడమే తమ లక్ష్యమని మంత్రి దుర్గేష్ చెప్పారు.

# నగరంలో వేగంగా అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): నగరంలో అభివృద్ధి పనుల పురోగతి వేగంగా జరుగుతోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 50వ డివిజన్ గ్లో గార్డెన్ వద్ద ఆ పరిసర ప్రాంతాల అభివృద్ధి కోసం స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్... రూ. 1,60,00,000తో శ్రీకారం చుట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పనుల్లో సుమారు 855 రన్నింగ్ మీటర్ల సీసీ రోడ్, 300 రన్నింగ్ మీటర్ల బిటి రోడ్, అలాగే 265 రన్నింగ్ మీటర్ల 300 మి.మీ. మరియు 450 మి.మీ. సైజు సీసీ డ్రైనేజీలు ఉన్నాయన్నారు. రూ.1,60,00,000తో ఈ పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ రోడ్డు చాలా ప్రధానమైనదని, గత పాలకులు చౌడేశ్వరినగర్ దగ్గర కల్వర్టుకు హై ఫ్లో నీటిని చిన్న డ్రైన్‌లకు కనెక్ట్ చేసి వదిలేశారని, దీంతో ప్రజలకు సమస్యలు తలెత్తాయని గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ విధానాన్ని వ్యతిరేకించిన కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మేజర్ డ్రైన్ నిర్మాణం చేసి, గ్లో గార్డెన్ పార్క్ వద్ద కనెక్టింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ డివిజన్లో రూ.1,10,00,000తో అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరిగిందని, ఇప్పుడు భాస్కర్ నగర్‌లో రూ..2,22,00,000తో మరో రూ.65,00,000 పనులు ప్రారంభం కానున్నాయన్నారు. మొత్తంగా రూ.3,33,00,000 కోట్లతో డివిజన్‌లో అభివృద్ధి పనులు చేయడం జరుగుతోందన్నారు. గ్లో గార్డెన్ పక్కన, చౌడేశ్వర్ నగర్లో రెండు మేజర్ పార్కులు కూడా అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. ఆరోగ్యకరమైన రాజమహేంద్రవరం కోసం పార్కులు అవసరమని, గ్రీనరీ పెంచి పొల్యూషన్ తగ్గించడం ద్వారా ఆక్సిజన్ లెవెల్స్‌ను మెరుగుపరుస్తామని అన్నారు. ప్రజలు 2014, 2019, 2024 ఎన్నికల్లో ఆశీర్వదించారని గుర్తు చేశారు. ఇన్నర్ రోడ్లు, డ్రైనేజ్‌లపై ప్రాధాన్యత ఇస్తూ, నిధులను సద్వినియోగం చేస్తున్నామని చెప్పారు.

# వినుకొండ బస్టాండ్‌లో తోపులాట... ఐదుగురికి తీవ్ర గాయాలు



వినుకొండ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా వినుకొండ ఆర్టీసీ బస్టాండ్‌లో తోపులాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఇందుకు సంబంధించిన సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని గాయపడినవారిని ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. సంక్రాంతి పండుగ సెలవులు ముగియడంతో పండుగకు సొంతూళ్లకు వచ్చిన జనాలు తిరుగుపయమయ్యారు. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్‌లోని చాలా బస్టాండ్‌లలో సాధారణం కంటే ప్రయాణికుల రద్దీ కనిపిస్తుంది. తాము వెళ్లాల్సిన చోటుకు త్వరగా చేరుకోవాలని ప్రయాణికులు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే క్యూ పద్ధతి లేకుండా ఒకేసారి బస్టాండ్‌లోకి బస్సులు రాగానే ఒకేసారి ఎక్కేందుకు ఎగబడుతున్నారు. అయితే ఈ రద్దీ వేళ వినుకొండ బస్టాండ్‌లో ప్రయాణికుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. వినుకొండ బస్టాండ్ నుంచి విజయవాడ వెళ్లే ఆర్టీసీ అద్దె బస్సు ఎక్కేందుకు ప్రయాణికులు ఒక్కసారిగా ఎగబడ్డారు. బస్సు గ్యారేజీలో నుంచి గేటు దాటి బయటకు వస్తుండగా ప్రయాణికులు ఎదురెళ్లి ఎక్కబోయారు. దీంతో తోపులాట పరిస్థితి నెలకొంది. అయితే డ్రైవర్ బస్సును పాయింట్ మీదకు తీసుకొచ్చే క్రమంలో బస్సును ముందుకు తీసుకొచ్చినట్టుగా తెలుస్తోంది. ఈ క్రమంలోనే కొందరు జారి కింద పడ్డారు. ఈ ఘటనలో ఐదుగురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని రద్దీని క్రమబద్ధీకరించారు. గాయపడినవారిని చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. అయితే ఈ ఘటన ఎలా జరిగిందనే దానిపై పోలీసులు విచారణ చేపట్టారు. ప్రయాణికులు ఒక్కసారిగా ఎగబడటంతో ప్రమాదం జరిగిందా?, డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ప్రమాదం జరిగిందా?, ప్రయాణికుల రద్దీ పెరుగుతుందని తెలిసిన ఆర్టీసీ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల ప్రమాదం జరిగిందా? అన్న విషయం పోలీసుల దర్యాప్తులో తేలనుంది.

# మెరుగైన వైద్య సేవలే లక్ష్యంగా విలేజ్ హెల్త్ క్లినిక్‌లు

**●నందివాడలో రూ.36లక్షలతో వీఎహెచ్‌సీ భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**



గుడివాడ (చైతన్యరథం) : గ్రామీణులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా.... కూటమి ప్రభుత్వం విలేజ్ హెల్త్ క్లినిక్స్ ఏర్పాటు చేస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన ప్రాంతాల్లో హెల్త్ క్లినిక్స్ సేవలు చేస్తున్నామన్నారు. మండల కేంద్రమైన నందివాడ గ్రామంలో రూ. 36 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న... విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణ పనులకు కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము భూమి పూజ నిర్వహించి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణానికి 6 సెంట్లు స్థలాన్ని దాతృత్వంగ అందించిన వేములపల్లి కాశి వెంకటేశ్వరరావును ఎమ్మెల్యే రాము అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.... మండలంలో ప్రజలకు అవసరమైన ప్రాంతాల్లో ఐదు హెల్త్ క్లినిక్ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే నాలుగు క్లినిక్‌ల నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయని, వాటిని త్వరగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ఎమ్మెల్యే రాము అన్నారు. గ్రామాల్లో ఈ క్లినిక్‌ల ఏర్పాటు ద్వారా ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ అవుతాయన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ఇలాంటి మంచి కార్యక్రమాలకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, సహకరించడం శుభపరిణామం అన్న ఎమ్మెల్యే రాము, స్థలదాతలకు ధన్యవాదాలు చెప్పారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా నందివాడ మండలంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. గ్రామాల సమగ్ర అభ్యున్నతే లక్ష్యంగా... నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే రాము ఉద్ఘాటించారు.

# రూ.200లకే మున్సిపల్ కులాయి కనెక్షన్.... ప్రారంభించిన జీవీ



వినుకొండ (చైతన్యరథం): సుపరిపాలనలో భాగంగా వినుకొండ మున్సిపాలిటీలో పేదలకు రూ. 200లకి మంచినీటి కుళాయి కనెక్షన్ల పథకం ప్రవేశపెట్టింది. అందులో భాగంగా పట్టణంలోని 30వ వార్డ్ సంజయ్ గాంధీ నగర్‌లో పేదలకు రూ. 200 తాగునీటి కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేయగా ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు సోమవారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. పట్టణంలోని 32 వార్డుల్లో 220 కనెక్షన్లు (బీపీఎల్) పేదల ఇండ్లకు రూ. 200 ఇవ్వటం జరిగిందని, లబ్ధిదారుడు చెల్లించాల్సిన రూ. 200 కులాయి కనెక్షన్ ఫీజును శివశక్తి ఫౌండేషన్ చెల్లించడం అభినందనీయమని అన్నారు. గత వైసీపీ పాలనలో పేదలు ఇంటికి కుళాయి కనెక్షన్ ఇవ్వాలంటే రూ. 10,500 వసూలు చేసే వారిని, పట్టణంలో పేదలు కుళాయి కనెక్షన్ ఫీజు చెల్లించలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తాము వినుకొండ మున్సిపాలిటీ పరిధిలోని పేదలకు రూ. 200లకే కుళాయి కనెక్షన్లు ఇచ్చి ఆదుకోవడం జరిగిందన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి

**● గుంటూరు నూతన కమిషనర్ మయూర్ అశోక్‌ను కోరిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): నగరపాలక సంస్థ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన మయూర్ అశోక్‌ని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు గళ్ళా మాధవి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు ముఖ్యమైన సమస్యలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా పీకలవాగు ప్రక్షాళన అంశం, వీధి కుక్కల సమస్య వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులు, అలాగే ఖాళీ స్థలాల కారణంగా ఏర్పడుతున్న పారిశుధ్య, భద్రతా సమస్యలను వివరించారు. తాగునీటి సరఫరా సంబంధిత ప్రజా సమస్యలను కూడా కమిషనర్‌కి వివరించారు. రాబోయే వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని, నగరంలో ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, ప్రధాన కాలువలు మరియు డ్రైయిన్లలో పూడిక తొలగింపు పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజా సమస్యలపై కమిషనర్ మయూర్ అశోక్ సానుకూలంగా స్పందిస్తూ, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరగతిన పరిష్కరించేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# శవ రాజకీయాలే వైసీపీ జెండా - ఎజెండా : పోతుల బాలకోటయ్య

విజయవాడ (చైతన్యరథం): శవ రాజకీయాలే వైసిపి పార్టీ జెండా అని, ఎక్కడ శవం కనిపిస్తే, అదే ఆ పార్టీ ఎజెండా అని ఆంధ్రప్రదేశ్ సామాజిక సంక్షేమం బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య ధ్వజమెత్తారు. సోమవారం గురునానక్ కాలనీలోని తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. పాత సంఘర్షణలను పురస్కరించుకుని పిన్నెల్లి గ్రామంలో జరిగిన సంఘటనకు రాజకీయ రంగులు అద్ది వైసీపీ పార్టీ, దాని సోషల్ మీడియా దుర్మార్గంగా ప్రభుత్వంపై దాడి చేస్తున్నట్లు ఆరోపించారు. జరిగిన దురదృష్టకర సంఘటనను వైసీపీ నాయకులు రాజకీయ అదృష్టరేఖగా మార్చుకునేందుకు బారులు తీరి ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. పిన్నెల్లి సంఘటనపై ఇప్పటికే పోలీసులు చర్యలు తీసుకున్నారని, సెక్షన్ 302 పెట్టి, నిందితుడిని అరెస్ట్ చేయటం జరిగిందని తెలిపారు. పిన్నెల్లి సంఘటన గూర్చి మాట్లాడే ముందు గత ఐదేళ్ళ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో డాక్టర్ సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం, చీరాల కిరణ్ బాబు, డాక్టర్ అచ్చన్న, శిరోముండనం వరప్రసాద్ సంఘటనలు ఎందుకు జరిగాయో చెప్పాలని, నోరు విప్పాలని డిమాండ్ చేశారు. నాడు జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో నోళ్ళు మూగబోయిన దళిత వైకాపా నాయకులు ఇప్పుడు నోళ్ళు తెరుస్తున్నారని పేర్కొన్నారు. రెడ్ బుక్ , రెడ్ బుక్ అంటూ పదే పదే గగ్గోలు పెట్టే నాయకులు డిజిటల్ బుక్ అంటే ఏమిటో చెప్పాలని కోరారు. అది రాజ్యాంగమా? రాజ్యాంగానికి అతీతమా? అంటూ నిగ్గదీశారు. గురివింద సామెతలా గత పాలనలో దళితులపై జరిగిన హత్యలను, దాడులను, అత్యాచారాలను కప్పిపుచ్చుకునేందుకు వ్యక్తిగత ఘర్షణలకు రాజకీయ రంగులు అద్దుతున్నారని, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి గంతలు కట్టే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు.

# గ్రామంలోని రోడ్లు, డ్రైనేజీల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

**● అధికారులకు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సూచన**



పెదకూరపాడు (చైతన్యరథం): గ్రామంలోని రోడ్లు, డ్రైనేజీల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అధికారులను ఆదేశించారు. 34వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ 100రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని అమరావతి మండలం జూపూడిలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కారమయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమయం పట్టే సమస్యలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని సూచించారు. అనంతరం గ్రామస్థులతో కలిసి భోజనం చేశారు. గ్రామ సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి గ్రామాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామంలో వీధి లైట్లు,విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పనిచేయాలని సూచించారు. గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా పనిచేయాలన్నారు. గ్రామ నాయకులతో సమావేశమై కలిసి కట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. గ్రామంలోని కార్యకర్తల ఇళ్లలో జరిగిన కార్యక్రమాల నేపథ్యం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాలతో మాట్లాడారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్య తలెత్తినా వారికి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో అమరావతి మండల పార్టీ అధ్యక్షుడు మంచినేని రాజా, మునగోడు పిఎసిఎస్ చైర్మన్ నాగోతు నాగార్జున, ఎమ్మార్వో, ఎంపిడిఓ, మండల, గ్రామ అధికారులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు

**● నిడమనూరులో ప్రారంభించిన మంత్రి అచ్చెన్నాయుడు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**



విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 12 రోజుల పాటు నిర్వహించే ఉచిత పశు ఆరోగ్య శిబిరాల కార్యక్రమం ప్రారంభమైంది. విజయవాడ రూరల్ నిడమనూరు గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ, పశువర్ధక శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుతో కలిసి ఈ శిబిరాలను ప్రారంభించారు. ఈ నెల 31 వరకు కొనసాగే ఈ శిబిరాల్లో పశువులకు వైద్య చికిత్సలు, నట్టల నివారణ మందుల పంపిణీ, గర్భకోశ వ్యాధి నిర్ధారణ, టీకాల పంపిణీతో పాటు శాస్త్రీయ పశు పోషణపై రైతులకు అవగాహన కల్పించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... రాష్ట్రంలో 60 శాతం మంది వ్యవసాయం, అనుబంధ రంగాలపైనే ఆధారపడి ఉన్నారని, ముఖ్యంగా వేలాది మంది మహిళలు పశుపోషణ ద్వారా జీవనోపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పాడి రంగాన్ని నిర్లక్ష్యం చేసిందని విమర్శించిన ఆయన, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పశువర్ధక శాఖపై ప్రత్యేక దృష్టి సారించి ఆగిపోయిన పథకాలను పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం చెల్లించని రూ. 150 కోట్ల పశువుల ఇన్సూరెన్స్ బకాయిలను తమ ప్రభుత్వం విడుదల చేసిందని, ప్రస్తుతం పశువులకు మూడేళ్ల ఇన్సూరెన్స్?తో పాటు 50 శాతం సబ్సిడీపై దాణా అందిస్తున్నామని చెప్పారు. అలాగే, అంతరించిపోతున్న ఒంగోలు జాతి పశువులకు పునర్వైభవం తీసుకువస్తామని, ఖాళీగా ఉన్న వెటర్నరీ డాక్టర్లు, సిబ్బంది నియామకంపై త్వరలోనే ముఖ్యమంత్రితో చర్చించి ప్రకటన చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ యూనివర్సిటీ ప్రహరీకి వచ్చే బడ్జెట్‌లో నిధులు కేటాయించి ఎమ్మెల్యే యార్లగడ్డతో కలసి శంకుస్థాపన చేస్తానని స్పష్టం చేశారు. అనంతరం గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, తన నియోజకవర్గంలో ఈ కార్యక్రమం ప్రారంభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గన్నవరం నియోజకవర్గంలో పశుపోషణ రంగం అత్యంత కీలకంగా ఉందని, ముఖ్యంగా యాదవ సోదరుల జనాభా అధికంగా ఉండటం వల్ల రాష్ట్రంలోనే ఇక్కడ పశువుల సంఖ్య ఎక్కువగా ఉందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాల కేంద్రాల స్థాపన ద్వారా పాడి రైతులకు ఆర్థిక భరోసా కల్పించిన మాజీ మంత్రి కాకాని వెంకటరత్నం సేవలను ఆయన స్మరించుకున్నారు. అయితే, ప్రస్తుతం గన్నవరంలోని ఎన్టీఆర్ వెటర్నరీ కళాశాల దుస్థితిపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ప్రహరీ గోడలు కూడా లేని ఆ కళాశాల అభివృద్ధికి వెంటనే నిధులు మంజూరు చేయాలని మంత్రి అచ్చన్నాయుడికి విజ్ఞప్తి చేశారు. తాను స్వతహాగా పశుప్రేమికుడినని, ఎన్నో తరాలుగా ఒంగోలు జాతి ఆవులను సాగు చేస్తున్నానని చెబుతూ.. ప్రస్తుతం ఈ విశిష్ట జాతి మనుగడ ప్రశ్నార్థకమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

# టీటీడీ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు

## అధికారులకు ఆదేశాలు జారీ చేసి టీటీడీ ఈవో



తిరుమల, (చైతన్యరథం): తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) పరిధిలోని కళాశాలలు, పాఠశాలల్లో ఆధునిక వసతులు, అదనపు వసతి, అదనపు తరగతి గదులు, మినీ సమావేశ మందిరం ఏర్పాటు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలని అధికారులను తితిదే ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆదేశించారు. ఇప్పటికే మౌలిక సదుపాయాలపై తితిదే పాలకమండలి సబ్ కమిటీ 22 రెకమెండేషన్లను ఇచ్చిందని, వాటిని అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు.. తితిదే ఎస్వీ విద్యాదానం ట్రస్టుపై అధికారులతో సమీక్షించిన ఈవో. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తితిదే కళాశాలలు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను ఏర్పాటుకు ఇప్పటికే విడుదలైన నిధులు మినహా మిగిలిన నిధుల అనుమతుల కోసం పాలక మండలి దృష్టికి తీసుకురావాలన్నారు. తాజాగా కల్పించబోయే మౌలిక సదుపాయాలతో తితిదే కళాశాలల్లో బాల బాలికలకు అదనంగా 1,080 మందికి వసతి సౌకర్యం కల్పించే అవకాశం ఉంటుందన్నారు. తితిదే విద్యా సంస్థల్లో డిజిటలైజేషన్. ఇంట్రాక్టివ్ ప్యానెల్ బోర్డులు, కంప్యూటర్లు, ప్రింటర్స్, నెట్ వర్కింగ్ మెటీరియల్, సీసీ కెమెరాల ఏర్పాటు, మొబైల్ మెడికల్ యూనిట్, తరగతి గదులు, మరుగుదొడ్లు, భోజనశాల, వంట గదులు, వేడి నీరు, సివిల్ పనులు, తదితర అంశాలపై ఈవో సమీక్ష నిర్వహించారు. ఆయా అంశాలపై తితిదే జేఈవో, సీఈ ప్రత్యక్షంగా పర్యవేక్షించి నివేదిక సమర్పించాలని ఈవో ఆదేశించారు.

## ముగిసిన పురంధరదాసు ఆరాధనోత్సవాలు

తిరుమల, (చైతన్యరథం): గత మూడురోజులుగా తితిదే దాససాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో తిరుమలలోని ఆస్థాన మండపంలో నిర్వహించిన కన్నడ సంగీత పితామహుడు పురందరదాసు ఆరాధన మహోత్సవాలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా దాస సాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి ఆనంద తీర్థాచార్యులు మాట్లాడుతూ.. మానవ జీవన విధానంలో ఎదురయ్యే సమస్యలకు పూర్వజన్మ కర్మ ఫలమే కారణమన్నారు. దీని నుంచి బయట పడటానికి మహాత్ములను సందర్శించి, వారి మార్గదర్శకంలో భగవంతుడ్ని సేవించడం ద్వారా మోక్షం పొందవచ్చని వివరించారు. మానవాళికి పురందరదాసు జీవితం ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వేలాది మంది భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.



# టీడీపీ నేత జకీర్ కుటుంబానికి మంత్రి ఆనం పరామర్శ

## పార్టీ అండగా ఉంటుందని కుటుంబసభ్యులకు ఓదార్పు

నెల్లూరు, (చైతన్యరథం): రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ యువ నేత మహమ్మద్ జాఫర్ షరీఫ్ (జాకీర్) కుటుంబ సభ్యులను నెల్లూరు నగరం ఖుద్దుస్ నగర్‌లోని వారి నివాసంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పరామర్శించారు. జాఫర్ అకాల మరణం పార్టీకి, మైనార్టీ వర్గానికి తీరని లోటు అని విచారం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్‌లో చురుకైన నాయకుడిగా, కార్యకర్తలతో కలిసిమెలిసి పనిచేసిన వ్యక్తిగా జాఫర్‌ను గుర్తు చేసుకున్నారు. పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేసిన నిబద్ధత గల కార్యకర్త ముస్లిం సమాజంలో తెలుగుదేశం పార్టీకి బలమైన నేతగా జాఫర్ సేవలు అందించారన్నారు. జాఫర్ కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మంత్రి ఆనం జాఫర్ ఆశయాలు, సేవలు పార్టీ కార్యకర్తలకు ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. మంత్రి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, మైనార్టీ సెల్ ప్రతినిధులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# బారాషహీద్ దర్గాలో రూ.15 కోట్లతో మసీదు నిర్మాణం

## డిజైన్లను ఖరారు చేసిన ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్



నెల్లూరు, (చైతన్యరథం): నగరంలోని చారిత్రాత్మక బారాషహీద్ దర్గా ప్రాంగణంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన "షాహీ మసీదు" నిర్మాణ పనుల్లో కీలక అడుగుపడింది. సోమవారం ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మున్సిపల్ అధికారులు, ఇంజనీరింగ్ నిపుణులతో కలిసి సమావేశం నిర్వహించారు. మసీదు డిజైన్లను పరిశీలించి ఖరారు చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ మంత్రి నారాయణ, రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిల ప్రత్యేక చొరవ వల్లే ప్రాజెక్టు నిర్మాణం సులభతరమైందని పేర్కొన్నారు. ఈ మసీదును అత్యంత సుందరంగా నిర్మించబోతున్నామని. ఇది కేవలం నెల్లూరు s కాకుండా రాష్ట్రానికే ఒక ప్రత్యేక ఆధ్యాత్మిక ఆకర్షణగా నిలుస్తుందని పేర్కొన్నారు. సుమారు రూ.15 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టును చేపడుతున్నామని, ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ.5 కోట్లు మంజూరు చేసి ఉన్నారని, మిగిలిన నిధులను వక్ఫ్ బోర్డు, మైనారిటీ శాఖ, వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా సమకూరుస్తామని తెలిపారు. రొట్టెల పండుగకు వచ్చే లక్షలాది మంది భక్తుల సౌకర్యార్థం ఆధునిక వసతులు కల్పిస్తామని తెలిపారు. టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. దానితో పాటు వక్ఫ్ బోర్డ్ స్థలంలో నిర్మించబోతున్న ఏపీజే అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణ కీలక అంశాల పై చర్చించారు. కార్యక్రమంలో మైనుద్దిన్, సాబీర్ ఖాన్, నెల్లూరు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



# పేదలకు ఆసరాగా సీఎం సహాయ నిధి

## కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

కావలి, (చైతన్యరథం): సీఎం సహాయ నిధి కోసం నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు 1250 మంది దరఖాస్తు చేసుకున్నారని కావలి ఎమ్మెల్యే డీవీ కావ్యాకృష్ణారెడ్డి తెలిపారు. కావలి పరిధిలో 921 మందికి రూ.7.42 కోట్ల విలువైన చెక్కులు అందజేసినట్లు చెప్పారు. తాజాగా 59 మందికి రూ.15.95 లక్షలు మంజూరు చేశామన్నారు. పార్టీలకు అతీతంగా సీఎం సహాయ నిధి చెక్కులు అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆశీస్సులతో కావలి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ఏడాది సంక్రాంతి పండుగను ప్రజలు సంతోషంగా జరుపుకున్నారని తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాలకు ఎక్కడా విఘాతం కలగలేదన్నారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతి రోజున ఒక్క పిలుపుతో 502 మంది రక్త దానం చేశారని గుర్తు చేశారు. వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# సంక్షేమాభివృద్ధికి ప్రాధాన్యత



నెల్లూరు రూరల్, (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని మాదరాజుగూడూరు గ్రామంలో 36లక్షల రూపాయల వ్యయంతో ప్రభుత్వ విలేజ్ హెల్త్ క్లినిక్ బిల్డింగ్ పనులకు నెల్లూరు రూరల్ మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్, గుండ్లపాలెం పి.ఎ.సి.ఎస్. సొసైటీ చైర్మన్ పముజుల ప్రదీప్ శంకుస్థాపన చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో వందలకోట్ల రూపాయల నిధులతో అభివృద్ధిపనులు జరుగుతున్నాయని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు. రూరల్ మండలంలో 116 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అభివృద్ధి, సంక్షేమం రెండూ రెండు కళ్ళలా భావించి పనిచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు ఏఎంసీ చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ అల్లాబక్షు, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇంచార్జ్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పల్లంరెడ్డి రవీంద్ర రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ సారంగం గున్నయ్య, గ్రామ సర్పంచ్ సి.హెచ్. వెంకటేశ్వర్లు యాదవ్, మాదరాజుగూడూరు సొసైటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, వార్డ్ మెంబర్ నవీన్, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు పందిపాటి రాము, టిడిపి నాయకులు ఉప్పు కృష్ణ, బెల్లంకొండ విజయ్ కుమార్, నెట్రంబాక రాజేంద్రప్రసాద్, పంబడి సురేంద్ర, లేబూరు అశోక్, తాండ్ర వెంకటేశ్వర్లు, వెంకట కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, పి.సుందర్, బుజ్జయ్య, పి.శ్రీను, టి. రమణయ్య, మారిపాటి శ్రీను, శీను, లేబూరు గణేష్, రవి, శివ, శేఖర్, మహేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మార్కాపురం మండలంలోని బోడపాడు గ్రామంలో బోడపాడు గ్రామం నుండి పెదయాచవరం గ్రామం వరకు 1.5 కోట్ల రూపాయల అంచనాలతో (తారు) రోడ్డు కు శంకుస్థాపన చేశారు.

# ఘనంగా యోగి వేమన విగ్రహావిష్కరణ

## ప్రజా కవి జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత

గోరంట్ల, (చైతన్యరథం): ప్రజాకవి, సామాజిక సంస్కర్త యోగి వేమన జయంతి సందర్భంగా గోరంట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన యోగి వేమన విగ్రహాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, యోగి వేమన తన పద్యాల ద్వారా సత్యం, సమానత్వం, మానవత్వం వంటి విలువలను సమాజానికి అందించారని తెలిపారు. కుల, మత భేదాలకు అతీతంగా సామాజిక సామరస్యాన్ని నెలకొల్పడమే వేమన బోధనల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. వేమన సందేశాలను యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులు, నాయకులు, కార్యకర్తలకు మంత్రి సవిత అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, రెడ్డి సంఘం నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# కడపలో ఇస్తిమా సభకు భారీ ఏర్పాట్లు

## పరిశీలించిన పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



కడప, (చైతన్యరథం): నగరంలో ఈ నెల 23, 24, 25 తేదీలలో వైభవంగా జరగనున్న ఇస్తిమా మహా సభ ఏర్పాట్లను టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డితో, టీడీపీ కడప జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ భారీ ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరయ్యే ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని, సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. తాగునీరు, పారిశు ధ్యం, విద్యుత్ మరియు భద్రతా పరమైన అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ ఇస్తిమా కార్యక్రమం దిగ్విజయంగా జరగాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సంబంధిత శాఖల అధికారులు కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలతోనే ఎన్టీఆర్‌కు నివాళి

## ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, రికార్డు స్థాయిలో వెయ్యిమంది రక్తదానం



రాయదుర్గం, (చైతన్యరథం): ఎన్టీఆర్ మరణించి 30 సంవత్సరాలు గడిచినా ఆయన పట్ల ప్రజల్లో ఉన్న అభిమానానికి నిదర్శనంగా వేలాదిమంది సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్ర స్థితి, గతిని మార్చిన మహానాయకుడు ఎన్టీఆర్ అని నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా రాయదుర్గం పట్టణంలోని సీతారామాంజనేయ కళ్యాణ మండపంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించాను. యువతులు, యువకులు పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి రక్తదానం చేయడం హర్షణీయంగా ఉంది. ఇది నవతరంలో ఉన్న సామాజిక బాధ్యతకు నిదర్శనం. ఈ శిబిరం ద్వారా సేకరించిన 1131 యూనిట్ల రక్తం ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్?తో పాటు బళ్లారి విమ్స్ వైద్యశాలకు పంపించడం జరుగుతుంది. అత్యవసర చికిత్సలు పొందుతున్న రోగులకు ఇది ఎంతో ఉపయోగపడనుందన్నారు. ఎన్టీఆర్ రాజకీయాలకే కాదు, మానవత్వానికి కూడా చిరునామా. ఆయన వర్ధంతి రోజున రక్తదానం వంటి సేవా కార్యక్రమం నిర్వహించడమే ఆయనకు నిజమైన నివాళి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.




ఈరోజు యోగివేమన జయంతి సందర్భంగా మడకశిర పట్టణం లోని యోగివేమన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి, రోళ్ల సింగిల్ విండో ప్రెసిడెంట్ దాసిరెడ్డి టీడీపీ లీడర్ సుబ్బారెడ్డి

# రూ. 60లతో రెడ్డి కళ్యాణమండపం

## నిధులు మంజూరు చేసిన ఎంపీ బీకే పార్థసారథి

పెనుకొండ, (చైతన్యరథం): పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల పట్టణంలో ప్రజా కవి యోగివేమన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారధి కుమారుడు యువ నాయకుడు బి కే సాయి కళ్యాణ్ పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతూ 13వ శతాబ్దంలోని తన సాహిత్యాలతో అనేక విప్లవాలకు నాంది పలికిన మహనీయుడు యోగి వేమన, అందుకే రాష్ట్ర ప్రభుత్వం యోగివేమన జయంతిని అధికారికంగా ప్రకటించి నిర్వహించడం జరిగిందని వివరించారు. రెడ్డి సోదరుల కోరిక మేరకు 60 లక్షల రూపాయలు కళ్యాణమంటపానికి ప్రకటిస్తున్నానన్నారు. అనంతరం పార్లమెంటు సభ్యులకు రెడ్డి సోదరులు కృతజ్ఞతలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో యోగి వేమారెడ్డి సంఘం నాయకులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలకు భారీ ఏర్పాట్లు

## పరిశీలించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర, (చైతన్యరథం): మడకశిర పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఈనెల 23వ తేదీన జరుగు భారీ బహిరంగ సభ ఏర్పాట్ల నుటిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పరిశీలించారు, యువ నాయకులు మంత్రివర్యులు నారా లోకేష్ బాబు గారి పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా 10 పదివేల ఇళ్ల పట్టాల పంపిణీ 100 స్మశాన వాటిక ఆ గ్రామాలకు అంకితం చేయడం వంటి బృహత్తర కార్యక్రమం జరుగును ఈ కార్యక్రమానికి అతిథులుగా జిల్లా ఇన్చార్జ్ మంత్రులు రెవిన్యూ శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్ హాజరు కాబోతున్నారు, అందువల్ల ఈ భారీ బహిరంగ సభను కూటమి నాయకులు విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటి గా ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, రాష్ట్ర మైనారిటీ డైరెక్టర్ భక్త సాబ్, మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, కన్వీనర్లు నాగరాజు, నాగరాజు, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, కౌన్సిలర్లు ఉమాశంకర్, ప్రధాన కార్యదర్శి తిమ్మరాజు, శ్రీనాథ్, జయరాం, వెంకటేష్, శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.



# ఓటు బ్యాంకు రాజకీయాల కోసం దేశభద్రతో ఆటలా..!

ఓటుబ్యాంకు రాజకీయాల కోసం పశ్చిమబెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్ సర్కారు దేశ భద్రతతో ఆటలాడుకుంటోందని ప్రధాని మోదీ ఆరోపించారు. అస్సాంను కాంగ్రెస్ పాలించినప్పుడు ఓట్ల కోసం భూముల్ని చొరబాటుదారులకు అప్పగించిందని విమర్శించారు. ఆదివారం ఆయన అస్సాంలోని కలియాబార్, పశ్చిమబెంగాల్లో హుగ్లీ జిల్లా సింగూర్లో బహిరంగ సభల్లో ప్రసంగించారు. ఓటర్లు సుపరిపాలన, అభివృద్ధి కోరుకుంటున్నారని.. బీహార్ ఎన్నికలు. తిరువనంతపురం, ముంబయి స్థానిక ఎన్నికల్లో స్పష్టమయిందన్నారు.

### కాంగ్రెస్‌కు అభివృద్ధి ఎజెండా లేదు

“దేశాన్ని ఎన్నో ఏళ్లు పాలించినప్పటికీ కాంగ్రెసు అభివృద్ధి ఎజెండా లేదు. అందువల్లే ఆ పార్టీ... ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది. కాంగ్రెస్ తన రాజకీయాల కోసం భారత వ్యతిరేక భావజాలం ఉన్న వ్యక్తులతో జట్టు కట్టింది. చొరబాటుదారుల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం కోసం కాంగ్రెస్ ఎన్నో ఏళ్లు అస్సోంలో వారికి ఆశ్రయమిచ్చింది. కాంగ్రెస్ పెంచి, పోషించిన అక్రమ వలసదారులు ప్రజల భూముల్ని ఆక్రమించుకుంటున్నారు’ అని మోదీ పేర్కొన్నారు.

### మాపై విశ్వాసం మరింత బలపడింది

ఇటీవలి ఎన్నికల ఫలితాలను ప్రధాని ఉదహరిస్తూ, భాజపాపై ప్రజా విశ్వాసం మరింత బలపడిందని చెప్పారు. బీహార్లో 20 ఏళ్ల తర్వాత కూడా రికార్డుస్థాయి ఓట్లు, సీట్లు తమకే వచ్చాయని గుర్తుచేశారు. మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లోనూ భాజపాకి ప్రజలు. రికార్డు స్థాయి మద్దతు ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ జన్మస్థలమైన ముంబయిలోనే ఆ పార్టీ నాలుగైదు స్థానాలకు పరిమితమైందని ఎద్దేవా చేశారు. కేరళ రాజధాని తిరువనంతపురంలో తొలిసారిగా భాజపా మేయర్ ఎన్నికయ్యారని, దేశమంతటా ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని

### ఇక మహాజంగిల్ రాజకు మంగళం పాడతాం : ప్రధాని మోదీ




అన్నారు. రూ.6957 కోట్లతో కాజీరంగా ఎలివేటెడ్ కారిడార్కు శంకుస్థాపన చేశామని, దీనివల్ల వరదల సమయంలో ఖడ్గమృగాలు, ఏనుగులు, పులుల వంటి వన్యప్రాణులకు సురక్షిత మార్గం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. రెండు అమృత్ భారత్ రైళ్లను వర్చువల్గా జెండా ఊపి ప్రారంభించారు.

### మాపై విశ్వాసం మరింత బలపడింది

ఇటీవలి ఎన్నికల ఫలితాలను ప్రధాని ఉదహరిస్తూ, భాజపాపై ప్రజా విశ్వాసం మరింత బలపడిందని చెప్పారు. బీహార్లో 20 ఏళ్ల తర్వాత కూడా రికార్డుస్థాయి ఓట్లు, సీట్లు తమకే వచ్చాయని గుర్తుచేశారు.

మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లోనూ భాజపాకి ప్రజలు రికార్డు స్థాయి మద్దతు ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ జన్మస్థలమైన ముంబయిలోనే ఆ పార్టీ నాలుగైదు స్థానాలకు పరిమితమైందని ఎద్దేవా చేశారు. కేరళ రాజధాని తిరువనంతపురంలో తొలిసారిగా భాజపా మేయర్ ఎన్నికయ్యారని, దేశమంతటా ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని అన్నారు. రూ.6.857 కోట్లతో కాజీరంగా ఎలివేటెడ్ కారిడార్కు శంకుస్థాపన చేశామని, దీనివల్ల వరదల సమయంలో ఖడ్గమృగాలు, ఏనుగులు, పులుల వంటి వన్యప్రాణులకు సురక్షిత మార్గం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. రెండు అమృత్ భారత్ రైళ్లను వర్చువల్గా జెండా ఊపి ప్రారంబించారు.

### అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపులు

‘ముఖ్యమంత్రి మమతాబెనర్జీ పాలనలో పశ్చిమబెంగాల్లో అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపు రాజకీయాలు రాజ్యమేలుతున్నాయని మోదీ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను బెంగాల్ ప్రజలకు అందకుండా మమత ప్రభుత్వం అడ్డుకుంటోందని, సరిహద్దులో కంచె నిర్మాణానికి స్థలాన్ని కేటాయించడం లేదని చెప్పారు. బీహార్లో జంగిల్ రాజ్కు తగిన బుద్ధి చెప్పినట్లే. 2028 ఎన్నికల్లో ‘మహా జంగిల్ రాజుకు ముగింపు పలుకుతామన్నారు. బెంగాల్ సరిహద్దుల్ని కాపాడుకోవాలంటే సొంత ప్రయోజనాల కోసం కాకుండా దేశాభివృద్ధి కోసం పనిచేసే ప్రభుత్వం కావాలన్నారు.

బెంగాల్ లో తాము ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన వెంటనే సరిహద్దుల వద్ద చొరబాట్లను అవుతామని.. అక్రమ వలసదారులను బెంగాల్ నుంచి తరిమికొడతామని హామీ ఇచ్చారు. బెంగాల్లో రూ.830 కోట్ల అభివృద్ధి పనుల్ని ఆయన ప్రారంభించారు. కోల్కతాలోని వేర్వేరు స్టేషన్ల నుంచి కొత్తదిల్లీ.. వారణాసి, చెన్నైలకు వెళ్లే మూడు అమృత్ భారత్ రైళ్లను ప్రారంభించారు.

# సరిహద్దు ఉగ్రవాదానికి ఊతమివ్వొద్దు



పోలండ్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి రాడోస్లావ్ సికోర్కితో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరుదేశాల మధ్య సంబంధాలపై చర్చలు జరిపారు. కాగా గతేడాది అక్టోబర్లో పాక్ పర్యటనకు వెళ్లిన సమయంలో పోలండ్ విదేశాంగ మంత్రి జమ్మూ కశ్మీర్‌పై చేసిన సూచనలపై జైశంకర్ ఆయనకు చురకలు అంటించారు. ఉగ్రవాదాన్ని భారత్ ఎప్పుడూ వ్యతిరేకిస్తూనే ఉంటుందన్నారు. భాంత్‌తో స్నేహాన్ని కోరుకునే దేశాలు కూడా ఉగ్రవాదంపై మెతక వైఖరి వీడాలన్నారు. ఉగ్రవాదులు ఎప్పటికైనా ప్రపంచ దేశాలకు ముప్పుగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. సరిహద్దు ఉగ్రవాదం వల్ల భారత్ ఎన్ని సమస్యలు ఎదుర్కొంటుందో సికోర్కికి తెలుసని జైశంకర్ అన్నారు. దానిని తగ్గించడానికి చర్యలు తీసుకోవాలే గానీ సరిహద్దుల్లో ఉగ్రవాదానికి అజ్యం పోయకూడదని చురకలు అంటించారు. ప్రపంచం ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్న సమయంలో ప్రత్యేకంగా భారత్‌ను మాత్రమే లక్ష్యం చేసుకోవడం అన్యాయమన్నారు. భారత్– పోలండ్ ద్వైపాక్షిక సంబంధాలపై మాట్లాడుతూ ఇరుదేశాల మధ్య సంబందాలు స్థిరంగా ముందుకు సాగుతున్నాయన్నారు. అయినప్పటికీ వాటిని కాపాడుకోవడానికి నిరంతరం అప్రమత్తంగా. వ్యవహరించాల్సి ఉందన్నారు. జైశంకర్ వ్యాఖ్యలపై రాదోస్లావ్ సికోర్స్కి స్పందిస్తూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్‌తో కలిసి పని చేస్తామన్నారు. పోలండ్ కూడా ఉగ్ర సమస్యలను ఎదుర్కొంటోందని తెలిపారు. కాగా గతేడాది పోలండ్ విదేశాంగ మంత్రి రాబోస్లావ్ పాకిస్థాన్ పర్యటనకు వెళ్లిన సమయంలో అక్కడ మాట్లాడుతూ.. జమ్మూకశ్మీర్పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని ఆ దేశ నేతలతో కలిసి ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు.

# కార్యాలయంలోనే కార్యకలాపాలు

డీజీపీ ర్యాంక్ ఐపీఎస్ అధికారి తన కార్యాలయంలో మహిళలతో సన్నిహితంగా ఉన్న వీడియోలు బయటకు రావడంతో కర్ణాటకలో వివాదం చెలరేగింది. సోషల్ మీడియాలో వైరల్గా మారిన వీడియోల్లో కర్ణాటక సీనియర్ పోలీసు అధికారి కె.రామచంద్రరావు తన కార్యాలయంలో పలువురు మహిళలతో సన్నిహితంగా ఉన్నట్లు కనిపిస్తోంది. డీజీపీ కార్యాలయంలోని సిబ్బంది ఈ దృశ్యాలను రహస్యంగా చిత్రీకరించినట్లు తెలుస్తోంది. బిధి. నిర్వహణ సమయంలో సీనియర్ అధికారి ఇలా ప్రవర్తించడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వివాదం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య దృష్టికి వెళ్లడంతో ఘటనపై దర్యాప్త చేసి, వివరణ ఇవ్వాలని సంబంధిత శాఖకు సూచించారు. సోషల్ మీడియాలో వైరల్గా మారిన దృశ్యాలపై దర్యాప్తు కొనసాగుతోందని, అవి నిజమని తేలితే సదరు అధికారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు పేర్కొన్నారు. అయితే సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వీడియోలు నిజం కావని.. తన ఫొటోలను మార్ఫింగ్ చేశారని సీనియర్ పోలీసు అధికారి రామచంద్రరావు పేర్కొన్నారు. తనను ఉద్యోగం నుంచి తొలగించడానికి నా పైఅధికారులు ఉద్దేశపూర్వకంగా ఇలా చేశారని ఆరోపించారు. కాగా గతేడాది బంగారం అక్రమరవాణా కేసులో అరెస్టయిన కన్నడ నటి రన్యారావుకు రామచంద్రరావు సవతి తండ్రి, అప్పట్లో బంగారం అక్రమ రవాణా కేసులో ఆయన పేరు వాడుకునే విమానాశ్రయాల్లో రన్యారావు భద్రతా తనిఖీలను తప్పించుకునేదని ఆరోపణలు వచ్చాయి.

# కలెక్టర్ కాదు.. పేదల పాలిట కరుణాపయోనిధి..!

## రాజస్థాన్‌లో ఓ జిల్లా ఉన్నతాధికారి ఆదర్శ పయనం.. కింది ఉద్యోగులు సైతం ఆయన లక్ష్య సాధన కోసం..!

పేదల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఓ కలెక్టర్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. పేదల కోసం ప్రభుత్వం రూపొందించిన పథకాలు వారికి అందేవరకు తాను జీతం తీసుకోనని ప్రతిజ్ఞ చేశారు. ఈ మేరకు తనతో పాటు అధికారులు అందరూ ఈ విషయంపై పూర్తి శ్రద్ధ పెట్టేలా చర్యలు తీసుకుంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. దీంతో స్థానికంగా ఆయన గురించి చర్చ మొదలయ్యింది. ఆయనే రాజస్థాన్లోని రాజసమండ్ జిల్లా పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం రూపొందించిన మూడు పథకాలను తన జిల్లాలోని ప్రజలందరికీ అందేలా చర్యలు తీసుకుంటానని రాజ్సమండ్ జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న అరుణ్ ప్రతిజ్ఞ చేశారు. ఈ పథకాల నుంచి జిల్లాలోని ప్రతిఒక్కరూ ప్రయోజనం పొందేవరకు తన జీతం వదులుకోవాలని నిర్ణయించుకున్నారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ.. “మా జీతం 10 రోజులు ఆలస్యమైనా చాలా ఇబ్బందులు పడతాము. అదే పేదరికంలో మగ్గేవారు. వారి పిల్లల చదువులు, పనులు చేసుకోలేని వికలాంగులు, వృద్ధుల పరిస్థితి మరింత బాధాకరంగా ఉంటుంది. పథకాల కోసం నమోదు చేసుకోవడానికి కూడా వాళ్లు అనేక



ఇబ్బందులు. పడుతుంటారు. అందుకే ప్రభుత్వం నుంచి అందే ప్రయోజనాలు వారికి ఎలాగైనా చేర్చాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నాను” అని తెలిపారు. అధికారిక నివేదికల ప్రకారం.. రాజ్సామండ్ జిల్లాలో దాదాపు 30వేల మంది పేద ప్రజలు ఉన్నారు. వీరికోసం రాజస్థాన్ ప్రభుత్వం మూడు పథకాలను అందిస్తోంది. అయితే పలు కారణాల వల్ల వాలామంది ప్రజలు వీటిని పొందలేకపోతున్నారు. ఆ పథకాల్లో జాతీయ ఆహార భద్రతా చట్టం కింద ఉచిత రేషన్ లేదా గోధుమలు అందించడం, తల్లిదండ్రులను కోల్పోయిన ఆనాథ పిల్లల పేర్లను ‘పలన్హార్ యోజన’ కింద నమోదు చేసి, ప్రయోజనాలు అందించడం, ఒంటరి మహిళలు, వితంతువులు, వృద్ధులకు పింఛన్లు కలెక్టర్ నిర్ణయంతో వెంటనే కదిలిన జిల్లా యంత్రాంగం పింఛన్ల పథకం కింద జిల్లాలోని 190,440 మంది లబ్దిదారుల పేర్లు నమోదు చేసింది. పెండింగ్‌లో ఉన్న వారి ధ్రువీకరణలు కూడా త్వరలో పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటోంది. ఈ నెలాఖరుకు మూడు పథకాలకు సంబంధించిన పనులు పూర్తయ్యే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. అయితే అరుణ్ కుమార్ ఇలా ప్రజా సమస్యల పరిష్కారాల కోసం వినూత్న మార్గాలను ఎన్నుకోవడం ఇదే మొదటిసారి కాదని, గతంలోనూ రైతులు, ప్రజలకు పథకాల కోసం అనేక చర్యలు తీసుకున్నారని తెలిపారు.

# గ్రీన్‌లాండ్ సుంకాలపై ఈయూ ఫైర్

**- యూరోపియన్ దేశాల ప్రయోజనాలకు భంగకరం**
**- అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందం నిలిపివేత**
**- అత్యవసర భేటీలో ఈయూ పార్లమెంటు నిర్ణయం**

ట్రంప్ 'గ్రీన్‌లాండ్ టారిఫ్'పై యూరోపియన్ యూనియన్(ఈయూ) మండిపడింది. ట్రంప్ ఏకపక్ష నిర్ణయం యూరోపియన్? దేశాల ప్రయోజనాలకు భంగకరమని పేర్కొంది. అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్టు యూరోపియన్ పార్లమెంటు ప్రకటించింది. ఇక ట్రంప్ గ్రీన్‌లాండ్ టారిఫ్‌లు విధించిన 8 యూరప్ దేశాలు ఆదివారం ఉమ్మడి ప్రకటన విడుదల చేశాయి. ట్రంప్ బెదిరింపులు విపరీత పరిణామాలకు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించాయి. గ్రీన్‌లాండ్ విషయంలో తమ వైఖరి మారదని, డెన్మార్క్‌కు అండగా ఉంటామని ప్రకటించాయి. గ్రీన్‌లాండ్‌ను అమెరికా ఆధీనంలోకి తెచ్చుకునే ప్రతిపాదనలను వ్యతిరేకిస్తున్న డెన్మార్క్, ఫ్రాన్స్, జర్మనీ, యూకే, నార్వే, స్వీడన్, ఫిన్లాండ్, నెదర్లాండ్స్ దేశాలపై 10 అదనపు సుంకాలను ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. జూన్? నుంచి ఈ అదనపు సుంకాలను 25శాతానికి పెంచుతామని.. గ్రీన్‌లాండ్ అమెరికా ఆధీనంలోకి వచ్చే వరకు సుంకాలు కొనసాగిస్తామని కూడా ట్రంప్ పేర్కొన్నారు. ఈ క్రమంలో అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్టు యూరోపియన్ పార్లమెంటు ప్రకటించింది. నిజానికి గత ఏడాది జూలైలోనే ఈ వాణిజ్య ఒప్పందం కుదిరింది. దాని ప్రకారం.. అమెరికా తమ దేశానికి దిగుమతి అయ్యే యూరోపియన్? వస్తువులపై 15శాతం సుంకాలు వసూలు చేస్తుంది. ఈయూ దేశాలు అమెరికా ఉత్పత్తులపై ఎలాంటి సుంకాలు(జీరో టారిఫ్) విధించవు. దీనిని యూరోపియన్? పార్లమెంటు ఆమోదించాల్సి ఉంది. వచ్చే వారంలోనే అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి



ఆమోదం తెలపాల్సి ఉందని.. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో దానిని నిలిపివేసినట్టేనని స్వీడన్‌కు చెందిన ఈయూ పార్లమెంటు సభ్యురాలు కరిన్ కార్ల్స్ బ్రో తెలిపారు. ప్రస్తుతం ట్రంప్? ప్రకటించిన గ్రీన్‌లాండ్ టారిచవతీతీచ?ఫతో ఈయూ దేశాలపై సుంకాలు ఫిబ్రవరి 1 నుంచి 25 శాతానికి, జూన్ తర్వాత 40 శాతానికి పెరుగుతాయి. ఇదిలా ఉండగా, ట్రంప్? ఆరోపించినట్టుగా గ్రీన్‌లాండ్‌కు తమ బలగాలను పంపినది అమెరికాను రెచ్చగొట్టేందుకు కాదని.. గ్రీన్‌లాండ్‌పై రష్యా, చైనా కన్నేశాయన్న ట్రంప్ హెచ్చరికలను అనుగుణంగానే పంపామని డెన్మార్క్ విదేశాంగ మంత్రి లార్స్ రాస్ముస్సేన్ వెల్లడించారు. ట్రంప్ గ్రీన్‌లాండ్ టారిఫ్ యూరోపియన్ దేశాల ప్రయోజనాలకు భంగకరమని యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా పేర్కొన్నారు.

**విపరీత పరిణామాలు!**

గ్రీన్‌లాండ్ కోసం ట్రంప్ తెస్తున్న ఒత్తిడి, బెదిరింపులు విపరీత పరిణామాలకు దారితీసే ప్రమాదం ఉందని యూకే, డెన్మార్క్, ఫిన్లాండ్, ఫ్రాన్స్, నెదర్లాండ్స్, నార్వే, స్వీడన్ ఆదివారం సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. "డెన్మార్క్, గ్రీన్‌లాండ్? ప్రజల తరఫున నిలబడతాం. ఈ విషయంలో మా వైఖరిలో మార్పులేదు. వారం రోజులుగా జరుగుతున్న పరిణామాలపై చర్చలకు సిద్ధంగా ఉన్నాం. నాటో సభ్యులుగా ట్రాన్స్? అట్లాంటిక్, ఆర్కిటిక్ ప్రాంతంలో భద్రతను బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్నాం" అని పేర్కొన్నాయి. కాగా, ట్రంప్ టారీఫ్‌లు విధించిన దేశాల్లో ఒకటైన జర్మనీ ఈ ప్రకటనలో భాగం కాలేదు. అంతేకాదు గ్రీన్‌లాండ్‌కు పంపిన తమ 15 మంది సైనిక బృందాన్ని కూడా వెనక్కి పిలిచింది.

**చైనా, రష్యా నవ్వుకుంటున్నాయి!**

నాటో దేశాలపై ట్రంప్ టారిఫ్‌లను చూసి చైనా, రష్యా నవ్వుకుంటున్నాయని.. నాటో మిత్రదేశాల మధ్య విభేదాలతో లాభపడేది ఆ దేశాలేనని ఈయూ విదేశాంగ విభాగం చీఫ్ కాజా కల్లాస్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. "ఒకవేళ గ్రీన్‌లాండ్? భద్రతకు ఏదైనా ప్రమాదం ఉంటే.. దాన్ని నాటోలో అంతర్గతంగానే చర్చించుకుని, పరిష్కరించుకోవాలి. టారిఫ్‌లు అటు యూరప్‌నకు, ఇటు అమెరికాకూ నష్టకరమే" అని ఆమె స్పష్టం చేశారు. అయితే ఆమె అన్నట్టుగానే.. యూరప్ దేశాలను, గ్రీన్‌లాండ్ టారిఫ్‌లను ఎగతాళి చేస్తూ రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రత్యేక రాయబారి కిరిల్ డిమిత్రివ్.. 'మీ నాన్నను రెచ్చగొట్టకండి' అని ట్రంప్, ఈయూ నేతలను ఉద్దేశిస్తూ పోస్టు పెట్టారు. ఎనిమిది దేశాల నుంచి పది, పదిహేను మంది చొప్పున సైనికులను గ్రీన్‌ల్యాండ్‌కు పంపడం, దానిపై ట్రంప్? మండిపడి టారిఫ్‌లు విధించడాన్ని ప్రస్తావిస్తూ.. 'ఒక్కో సైనికుడికి ఒక శాతం టారిఫ్ అన్నమాట' అని ఎద్దేవా చేశారు.

## భారత్-పాక్ సరిహద్దులో మారణాయుధాలు



పఠాన్‌కోట్: పంజాబ్ రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు పాకిస్థాన్ పన్నిన కుట్రను భద్రతా దళాలు భగ్నం చేశాయి. భారత్-పాక్ సరిహద్దుకు సమీపంలోని నరోత్ జైమల్ సింగ్ ప్రాంతంలో పఠాన్‌కోట్ పోలీసులు, కేంద్ర నిఘా సంస్థలు నిర్వహించిన సంయుక్త ఆపరేషన్‌లో మారణాయుధాలు, మందు గుండు సామగ్రి లభించాయి. ఈ తనిఖీల్లో భాగంగా పోలీసులు మూడు ఏకే-47 రైఫిళ్లు, ఐదు మ్యాగజీన్లు, టర్కీ, చైనా దేశాలలో తయారైన రెండు పిస్టళ్లు, వాటికి సంబంధించిన రెండు మ్యాగ జీన్లు, 98 తూటాలను స్వాధీనం చేసుకున్నారు.

## చైనాలో నాలుగో ఏడాదీ తగ్గిన జనాభా



చైనాలో వరుసగా నాలుగో ఏడాదీ జనాభా తగ్గుదల నమోదైంది. 2025 ఏడాది చివరికి చైనాలో 140.4 కోట్ల జనాభా ఉంది. 2024తో పోలిస్తే 30 లక్షల జనాభా తగ్గింది. ఈ గణాంకాలను చైనా ప్రభుత్వం సోమవారం విడుదల చేసింది. 2025 ఏడాది జననాల సంఖ్య కేవలం 79.2 లక్షలుగా నమోదు కాగా, ఇది 2024 జనాభా సంఖ్యతో పోలిస్తే 17% తక్కువ. ఇది ప్రతికూల అంశమని అక్కడి ఆర్థిక రంగ నిపుణులు చెబుతున్నారు. ఆసియాలోని ఇతర దేశాలతో పోలిస్తే చైనాలో సంతానోత్పత్తి రేటు గణనీయంగా తగ్గుతోందన్నారు. చైనాలో ప్రజల జీవన వ్యయాలు బాగా పెరిగాయి. ముఖ్యంగా పిల్లల పెంపకం వ్యవహారం చాలా ఖరీదుగా మారింది. పిల్లలకు 18 ఏళ్ల వరకు చదువుకు, ఇతర సౌకర్యాలు కల్పించడానికి సరాసరి 76 వేల డాలర్లు (రూ.69 లక్షలు) ఖర్చు అవుతున్నట్లు అంచనా. దీంతో చాలామంది యువత పెళ్లిళ్లు చేసుకునేందుకు వెనకాడుతుండగా, పెళ్లయిన వారు పిల్లల్ని కనేందుకు ఆలోచిస్తున్నారు. యువతలో ఈ వైఖరి మార్చేందుకు చైనా ప్రభుత్వం పలు ప్రోత్సాహకాలను ప్రకటిస్తోంది. ప్రోత్సాహకాల్లో భాగంగా కండోమ్స్ సహా గర్భనిరోధక సాధనాలు, పలు వస్తువులపై 13 శాతం పన్నును విధిస్తూ విలువ ఆధారిత పన్ను చట్టాన్ని ఇప్పటికే సవరించింది. పిల్లల సంరక్షణ సేవలు (నర్సరీ నుంచి కిండర్ గార్టెన్స్ వరకు), వృద్ధుల సంరక్షణ, వికలాంగుల సేవలు, వివాహ సంబంధిత సేవలపై పన్ను మినహాయింపును జనవరి 1 నుంచి అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే.

## ఇక శాంతి గురించి ఆలోచించను

**- ఎనిమిది యుద్ధాలు ఆపినా నోబెల్ ఇవ్వలేదు**
**- అమెరికా అధ్యక్షుడు డోలాల్డ్ ట్రంప్ అసహనం**
**- గ్రీన్‌లాండ్ స్వాధీనం సమయం అసన్నమైందని వ్యాఖ్యలు**

తాను ఇప్పటివరకు ఎనిమిది యుద్ధాలను ఆపానని, అయినా తనకు నోబెల్ బహుమతి ఇవ్వలేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి అసహనం వ్యక్తం చేశారు. ఈ మేరకు నార్వే ప్రధాని జోనాస్ గహర్ స్టోర్‌కు ట్రంప్ ఓ లేఖ రాశారు. ఇకపై శాంతి గురించి మాత్రమే ఆలోచించాల్సిన అవసరం తనకు లేదని నిర్ణయించుకున్నానని ట్రంప్ ఆ లేఖలో పేర్కొన్నారు. నార్వే ప్రధానికి ట్రంప్ రాసిన లేఖ లీక్ కావడం చర్చనీయాంశంగా మారింది. శాంతి ఎల్లప్పుడూ అత్యంత ముఖ్యమైనది అయినప్పటికీ, ఇకపై తాను ఆ దిశగా ఆలోచించనని ట్రంప్ తేల్చి చెప్పారు. అమెరికాకు ఏది ప్రయోజనకరమో దాని గురించి మాత్రమే తాను ఆలోచి స్తానని చెప్పారు. తనకు నోబెల్ బహుమతి రానందునే ప్రపంచ వ్యవహారాల పట్ల తన దృక్పథం మారిందని ఆ లేఖలో ట్రంప్ పేర్కొన్నారు. నోబెల్ శాంతి బహుమతి దక్కకపోవడం వల్ల కలిగిన నిరాశ నుంచే గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకోవాలనే ప్రయత్నాన్ని ప్రారంభించానని ఆ లేఖ ద్వారా ట్రంప్ పరోక్షంగా అంగీకరించారని పబ్లిక్ బ్రాడ్ కాస్టింగ్ సర్వీస్ అభిప్రాయపడింది. కాగా, అమెరికా అధ్యక్షుడి నుంచి తాను ఓ లేఖను అందుకున్నట్టు నార్వే ప్రధాన మంత్రి స్టోర్ స్థానిక వార్తాపత్రిక 'ఆఫ్టెన్ పోస్టెన్'కు వెల్లడించారు. నార్వే, ఫిన్లాండ్, ఇతర



ఐరోపా దేశాలపై సుంకాలు విధించడాన్ని వ్యతిరేకిస్తూ ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌తో కలిసి తాను ట్రంప్‌నకు ఒక లేఖ పంపానని తెలిపారు. ఆ లేఖకు ప్రతిస్పందనగా ట్రంప్ తన అసంతృప్తిని వెల్లడించారని స్టోర్ పేర్కొన్నారు. ట్రంప్ నుంచి తనకు వచ్చిన లేఖలో ఉన్న విషయాలు పైన పేర్కొన్నవే అని కూడా స్టోర్ ధ్రువీకరించారు.

## బంగ్లాదేశ్‌లో హిందూ వ్యాపారి హత్య

ఢాకా: అరటి గెలలు చోరీ చేశారనే అనుమానంతో బంగ్లాదేశ్‌లో ఓ హిందూ వ్యాపారిని హత్య చేశారు. ఆ దేశంలోని గాజీపూర్ జిల్లాలో శనివారం ఈ ఘటన చోటు చేసుకున్నట్లు స్థానిక మీడియా పేర్కొంది. కాళీగంజ్‌లో హోటల్ యజమాని అయిన లిటన్ చంద్ర ఘోష్(55)పై స్వపన్ మియా(55), అతని భార్య మజేదా ఖాతూన్(45), వారి కుమారుడు మాసుమ్ మియా(28) దాడి చేసి కొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మాసుమ్‌కున్న అరటి తోటలోని కొన్ని అరటి గెలలు కనిపించకుండా పోయాయి. వాటిని లిటన్ హోటల్‌లో గుర్తించిన అతడు హోటల్ సిబ్బందితో వాదనకు దిగాడు. అనంతరం తన తండ్రి, తల్లితో పాటు వచ్చి లిటన్‌పై దాడి చేసి కొట్టడంతో అతడు కింద పడి అక్కడికక్కడే మృతిచెందాడు. బంగ్లా పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

## స్పెయిన్‌లో ఘోర ప్రమాదం

**అతివేగంగా ఢీకొన్న రెండు హైస్పీడ్ రైళ్లు - 21 మంది మృతి..73 మందికి గాయాలు**

స్పెయిన్‌లో ఆదివారం ఘోర రైలు ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో 21 మంది దుర్మరణం చెందారు. మరో 73 మంది గాయాల పాలయ్యారు. దక్షిణ స్పెయిన్‌లోని అడమూజ్ టౌన్ వద్ద ఈ ప్రమాదం సంభవించింది. మాలగా నుంచి మ్యాడ్రిడ్‌కు వెళుతున్న ఓ రైలు పట్టాలు తప్పి పక్క ట్రాక్‌పై వెళుతున్న మరో హైస్పీడ్ రైలును ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించిందని స్థానిక అధికారులు తెలిపారు. మొదట పట్టాలు తప్పిన రైలులో 300 మంది, రెండో రైల్లో 100 మంది ప్రయాణికులు ఉన్నారని చెప్పారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అన్నారు. ప్రమాదం నేపథ్యంలో సోమవారం మ్యాడ్రిడ్- మాలగా మార్గంలో రైళ్ల రాకపోకలను నిలిపివేశామని అధికారులు చెప్పా రు. ఘటనపై స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంచెజ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇదో అసాధారణ ప్రమాదమని స్పెయిన్ రవాణా శాఖ మంత్రి ఆస్కర్ పుయెంతే తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని అన్నారు.

## ఇరాన్ ఆందోళనల్లో 5 వేల మంది మృతి

*టెహ్రాన్: ఇరాన్‌లో ఆందోళనలు, ప్రభుత్వ పాశవిక అణచివేతలో కనీసం 5 వేల మంది మరణించారని, వారిలో 500 మంది వరకు భద్రతా సిబ్బంది ఉన్నారని ఆదివారం అధికార వర్గాలు తెలిపాయి. మరణాల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నాయి. మరోవైపు, ఆందోళన లో పాల్గొన్న కొందరికి సామూహిక మరణశిక్షలు అమలు చేస్తామని ఆదివారం ఇరాన్ న్యాయ వ్యవస్థ తెలిపింది. వాస్తవానికి సామూహిక ఉరిశిక్షలు నిలిపివేసినందునే ఇరాన్‌పై దాడిని వాయిదా వేసినట్లు ట్రంప్ శనివారం ప్రకటించారు. ఈ నేప థ్యంలో సామూహిక ఉరిశిక్షలు విధిస్తామన్న ఇరాన్ ప్రకటన ప్రాధాన్యం సంతరించు కొంది. ఇదిలా ఉండగా ఇరాన్‌లో ఆందోళనకారుల ఆగ్రహం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వైపు మళ్లింది. ట్రంప్ ప్రారంభంలో ఆందోళనలను ప్రోత్సహించి, ఇప్పుడు తమను మోసగించారని వారు మండిపడుతున్నారు. విదేశీ హామీలను నమ్మినందుకు మూల్యం చెల్లించాల్సి వచ్చిందని వాపోతున్నారు.*

# 21లోగా తేల్చుకోండి..!

*- బంగ్లాకు ఐసీసీ డెడ్‌లైన్?*




భారత్‌లో టీ20 వరల్డ్ కప్-2026 మ్యాచ్‌లు ఆడే విషయంలో ఈ నెల 21లోగా ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని బంగ్లాదేశ్‌కు ఇంటర్‌నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) డెడ్‌లైన్ విధించినట్లు సమాచారం. భారత్-బంగ్లాదేశ్ మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్న సంగతి తెలిసిందే. బంగ్లా ఆటగాడు ముస్తాఫిజుర్ రెహమాన్‌ను ఐపీఎల్ నుంచి తప్పించడంతో బంగ్లా ప్రభుత్వంతో పాటు బంగ్లా క్రికెట్ బోర్డు (బీసీబీ) కూడా తీవ్రంగా స్పందించింది. భద్రతా కారణాలను సాకుగా చూపుతూ రానున్న టీ20 ప్రపంచ కప్ 2026లో భాగంగా భారత్‌లో బంగ్లా ఆడనున్న మ్యాచ్‌ల వేదికలను శ్రీలంకకు తరలించాలని ఐసీసీని బీసీబీ కోరింది. ఈ మెగాటోర్నీకి చాలా తక్కువ సమయమున్న నేపథ్యంలో వేదికల తరలింపు సాధ్యం కాదని ఐసీసీ చెబుతోంది. అలాగే భారత్‌లో బంగ్లాదేశ్ జట్టుకు భద్రత పరంగా ఎలాంటి ముప్పు వాటిల్లే అవకాశం లేదని ఐసీసీ హామీ సైతం ఇచ్చినట్లు తెలుస్తోంది. అయినా బీసీబీ వైఖరిలో మార్పు రావడం లేదు. ఈ నేపథ్యంలో బీసీబీకి ఐసీసీ జనవరి 21ని డెడ్‌లైన్ విధించినట్లు 'ఈఎస్పీఎన్ క్రిక్ ఇన్ఫో' వెల్లడించింది. అయితే ఈ విషయమై ఐసీసీ నుంచి ఇప్పటివరకైతే ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఒకవేళ బంగ్లాదేశ్ తన మొండి పట్టు వీడకుండా జనవరి 21లోగా భారత్‌కు రావడానికి ఒప్పుకోకపోతే.. దాని స్థానంలో ఐసీసీ ప్రత్యామ్నాయ జట్టును ఎంపిక చేసే అవకాశం ఉంది. ప్రస్తుత ర్యాంకింగ్స్ ప్రకారం స్కాట్లాండ్ టీమ్ ఆ ఛాన్స్ దక్కించుకోనుంది.

# చేసింది చాలు.. ఇక తప్పుకో!

**హెడ్‌కోచ్ గంభీర్‌పై అభిమానుల ఆగ్రహం**


సొంతగడ్డపై తేలిపోతున్న టీమిండియాకు గతేడాది టెస్ట్ సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసి షాకిచ్చిన న్యూజిలాండ్.. ఈసారి వన్డే సిరీస్‌లో దెబ్బకొట్టింది. మూడు వన్డేల సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకుని సరికొత్త చరిత్రను లిఖించింది. దీంతో టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై పెద్దఎత్తున వ్యతిరేకత మొదలైంది. సొంతగడ్డపై చెలరేగాల్సిన భారత జట్టు.. గంభీర్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి వరుస ఓటములను చవిచూస్తోందంటూ అభిమా నులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో మీమ్స్‌తో గంభీర్‌ను ట్రోల్ చేస్తున్నారు.

గంభీర్‌ను వెంటనే కోచ్ పదవి నుంచి తప్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఆటగాడిగా గంభీర్ అద్భుతమే.. కానీ కోచ్‌గా మాత్రం అట్టర్‌ప్లాఫ్ అంటున్నారు. బీ, సీ, జట్ల మీద కూడా విజయం సాధించలేకపోతున్నామని వాపోతున్నారు. భారత జట్టుకు చేసింది చాలు.. వెంటనే కోచ్ పదవి నుంచి గంభీర్ తప్పుకోవాలంటూ సామాజిక మాధ్యమాల వేదికగా పలువురు అభిమానులు డిమాండ్ చేస్తున్నారు.




వడోదర వేదికగా జరిగిన తొలి వన్డేలో ఓటమి తర్వాత న్యూజిలాండ్ జట్టు బలంగా పుంజుకుంది. కివీస్ జట్టు క్రమశిక్షణతో కూడిన ఆటతీరుతో వన్డే సిరీస్‌ను ఎగరేసుకుపోయింది. భారత జట్టు మాత్రం ప్రణాళిక లోపాలు, గందరగోళ వ్యూహాలతో ఘోరంగా తడబడింది. బ్యాటింగ్‌లో అస్థిరత్వం.. బౌలింగ్‌లో ప్రభావం చూపకపోవడం వంటివి జట్టును దెబ్బతీశాయి. బౌలింగ్ గురించి ఎంత తక్కువ చెబితే అంత మంచిది. మన బౌలర్లు పవర్ ప్లేలో వికెట్లు తీయలేకపోవడం కివీస్ బ్యాటర్లకు బాగా కలిసొచ్చింది. కోచ్ గంభీర్ స్పష్టత లేని వ్యూహాలు భారత ఓటమికి దారితీశాయనడంలో సందేహం లేదు. ఆటగాడిగా దూకుడును ప్రదర్శించిన గంభీర్.. కోచ్‌గా అంచనాలను అందుకోలేకపోతున్నాడు. ఫామ్‌లో లేని జడేజాను పదే పదే ఆడిస్తుండటం.. అక్షర్ పటేల్ వంటి యువ ఆటగాళ్లను పక్కన పెట్టడం గంభీర్ వ్యూహాత్మక తప్పిదాలలో ఒకటి. తాను బాధ్యతలు చేపట్టాక సొంతగడ్డపై కివీస్, దక్షిణాఫ్రికాలకు టెస్టు సిరీస్‌లు కోల్పోయిన నేపథ్యంలో ఇప్పటికే విమర్శలు ఎదుర్కొంటున్న గంభీర్.. ఇప్పుడు వన్డే సిరీస్ పరాభవంతో మరింత ఒత్తిడిని ఎదుర్కోనున్నాడు.

ప్రస్తుతం టీమ్ ఇండియా దృష్టంతా ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న టీ20 వరల్డ్ కప్ మీదే ఉంది. అలాగే జనవరి 21 నుంచి న్యూజిలాండ్‌తో అయిదు టీ20ల సిరీస్ ప్రారంభం కానుంది.. ఈ పొట్టి ఫార్మాట్లో గనక ప్రతికూల ఫలితాలు వస్తే మాత్రం.. కోచ్‌గా గౌతమ్ గంభీర్ మరింత సంక్లిష్ట స్థితికి జారుకునే ప్రమాదముంది. ఈ నేపథ్యంలో న్యూజిలాండ్లో టీ20 సిరీస్ ఫలితం, వరల్డ్ కప్లో భారత జట్టు ప్రదర్శన.. గంభీర్ భవిష్యత్తుకు కీలకం కానున్నాయని పలువురు క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.




## కోహ్లి మరో రికార్డ్

న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్ కోల్పోయినప్పటికీ టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి మరోసారి తన క్లాస్‌ను నిరూపించుకున్నాడు. ఇండోర్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన మూడో వన్డేలో అద్భుత శతకంతో మెరిసిన కోహ్లి.. మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న మరో ప్రపంచ రికార్డును బద్దలు కొట్టాడు. న్యూజిలాండ్‌పై చేసిన సెంచరీ.. అతడి వన్డే కెరీర్‌లో 54వ శతకం కాగా, అంతర్జాతీయ క్రికెట్‌లో 85వ సెంచరీ కావడం విశేషం. వన్డేల్లో అత్యధిక సెంచరీల జాబితాలో అతడు ఇప్పటికే అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్(49) రెండో స్థానంలో ఉన్నాడు.

**35 వేదికల్లో వన్డే శతకాలు..**

ఇండోర్ హోల్కర్ స్టేడియంలో కోహ్లి ఇదే తొలి వన్డే శతకం. దీంతో వన్డే క్రికెట్‌లో 35 వేర్వేరు వేదికల్లో శతకాలు చేసిన తొలి ఆటగాడిగా కోహ్లి నిలిచాడు. ఇప్పటివరకు ఈ రికార్డు సచిన్ టెండూల్కర్ (34 వేదికలు) పేరిట ఉండేది. న్యూజిలాండ్‌తో ఆఖరి వన్డేలో సెంచరీతో సచిన్ రికార్డును కోహ్లి బ్రేక్ చేశాడు. అలాగే ఇండోర్ వేదికగా ఓ భారత ఆటగాడు చేసిన అత్యధిక వ్యక్తిగత స్కోర్ (124)కూడా కోహ్లిదే. వన్డేల్లో అత్యధిక వేదికల్లో శతకాలు చేసిన ఆటగాళ్ల జాబితాలో రోహిత్ శర్మ(26 వేదికలు) మూడో స్థానంలో ఉండగా, 21 వేదికల్లో శతకాలు చేసిన రికీ పాంటింగ్, హషీమ్ ఆమ్లా, ఏబీ డివిలియర్స్ తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు.

# ఫీల్డింగ్ వైఫల్యం వల్లే ఓటమి

*- టీమిండియా మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్*



న్యూజిలాండ్ తో జరిగిన మూడు వన్డేల సిరీస్ ను టీమ్ ఇండియా 1-2తో కోల్పోయింది. ఇండోర్‌లో జరిగిన సిరీస్ నిర్ణయాత్మక పోరులో భారత్ 41 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. స్వదేశంలో సిరీస్‌ను చేజార్చుకోవడంతో భారత జట్టుపై విమర్శలు వస్తున్నాయి. మూడో వన్డేలో భారత్ ఓడిపోవడానికి బ్యాటర్లు, బౌలర్లు కారణం కాదని.. ఫీల్డింగ్ వైఫల్యం వల్లే టీమ్ ఇండియా ఓడిందని మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ అభిప్రాయపడ్డారు. మిడిల్ ఓవర్లలో న్యూజిలాండ్ బ్యాటర్లు సులభంగా సింగిల్స్ తీయడంతో బౌలర్లకు ఇబ్బందికరంగా మారిందన్నారు. నేను ఎవరి పేర్లు చెప్పదలచుకోలేదు. కానీ, కొంతమంది వ్యక్తులు సింగిల్స్‌ను చాలా తేలికగా వదిలేశారు. రోహిత్ శర్మ మైదానంలో చురుగ్గా ఉన్నాడు. కోహ్లి గ్రౌండ్లో ఎంత వేగంగా ఉంటాడో మనందరికీ తెలుసు. కానీ, ఈ మ్యాచ్లో టీమిండియా ఫీల్డింగ్ మరింత చురుగ్గా ఉంటే బాగుండేదని నాకు అనిపించింది. మన ఫీల్డర్లు ప్రభావవంతంగా ఫీల్డింగ్ చేయకపోవడంతో న్యూజిలాండ్ బ్యాటర్లు సులభంగా సింగిల్స్ తీశారు. దీంతో బౌలర్లపై ఒత్తిడి పెరిగింది. మన ఫీల్డింగ్ వైఫల్యంతో డారిల్ మిచెల్, గ్లెన్ ఫిలిప్స్ వంటి ప్లేయర్లు క్రీజులో పాతుకుపోయి అనవసరమైన రిస్కే లు తీసుకోకుండా పరుగులు రాబట్టారని గవాస్కర్ విశ్లేషించారు. మిచెల్, ఫిలిప్స్ మూడో వికెట్‌కు 219 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి జట్టు భారీ స్కోరు చేయడంలో కీలకపాత్ర పోషించారు. 338 పరుగుల లక్ష్యఛేదనలో భారత్ 296 పరుగులకు ఆలౌటైంది. కోహ్లి (124), నితీశ్ రెడ్డి (53), హర్షిత్ రాణా (52) పోరాడినా టీమ్ ఇండియాకు ఓటమి తప్పలేదు.

# రో-కో మళ్లీ ఎప్పుడు..




టీమిండియా సీనియర్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ఇప్పటికే టీ20, టెస్ట్ క్రికెట్ ఫార్మాట్లకు వీడ్కోలు పలికి కేవలం వన్డేల్లోనే కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఆదివారం న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్ ముగిసింది. ఈ సిరీస్‌ను న్యూజిలాండ్ 2-1 తేడాతో సొంతం చేసుకుంది. రోహిత్ శర్మ ఈ మూడు మ్యాచుల్లోనూ పెద్దగా రాణించలేదు. అయితే విరాట్ కోహ్లి మాత్రం రెండు సెంచరీలతో చెలరేగాడు. భారత్ ఓటమి బాధ ఓవైపు అయితే ఈ జంట మళ్లీ ఎప్పుడు మైదానంలోకి దిగుతారో అనే బాధ అభిమానులను ఎక్కువగా వేధిస్తోంది.

న్యూజిలాండ్ సిరీస్ ముగిసింది కాబట్టి రో-కో లకు దాదాపు ఆరు నెలల విరామం లభించనుంది. ఇప్పట్లో వన్డే సిరీస్ లేకపోవడంతో వీరికి రెస్ట్ దొరకనుంది. టీ20 ప్రపంచ కప్ 2026 సమీపిస్తుండటంతో భారత ఆటగాళ్లంతా దానిపై ఫోకస్ చేయనున్నారు. వరల్డ్ కప్‌నకు ముందు న్యూజిలాండ్‌తో టీమిండియా 5 టీ20ల సిరీస్ ఆడనుంది. టీ20 ప్రపంచకప్ ముగిసిన తర్వాత ఐపీఎల్ ప్రారంభం కానుంది. రోహిత్, విరాట్‌ను ఇక ఐపీఎల్‌లోనే మళ్లీ చూడాలి.

అంతర్జాతీయ మ్యాచుల విషయానికొస్తే.. రో-కో మళ్లీ జూన్ లేదా జులైలో బరిలోకి దిగుతారు. అప్పుడు అఫ్గానిస్థాన్ జట్టు భారత పర్యటనకు రానుంది. ఆ సిరీస్‌లో రో-కో ఆడే అవకాశాలున్నాయి. అయితే.. అఫ్గాన్‌తో వన్డే సిరీస్‌కు యువ ప్లేయర్లకు అవకాశం ఇస్తే వీరిద్దరూ ఆడకపోవచ్చు. ఆ తర్వాత టీమిండియా ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. అక్కడ మాత్రం రో-కో బరిలోకి దిగే అవకాశాలు ఎక్కువ. భారత జట్టు జెర్సీలో రో-కోను చూడటానికి అభిమానులు ఇంకా ఆర్నెల్లు ఆగాల్సిందే.



# చంద్రబాబుపై అభిమానంతోనే..

తాను చేపడుతున్న 'సంకల్పయాత్ర'కు ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధం లేదని సినీ నిర్మాత బండ్ల గణేష్ అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు పై అభిమానంతో దేవుడికి మొక్కు చెల్లించేందుకు ఈ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. షాద్‌నగర్ నుంచి తిరుమలకు పాదయాత్ర ప్రారంభించిన నేపథ్యంలో బండ్ల గణేష్ సోమవారం ఉదయం మాట్లాడారు. వైసీపీ హయాంలో ఏపీలో అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సీఎం చంద్రబాబు అరెస్టయిన సమయంలో మొక్కుకున్న మొక్కును తీర్చుకునేందుకు ఈ పాదయాత్ర చేస్తున్నట్లు చెప్పారు. ఇది రాజకీయ యాత్ర కాదు. దేవుడికి మొక్కు చెల్లించుకునేందుకు, చంద్రబాబుపై అభిమానంతో చేస్తున్నాను. దీనికి ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధం లేదు. నాకు ఉదయం 4.30 గంటలకే నిద్ర లేచే అలవాటుంది. ఆరోజు టీవీలో చంద్ర బాబు అరెస్ట్ వార్త చూడగానే షాక్‌కి గురయ్యాను. 40ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్ర, ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన వ్యక్తి ఆయన. అలాంటి వ్యక్తిని అరెస్ట్ చేయడమేంటని ఆశ్చర్యపోయాను. గుంటూరుకు తీసు కొచ్చి బెయిల్ ఇస్తారనుకున్నాను. రాజమహేంద్రవరం జైలుకు పంపించారు. రోజులు గడిచేకొద్దీ నాకు టెన్షన్ మొదలైంది. జైల్లో చంద్రబాబును ఏమైనా చేస్తారనే భయమేసింది. ప్రతిక్షణం ఆయన ఎప్పుడు బయటకు వస్తారా అని ఎదురుచూశాను. కోర్టు వాయిదా ఉన్నప్పుడల్లా నేను సుప్రీంకోర్టుకు వెళ్లాను. చంద్రబాబుకు బెయిల్ వచ్చిందనే వార్త మొదట వినడానికే ఢిల్లీ వెళ్లి కూర్చునేవాడిని. జైలు నుంచి ఆయన తిరిగివస్తే తిరుమలకు పాదయాత్రగా వస్తానని ఏడుకొండల వాడిని మొక్కుకున్నా. దేవుడి ఆశీస్సులతో 52రోజుల తర్వాత చంద్రబాబు విడుదలయ్యారు. తెలుగు ప్రజల కోసం నేనున్నానంటూ ఎంతో ఉత్సాహంతో బయటకు వచ్చారు. అలాంటి వ్యక్తి తెలుగుజాతికి చాలా అవసరం. ఈ యాత్రను రాజకీయంగా చూడొద్దు.. విమర్శలు చేయొద్దు. నేను వేసే ప్రతి అడుగు చంద్రబాబు ప్రతి అభిమాని అడుగు అని బండ్ల గణేష్ స్పష్టం చేశారు.

# మెగా రికార్డుల జాతర



చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన 'మన శంకర వరప్రసాద్ గారు'రికార్డులు సృష్టిస్తోంది. సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా ఇప్పటికే పలు రికార్డులు నెలకొల్పగా తాజాగా మరికొన్నింటిని తన ఖాతాలో వేసుకుంది. మొదటి వారంలో రూ.292 కోట్లు వసూలు చేసినట్లు నిర్మాణసంస్థ తెలిపింది. వారంలోనే ఈ స్థాయిలో కలెక్షన్స్ సాధించిన తొలి ప్రాంతీయ చిత్రంగా నిలిచింది. ఈ సినిమా విడుదలైన ఏడో రోజు(జనవరి 18) కూడా రూ.31 కోట్లు సాధించింది. తెలుగు రాష్ట్రాల్లో ఏడో రోజు ఇంత వసూళ్లు సాధించిన తొలి తెలుగు చిత్రంగా నిలిచింది. ఇక విదేశాల్లోనూ ఈ సినిమాకు మంచి స్పందన వస్తోంది. నార్త్ అమెరికాలో ఇప్పటివరకూ 2.96 మిలియన్ డాలర్లు వసూలు చేసి 3 మిలియన్ల డాలర్ల క్లబ్‌లో చేరేందుకు అతి చేరువలో ఉంది. చిరు కెరీర్‌లోనే 3 మిలియన్ల డాలర్లు సాధించిన సినిమాగా 'మన శంకర వరప్రసాద్ గారు' రికార్డు నెలకొల్పనుంది.

ఈ సినిమాతో అనిల్ రావిపూడి కూడా మరో ఘనత సాధించారు. గతేడాది 'సంక్రాంతికి వస్తున్నాం'తో పెద్ద పండగకు పలకరించిన ఆయన హిట్‌ను సొంతంచేసుకున్నారు. ఇప్పుడు చిరంజీవి 'మన శంకర వరప్రసాద్ గారు'తో ఈ సంక్రాంతి విన్నర్‌గా నిలిచారు. ఈ రెండు సినిమాలు రెండు వందల కోట్లు సాధించడంతో వరుసగా రెండు సంవత్సరాల్లో బ్యాక్ టూ బ్యాక్ రెండు రూ.200 కోట్ల సినిమాలు తెరకెక్కించిన దర్శకుడిగా అనిల్ నిలిచారు.

# చాలా గర్వంగా ఉంది: కీరవాణి



ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి అరుదైన అవకాశాన్ని అందుకున్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్లమంది భారతీయుల్లో స్ఫూర్తినింపిన 'వందేమాతరం' గేయాన్ని ఆయన కంపోజ్ చేయనున్నారు. ఈ గేయం 150 ఏళ్ల వార్షికోత్సవం నేపథ్యంలో జనవరి 26న జరగనున్న గణతంత్రవేడుకలో కీరవాణి తన టీమ్‌తో కలిసి ఈ గేయాన్ని పాడనున్నారు. ఇది తనకెంతో గర్వకారణమని తెలుపుతూ ఆయన ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. ఐకానిక్ గేయం వందేమాతరం 150వ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో సాంస్కృతిక మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో జనవరి 26న జరగనున్న గణతంత్ర దినోత్సవంలో దీన్ని ఆలపించనున్నా. ఇది నాకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నా. భారతదేశంలోని నలుమూలల్లో ఉన్న 2,500మంది కళాకారులు ఈప్రదర్శనలో పాల్గొననున్నారు. ఆరోజు కోసం ఎదురుచూ స్తున్నానని కీరవాణి తెలిపారు. 2,500 మంది కళాకారులు పాల్గొంటారని చెప్పడంతో దీనిపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. 1885లో బంకించంద్ర ఛటర్జీ రచించిన ఈ గేయానికి గతేడాది నవంబర్ 7కు 150 ఏళ్లు పూర్తయిన విషయం తెలిసిందే. ఇక ప్రస్తుతం కీరవాణి 'వారణాసి' కోసం పనిచేస్తున్నారు. రాజమౌళి దర్శక త్వంలో రానున్న ఈసినిమాలో మహేష్ బాబు,ప్రియాంక చోప్రా ప్రధాన పాత్ర ల్లో నటిస్తున్నారు. దీని గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్లోనూ కీరవాణి తన ప్రదర్శనతో ఆకట్టుకొని ప్రపంచం దృష్టిని ఆకర్షించారు.

# గోల్డెన్ ఛాన్స్ వదులుకున్న నాగ్?



చాలామంది నటులు ఏదో కారణంగా వదిలేసుకున్న పాత్రలు ఆ తర్వాత చరిత్రలో అద్భుతంగా నిలిచిపోవడం, ఆ సినిమాలు ఘన విజయం సాధించడం జరుగుతుంటుంది. సీనియర్ హీరో నాగార్జున విషయంలో ఇటీవల అలాంటిదే ఒకటి జరిగింది. నాగార్జున ఇటు 'కుబేర', అటు 'కూలీ'సినిమాల షూటింగ్స్‌తోబిజీగా ఉన్న సమయంలో బాలీవుడ్ నుండి ఆయనకో ఆఫర్ వచ్చిందట. కానీ డేట్స్ ఖాళీ లేక నాగ్ దానిని వదులుకున్నాడట. ఇప్పుడు గొప్ప ఛాన్స్ మిస్ అయ్యానని ఆయన బయటకు అనుకోకపోయినా... లోలోపల బాధపడుతూ ఉండొచ్చు.

గత ఏడాది బాలీవుడ్ లో పాత రికార్డులను చెరిపేసి సరికొత్త రికార్డులను సృష్టించిన సినిమా 'దురంధర్'. పాకిస్థాన్ నేపథ్యంలో రూపుదిద్దుకున్న భారత్ సీక్రెట్ ఏజెంట్స్ కు సంబంధించిన ఈ చిత్రం అద్భుత విజయాన్ని నమోదు చేసుకుంది. రణవీర్ సింగ్ హీరోగా గొప్ప పేరు తెచ్చుకున్నా, అందులో ప్రతినాయకుడి పాత్ర చేసిన అక్షయ్ ఖన్నా కు అంతకంటే మంచి పేరు వచ్చింది. పాకిస్థాన్ లోని తీవ్రవాది రహమాన్ దకాయిత్ పాత్రను అక్షయ్ ఖన్నా పోషించాడు. కొన్ని సన్నివేశాల్లో అక్షయ్ ఖన్నాను చూస్తే ఒళ్లు గగుర్పొడిచిందని అన్నవాళ్ళూ లేకపోలేదు! అయితే దర్శకుడు ఆదిత్య ధర్ తొలుత ఈ పాత్రను అక్కినేని నాగార్జునతో చేయించాలని అనుకున్నాడట. కానీ ముందు చెప్పినట్టు నాగార్జున రెండు పాన్ ఇండియా సినిమాల షూటింగ్స్‌తో బిజీగా ఉన్న కారణంగా దర్శకుడికి తన నిస్సహాయతను తెలియచేశాడట. దాంతో ఆదిత్య ధర్... అక్షయ్ ఖన్నాను తీసుకున్నారని ఆ చిత్ర బృందం ఇటీవల తెలిపింది.

## కొరియన్ కనకరాజుగా వరుణ్‌తేజ్

వరుణ్ తేజ్ హీరోగా మేర్లపాక గాంధీ ఓ సినిమాను తెరకెక్కిస్తోన్న విషయం తెలిసిందే.రితికానాయక్ హీరోయిన్. సోమవారం వరుణ్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా టైటిల్‌ను ప్రకటిస్తూ గ్లింప్స్ విడుదల చేశారు. 'కొరియన్ కనకరాజు'పేరుతో ఈ సినిమా రూపొందుతున్నట్లు తెలిపారు. ఇందులో వరుణ్ తేజ్ కనకరాజుగా కనిపించనున్నారు. తాజాగా విడుదలైన గ్లింప్స్‌లో ఆయన 'నేను తిరిగొచ్చేశా' అంటూ కొరియన్ భాషలో చెప్పడం ఆసక్తిగా ఉంది. వేసవిలో ఈ సినిమా విడుదల కానుంది.



## జెట్ స్పీడులో మోహన్‌లాల్

మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ జెట్ స్పీడులో సినిమాలు చేస్తున్నారు. గత సంవత్సరం ఆరు సినిమాలు విడుదల చేసి తన స్టామినా నిరూపించుకున్న ఆయన ఈ ఏడాది కూడా అదే జోరు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే నాలుగు చిత్రాలు రన్నింగ్‌లో ఉండగా తాజాగా ప్రముఖ దర్శకుడు దిలీష్ పోతన్ కాంబినేషన్‌లో తొలిసారిగా ఓ చిత్రం రూపుదిద్దుకోబోతోంది. ఈ కొత్త సినిమా ఈ ఏడాదిలోనే ప్రారంభం కానుంది. ఆశీర్వాద్ సినిమాస్ పతాకంపై ఆంటోని పెరంబవూర్ నిర్మించనున్నారు. 'మహేషింటే ప్రతీకారం', 'తొండిముతలం ద్రిక్సాక్షియుం' వంటి చిత్రాలతో తనదైన శైలిలో వాస్తవికాంశాలను తెరకెక్కించిన దిలీష్ పోతన్‌కి ఈ ప్రాజెక్టు ప్రతిష్ఠాత్మకం కానుంది. మోహన్ లాల్ ఇటీవలే 'కథనార్', 'ఖలీఫా' చిత్రాల షూటింగ్‌ను పూర్తి చేసుకొని సిడ్నీ వెళ్లారు. సిడ్నీ నుంచి రాగానే తుడరుం డైరెక్టర్ తరుణ్ మూర్తి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. ఇందులో మోహన్‌లాల్, మీరా జాస్మిన్ జంటగా నటిస్తున్నారు. యాక్షన్, ఫాంటసీ డ్రామాగా తెరకెక్కనున్న ఈ చిత్రం పూర్తి వివరాలను చిత్ర బృందం త్వరలోనే వెల్లడించనుంది.

# ఫిబ్రవరి నుంచి 'కల్కి 2'



'ది రాజాసాబ్' తర్వాత పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నుంచి 'ఫౌజీ', 'స్పిరిట్' సినిమాలు రానున్నాయి. ఈ రెండూ ఇప్పుడు చిత్రీకరణ దశలో ఉన్న సంగతి తెలిసిందే. త్వరలో ఈ జాబితాలోకి 'కల్కి 2' చేరనుంది. విజయవంతమైన 'కల్కి 2898ఏడీ'కి కొనసాగింపుగా నాగ్ అశ్విన్ తెరకెక్కించనున్న చిత్రమిది. వైజయంతీ మూవీస్ సంస్థ నిర్మిస్తోంది. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ సీక్వెల్ ఫిబ్రవరి నుంచి చిత్రీకరణ ప్రారంభించుకోనున్నట్లు సమాచారం. ప్రభాస్ మార్చి తర్వాత సెట్లోకి అడుగు పెట్టనున్నట్లు తెలిసింది. దీనికి తగ్గట్లుగా ఇప్పటికే పూర్వ నిర్మాణ పనుల్ని వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. మహాభారత నేపథ్యంతో ముడిపడిన సైన్స్ ఫిక్షన్ యాక్షన్ డ్రామా. ఇది. ప్రభాస్ దీంట్లో భైరవగా, కర్ణగా రెండు పాత్రల్లో అలరించనున్నారు.